# పెన్ పవర్

11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రకటన కర్తలకు, పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 12 సంచిక : 47 పేజీలు :12 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : విశాఖపట్నం | శుక్రవారం 24 అక్టోబర్ 2025 | వెల : 5/-రూ ॥

VOLUME :12 ISSUE :47 PAGES :12 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : VISAKHAPATNAM | FRI 24 OCTOBER 2025 | PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


# టెక్ హబ్‌గా ఏపీ,
## ఇంధన రంగంలో అపార అవకాశాలు...

- అబుదాబిలో రెండో రోజు పర్యటిస్తున్న సీఎం చంద్రబాబు
- ఇంధన, టెక్నాలజీ రంగాలపై ప్రధానంగా దృష్టి
- ఏడీఎన్ఓసీ, జీ42 సంస్థల ప్రతినిధులతో కీలక భేటీలు
- ఏపీని టెక్ డెస్టినేషన్‌గా తీర్చిదిద్దుతామని వెల్లడి
- రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామికవేత్తలకు ఆహ్వానం
- విశాఖ భాగస్వామ్య సదస్సుకు రావాలని పిలుపు






**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడులకు స్వర్గధామంగా మార్చే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు తన యూఏఈ పర్యటనను వేగవంతం చేశారు. పర్యటనలో భాగంగా రెండో రోజైన గురువారం, అబుదాబిలో ఇంధన, టెక్నాలజీ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులతో ఆయన సమావేశమయ్యారు. రాష్ట్రానికి భారీ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ఈ భేటీలు జరిగాయి. ముఖ్యంగా, అబుదాబి నేషనల్ ఆయిల్ కంపెనీ (ఏడీఎన్ఓసీ) ప్రతినిధులతో కీలక సమావేశం నిర్వహించారు. దక్షిణాసియాకు చేరువగా సుదీర్ఘ సముద్ర తీర ప్రాంతం కలిగిన ఆంధ్రప్రదేశ్... ఇంధన రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు అత్యంత అనుకూలమని చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ రంగంలో పెట్టుబడులకు ఏపీలో విస్తృతంగా అవకాశాలు ఉన్నాయని అబుదాబి నేషనల్ ఆయిల్ కంపెనీ ప్రతినిధులకు వివరించారు.
యూఏఈ పర్యటనలో భాగంగా రెండో రోజు గురువారం అబుదాబీలో అల్ మైరాహ్ ఐలాండ్‌లోని ఏడీజీఎ స్క్వేర్‌లో ఏడీఎన్ఓసీ గ్లోబల్ ట్రేడింగ్ ప్రతినిధి అహ్మద్ బిన్ తలిత్‌తో ముఖ్యమంత్రి సమావేశం అయ్యారు. ఈ భేటీలో పెట్రోకెమికల్, ఇంధన, ఎల్ఎన్‌జీ, గ్యాస్ ప్రాసెసింగ్, పోర్ట్ లాజిస్టిక్స్, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో అవకాశాలు గురించి చర్చించారు. కృష్ణపట్నం, మచిలీపట్నం, రామాయపట్నం, కాకినాడ వంటి పోర్టుల సమీపంలో పెట్రో కెమికల్, ఎనర్జీ రంగాల పెట్టుబడులకు అనువుగా ఉంటాయని సీఎం అన్నారు. ఏడీఎన్ఓసీ – ఆంధ్రప్రదేశ్ మధ్య సాంకేతిక సహకారం పైనా స్పష్టమైన రోడ్‌మ్యాప్ సిద్ధం చేయాలని భేటీలో ఇరువురు నిర్ణయించారు.

**అబుదాబీ చాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్‌తోనూ భేటీ**

అబుదాబీ చాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ అహ్మద్ జాసిమ్ అల్ జాబీతో, జీ 42 సీఈఓ మాన్సూర్ అల్ మాన్సూరీతోనూ ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దిశగా ఏపీ పయనిస్తోందని, రాజధాని అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ సేవలు జనవరి నుంచి అందుబాటులోకి వస్తున్నాయని సీఎం తెలిపారు. కొత్త అవకాశాలకు, ఇన్నోవేషన్‌కు అమరావతి కేంద్రంగా ఉంటుందన్నారు.
విశాఖలో నవంబర్ 14, 15 తేదీల్లో జరిగే భాగస్వామ్య సదస్సుకు రావాలని ఈ సందర్భంగా వారిని సీఎం ఆహ్వానించారు. కృత్రిమ మేధస్సు, క్లౌడ్ కంప్యూటింగ్, హెల్త్‌టెక్ రంగాల్లో నూతన ఆవిష్కరణలపై

వివరాలు 2లో..

# ఏపీ ఆరోగ్య విద్యలో కొత్త శకం..
## టాస్మానియా వర్సిటీతో మంత్రి లోకేశ్ కీలక చర్చలు

- ఫార్మసీ, పారామెడికల్ కోర్సుల అభివృద్ధికి టాస్మానియా వర్సిటీతో చర్చలు
- గ్రామీణ ఆరోగ్యం, తాగునీటిపై ఉమ్మడి పరిశోధనలకు ప్రతిపాదన
- ఏపీ విద్యార్థులకు ఆస్ట్రేలియాలో ప్లేస్‌మెంట్ కోసం ప్రత్యేక స్కిల్ ప్రోగ్రామ్స్
- విశాఖలో గ్లోబల్ సెంటర్ ఏర్పాటు చేయాలని బుపా సంస్థకు లోకేశ్ ఆహ్వానం
- రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందించిన బుపా యాజమాన్యం



**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్‌లో ఫార్మసీ, పారామెడికల్ విద్యారంగాలను అంతర్జాతీ య ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్

వివరాలు 2లో..

# బీహార్ సీఎం అభ్యర్థిగా తేజస్వి యాదవ్



- బీహార్ మహాకూటమి ముఖ్యమంత్రి అభ్యర్థిగా తేజస్వి యాదవ్
- సీట్ల పంపకాలపై ఆర్జేడీ, కాంగ్రెస్ మధ్య వీడిన ప్రతిష్టంభన
- రాజస్థాన్ మాజీ సీఎం అశోక్ గెహ్లాట్ అధికారిక ప్రకటన
- కూటమిలో ఆర్జేడీకి 143 అసెంబ్లీ స్థానాలు ఖరారు
- డిప్యూటీ సీఎం అభ్యర్థిగా ముఖేశ్ సహానీ పేరు ప్రకటన
- కాంగ్రెస్ అధిష్ఠానం జోక్యంతో వివాదానికి తెర

వివరాలు 2లో..

# పుతిన్‌తో చర్చలు బాగుంటాయి... కానీ, ఫలితం మాత్రం ఉండదు
## డొనాల్డ్ ట్రంప్ అసహనం



- రష్యాకు చెందిన రెండు అతిపెద్ద ఆయిల్ కంపెనీలపై అమెరికా కొత్త ఆంక్షలు
- శాంతి చర్చల్లో పురోగతి లేకపోవడమే ప్రధాన కారణం
- రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో జరగాల్సిన భేటీని రద్దు చేసుకున్న ట్రంప్

**పెన్ పవర్ డెస్క్:**ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని ముగించేందుకు శాంతి చర్చల విషయంలో ముందుకురాని రష్యాపై అమెరికా తన వైఖరిని కఠినతరం చేసింది.
రష్యా

వివరాలు 2లో..

# కలకలం రేపుతున్న తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి వాట్సాప్ స్టేటస్

- తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి, ఎంపీ కేశినేని చిన్ని మధ్య భగ్గుమన్న విభేదాలు
- టికెట్ కోసం చిన్ని అనుచరులకు డబ్బులిచ్చానంటూ కొలికపూడి సంచలన ఆరోపణ
- బ్యాంకు స్టేట్‌మెంట్‌ను వాట్సాప్ స్టేటస్‌గా పెట్టిన ఎమ్మెల్యే
- వివాదంపై దృష్టి సారించిన టీడీపీ అధిష్ఠానం
- ఇద్దరు నేతలను మంగళగిరికి పిలిచిన పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు
- నేడు తేలనున్న కొలికపూడి-చిన్ని వివాదం



వివరాలు 2లో..

# పాకిస్థాన్‌లో హెచ్‌పీవీ వ్యాక్సిన్‌పై రగడ... ఎందుకీ వ్యతిరేకత?

- గర్భాశయ క్యాన్సర్ నివారణకు పాకిస్థాన్‌లో భారీ వ్యాక్సినేషన్ కార్యక్రమం
- 9 నుంచి 14 ఏళ్లలోపు బాలికలకు హెచ్‌పీవీ టీకా పంపిణీ
- వ్యాక్సిన్‌పై సోషల్ మీడియాలో తీవ్రంగా వ్యాపించిన అపోహలు, వదంతులు
- ప్రజల్లో నమ్మకం కలిగించేందుకు కూతురికి టీకా వేయించిన ఆరోగ్య మంత్రి
- మంత్రి చర్యతో తగ్గిన వ్యతిరేకత, పెరిగిన టీకాల పంపిణీ




వివరాలు 2లో..

# జగన్ సంబంధం లేని విషయాల్లో క్రెడిట్ కొట్టేసే ప్రయత్నం చేస్తున్నారు

- జగన్ ప్రెస్ మీట్ లో చేసిన వ్యాఖ్యలపై సోమిరెడ్డి ఘాటు విమర్శలు
- గూగుల్ తెచ్చానని క్రెడిట్ కొట్టేస్తున్నారని ఆరోపణ
- నకిలీ మద్యం వ్యవహారంలో జగన్‌దే కీలక పాత్ర అని ఆరోపణ
- మద్యం బాటిళ్ల క్యూఆర్ కోడ్ స్కాన్ చేయాలని సవాల్
- రుషికొండ ప్యాలెస్ కట్టుకుని భోగాపురంపై మాట్లాడతారా అని ప్రశ్న

వివరాలు 2లో..




# పలు దేశాల్లో ప్రభుత్వాలను కూల్చేస్తున్న జెన్ జీ...
## ఇండియాలో ఎందుకు మౌనంగా ఉంది?



- నేపాల్, బంగ్లాదేశ్‌లలో ప్రభుత్వాలను కూల్చేసిన యువత
- భారత్‌లో మాత్రం మౌనంగానే ఉంటున్న 37 కోట్ల మంది జెన్ జీ యువత
- 'దేశద్రోహి' ముద్ర, ఉద్యోగాల భయాలే ప్రధాన కారణాలు
- కులం, ప్రాంతం, భాషల వారీగా విడిపోయిన యువత
- భారత్‌లో భారీ యువ ఆందోళనలు కష్టమంటున్న నిపుణులు

వివరాలు 2లో..

# వర్ష ప్రభావిత జిల్లాలకు నిధుల విడుదల...
## దుబాయ్ నుంచి సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

- దుబాయ్ పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు
- అక్కడి నుంచే భారీ వర్షాలపై సమీక్ష
- నెల్లూరు, చిత్తూరు, ప్రకాశం జిల్లాలకు రూ. 2 కోట్ల చొప్పున నిధులు
- మిగతా జిల్లాలకు కోటి రూపాయల చొప్పున కేటాయింపు
- తక్షణమే విడుదల చేయాలని అధికారులకు ఆదేశం
- మంత్రులు, సీఎస్, కలెక్టర్లతో సీఎం టెలికాన్ఫరెన్స్



వివరాలు 2లో..

# హైదరాబాద్‌ను ముంచెత్తిన వాన... స్తంభించిన జనజీవనం



- హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో ఉరుములతో కూడిన భారీ వర్షం
- రోడ్లన్నీ జలమయం కావడంతో ట్రాఫిక్ జామ్
- కూకట్‌పల్లి, అమీర్‌పేట్, జూబ్లీహిల్స్‌లో కుండపోత వాన
- మరో గంటలో మరిన్ని ప్రాంతాలకు వర్ష సూచన జారీ
- అవసరమైతేనే బయటకు రావాలని ప్రజలకు పోలీసుల సూచన

వివరాలు 2లో..

# బాలకృష్ణపై జగన్ సంచలన ఆరోపణలు.. అసెంబ్లీకి తాగి వచ్చారంటూ ఫైర్!

- అసెంబ్లీలో బాలయ్య వ్యాఖ్యలపై స్పందించిన జగన్
- బాలకృష్ణ తాగి మాట్లాడారంటూ సంచలన ఆరోపణలు
- ఆయన మానసిక ఆరోగ్యంపై అనుమానాలున్నాయని వ్యాఖ్య
- తాగి మాట్లాడే వ్యక్తిని ఎలా అనుమతిస్తారని ప్రశ్న
- అనుమతించిన స్పీకర్‌కు బుద్ధి లేదంటూ తీవ్ర విమర్శలు



**పెన్ పవర్ డెస్క్:**మెగాస్టార్ చిరంజీవిపై ఏపీ అసెంబ్లీలో టీడీపీ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ చేసిన వ్యాఖ్యల దుమారం కొనసాగుతోంది. ఈ వ్యవహారంపై వైసీపీ అధినేత జగన్ ఘాటుగా స్పందించారు. బాలకృష్ణ అసెంబ్లీకి మద్యం సేవించి వచ్చారని, ఆయన మానసిక స్థితి సరిగా లేదని సంచలన ఆరోపణలు చేశారు. బాలకృష్ణ వ్యాఖ్యలు, పవన్ కల్యాణ్ మౌనంపై విలేకరులు అడిగిన ప్రశ్నకు బదులిస్తూ జగన్ తీవ్ర స్థాయిలో

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

## కలకలం రేపుతున్న తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి వాట్సాప్ స్టేటస్

అధికార తెలుగుదేశం పార్టీలో ఓ కొత్త వివాదం కలకలం రేపుతోంది. విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని (శివనాథ్), తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు మధ్య ఉన్న విభేదాలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. ఎన్నికల టికెట్ కోసం ఎంపీ అనుచరులకు తాను డబ్బులు ఇచ్చినట్లు ఎమ్మెల్యే కొలికపూడి స్వయంగా ఆరోపించడం, అందుకు సంబంధించిన బ్యాంకు స్టేట్‌మెంట్‌ను తన వాట్సాప్ స్టేటస్‌గా పెట్టడం తీవ్ర చర్చనీయాంశమైంది. టీడీపీ టికెట్ కోసం కేశినేని చిన్ని రూ. 5 కోట్లు అడిగారని కొలికపూడి ఆరోపించారు. ఎమ్మెల్యే టికెట్ కోసం డబ్బు ఇచ్చానంటూ, ఆ మేరకు బ్యాంక్ స్టేట్ మెంట్‌ను తన వాట్సాప్ స్టేటస్ గా పెట్టారు. అయితే ఈ వివాదంపై టీడీపీ అధినాయకత్వం దృష్టి సారించింది. రేపు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో దీనిపై పంచాయితీ చేయనున్నారు. రేపు పార్టీ కార్యాలయానికి రావాలంటూ ఎమ్మెల్యే కొలికపూడిని, ఎంపీ చిన్నిని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు పిలిచారు. పల్లా ఇద్దరితో చర్చించిన అనంతరం, ఈ వివాదాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి తగిన నిర్ణయం తీసుకోనున్నారు.

## పుతిన్‌తో చర్చలు బాగుంటాయి... కానీ, ఫలితం మాత్రం ఉండదు

- మొదటి పేజి తరువాయి

ఆర్థిక వ్యవస్థకు జీవనాధా రమైన రెండు అతిపెద్ద చమురు కంపెనీలపై కొత్త ఆంక్షలను విధిస్తున్నట్లు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం ప్రకటించింది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌పై ఒత్తిడి పెంచి, ఆయన్ను చర్చల వేదికపైకి తీసుకురావడమే ఈ చర్యల ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేసింది. ఈ ప్రకటన వెలువడటానికి ఒక రోజు ముందే, పుతిన్‌తో బుడాపెస్ట్‌లో జరగాల్సిన సమావేశాన్ని నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు ట్రంప్ వెల్లడించారు. "పుతిన్‌తో మాట్లాడిన ప్రతిసారీ చర్చలు బాగానే సాగుతాయి, కానీ అవి ఎక్కడికీ దారితీయడం లేదు" అని ట్రంప్ తన అసహనాన్ని వ్యక్తం చేశారు. ఇప్పటివరకు సంయమనం పాటిస్తూ వచ్చిన ట్రంప్ సర్కార్, ఒక్కసారిగా ఈ కఠిన నిర్ణయం తీసుకోవడం ఆయన విదేశాంగ విధానంలో వచ్చిన పెద్ద మార్పుగా నిపుణులు విశ్లేషిస్తున్నారు. అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెస్సెంట్ మాట్లాడుతూ, "ఈ అర్థంలేని యుద్ధాన్ని ముగించడానికి పుతిన్ నిరాకరిస్తున్నందువల్లే ఈ ఆంక్షలు అవసరమయ్యాయి" అని తెలిపారు. రష్యాకు చెందిన రాస్‌నెఫ్ట్, లుకాయిల్ అనే ఈ రెండు కంపెనీలు రష్యా యుద్ధ యంత్రాంగానికి నిధులు సమకూరుస్తున్నాయని ఆయన ఆరోపించారు. ఈ రెండు కంపెనీలు రోజుకు 3.1 మిలియన్ బ్యారెళ్ల చమురును ఎగుమతి చేస్తాయి. అమెరికా తీసుకున్న ఈ నిర్ణయాన్ని ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీ స్వాగతించారు. ఇది అమెరికా నుంచి వచ్చిన మంచి సంకేతం అని, ఇతర దేశాలు కూడా ఇలాగే ఒత్తిడి పెంచితే కాల్పుల విరమణ సాధ్యమవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గతవారమే బ్రిటన్ కూడా ఇదే తరహా ఆంక్షలను ప్రకటించగా, యూరోపియన్ యూనియన్ సైతం రష్యా నుంచి దిగుమతయ్యే సహజ వాయువుపై నిషేధం విధించింది. ఈ పరిణామాలపై స్పందించిన రష్యా, ఇటువంటి చర్యలు ప్రపంచ ఇంధన సరఫరాలకు అంతరాయం కలిగిస్తాయని, చర్చల ప్రక్రియను మరింత క్లిష్టతరం చేస్తాయని హెచ్చరించింది. కాగా, గత శుక్రవారం వైట్‌హౌస్‌లో ట్రంప్‌తో సమావేశమైన జెలెన్‌స్కీ, రష్యా భూభాగంలోకి చొచ్చుకెళ్లి దాడులు చేసేందుకు వీలుగా సుదూర లక్ష్యాలను ఛేదించే టోమాహాక్ క్షిపణులను అందించాలని కోరగా, ట్రంప్ నిరాకరించారు. అయితే, ఆంక్షల విషయంలో మాదిరిగానే భవిష్యత్తులో క్షిపణులపై కూడా ట్రంప్ తన మనసు మార్చుకోవచ్చని జెలెన్‌స్కీ సూచనప్రాయంగా తెలిపారు. మరోవైపు, ఉక్రెయిన్ రాజధాని కీవ్‌పై రష్యా దాడులు కొనసాగుతూనే ఉన్నాయి.

## టెక్ హబ్‌గా ఏపీ, ఇంధన రంగంలో అపార అవకాశాలు...

- మొదటి పేజి తరువాయి

పనిచేస్తున్న జీ 42 ఇంటర్నేషనల్ సంస్థను ఏఐ డేటా సెంటర్లు, ఇన్నోవేషన్ ల్యాబ్స్, స్మార్ట్ గవర్నెన్స్ టెక్నాలజీని రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు స్వాగతించారు.

### టెక్ కంపెనీ ప్రతినిధులతో నెట్వర్క్ లంచ్

అనంతరం అబుదాబీలోని పారిశ్రామికవేత్తలతో ముఖ్యమంత్రి చంద్రబాబు బృందం నెట్వర్క్ లంచ్ సమావేశంలో పాల్గొంది. దీనిలో జీ 42 సీఈవో మనుకుమార్ జైన్, ఏడీఐసీ గ్లోబల్ హెడ్ లలిత్ అగర్వాల్, ఐహెచ్‌సీ సీఈవో అజయ్ భాటియా, డబ్ల్యుఐవో బ్యాంక్ సీఈవో జయేష్ పాటిల్, పాలిగాన్ మార్ఫిక్ సీఈవో జయంతి కనాని, ట్రక్కర్ సీఈవో గౌరవ్ బిశ్వాస్, పాలసీ బజార్ గ్రూప్ సీఈవో యశిష్ దహియా, ఇన్స్యూరెన్స్ మార్కెట్ సీఈవో అవినాష్, ఇన్సార్ట్స్ సీఈవో అజార్ ఇక్బాల్, జీఐఐ సీఈవో పంకజ్ గుప్తా, నూన్ సీఈవో ఫరాజ్ ఖలీద్, ఇన్సెప్షన్ సీఈవో ఆశీష్ కోషి పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను భారతదేశానికి టెక్ డెస్టినేషన్‌గా తీర్చిదిద్దే లక్ష్యాన్ని వారికి వివరించారు. రాష్ట్రంలో డేటా సెంటర్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్–మెషిన్ లెర్నింగ్, ఫిన్ టెక్, హెల్త్ టెక్, క్లౌడ్ కంప్యూటింగ్, డిజిటల్ గవర్నెన్స్ వంటి రంగాల్లో పెట్టుబడులకు గల అవకాశాలను సూచించారు. త్వరలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా ఏపీలో ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్‌ను బలోపేతం చేస్తున్నామని చెప్పారు. యూఏఈలో టెక్నాలజీ ఆధారిత కంపెనీలతో సంయుక్త వర్కింగ్ గ్రూప్ ఏర్పాటు చేసి ఏపీలో భవిష్యత్ ప్రాజెక్టులను వేగంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి తన ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, టీజీ భరత్‌తో పాటు పరిశ్రమలశాఖ, ఈడీబీకి చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## జగన్ సంబంధం లేని విషయాల్లో క్రెడిట్ కొట్టేసే ప్రయత్నం చేస్తున్నారు

వైసీపీ అధినేత జగన్ మీడియా సమావేశంలో చేసిన వ్యాఖ్యలపై టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జగన్ తీరు "పాపాలు చేసేవాళ్లు నీతులు చెప్పినట్లుగా" ఉందని సోషల్ మీడియా వేదికగా ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో జరిగిన అనేక వ్యవహారాలకు బాధ్యత వహించకుండా, సంబంధం లేని విషయాల్లో క్రెడిట్ కొట్టేసే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. "పాపాలు చేసేవాళ్లు నీతులు చెప్పడం విడ్డూరంగా ఉంది. జగన్ ప్రెస్ మీట్‌లో చేసిన కామెంట్లు వింటే, ఏదో నీతులు చెప్పినట్టుగానే ఉన్నాయి" అని సోమిరెడ్డి తన విమర్శలకు పదును పెట్టారు. గూగుల్ డేటా సెంటర్ విషయంలో జగన్ ద్వంద్వ వైఖరిని అవలంబిస్తున్నారని ఆయన ఆరోపించారు. "గతంలో అదే డేటా సెంటర్‌ను ఒక గోడౌన్ మాత్రమేనని, అక్కడ అంత సీన్ లేదని తమ సొంత పత్రిక సాక్షిలో కథనాలు రాయించారు. ఇప్పుడు అదే ప్రాజెక్టును తానే తెచ్చినట్లు గొప్పలు చెప్పుకుంటున్నారు. ఇలా మాట్లాడటానికి సిగ్గు, బుద్ధి ఉండాలి" అని ఘాటుగా వ్యాఖ్యానించారు. గతంలో కియా మోటార్స్‌ను తన తండ్రే తెచ్చారని చెప్పిన జగన్, ఇప్పుడు గూగుల్ క్రెడిట్ కూడా తానే కొట్టేయాలని చూస్తున్నారని విమర్శించారు. పెట్టుబడులను ఆకర్షించడం చేతకాక, జాకీ వంటి డ్రాయర్ల కంపెనీని కూడా వెళ్లగొట్టిన ఘనత జగన్‌దని సోమిరెడ్డి ఆరోపించారు. నకిలీ మద్యం వ్యవహారంపై కూడా సోమిరెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న నకిలీ మద్యం దందాలో జగన్ పాత్ర ఉందని, దానిని కప్పిపుచ్చుకునేందుకే సంబంధం లేదని బుకాయిస్తున్నారని అన్నారు. "జగన్–జోగి రమేశ్–జనార్దన్ రావు కాంబినేషన్‌లో నకిలీ మద్యాన్ని తయారు చేయించి, ప్రజాధనాన్ని గుటుక్కున మింగింది చాలక ఇంకా పిచ్చి కబుర్లు చెబుతారా?" అని ప్రశ్నించారు. మద్యం బాటిళ్లపై ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే వాస్తవాలు బయటకు వస్తాయని, ఈ నిజాన్ని ప్రజల నుంచి పక్కదారి పట్టించేందుకే జగన్ దానిని డైవర్షన్ అంటున్నారని మండిపడ్డారు. ఆ క్యూఆర్ కోడ్‌ను దుకాణదారులే కాకుండా వినియోగదారులు, కావాలంటే జగన్ కూడా స్కాన్ చేసి నిజానిజాలు తెలుసుకోవచ్చని సవాల్ విసిరారు. అభివృద్ధి విషయంలో జగన్ మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని సోమిరెడ్డి విమర్శించారు. "భోగాల కోసం రుషికొండపై ప్యాలెస్ కట్టుకున్న పెద్ద మనిషి, ఇప్పుడు భోగాపురం ఎయిర్‌పోర్టు గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉంది" అని అన్నారు. జగన్ తీరును గమనిస్తుంటే, "ఇన్నాళ్లూ జగన్‌ను సగం పిచ్చోడనుకున్నాం, కానీ ఇప్పుడు పూర్తి పిచ్చోడని స్పష్టంగా అర్థమైంది" అంటూ సోమిరెడ్డి తన ట్వీట్‌ను ముగించారు.

# ఏపీ ఆరోగ్య విద్యలో కొత్త శకం..

- మొదటి పేజి తరువాయి

తన ఆస్ట్రేలియా పర్యటనలో కీలక అడుగులు వేశారు. మెల్‌బోర్న్‌లో ప్రపంచ ప్రసిద్ధి గాంచిన యూనివర్సిటీ ఆఫ్ టాస్మానియా ( ప్రతినిధులతో ఆయన సమావేశమై, రాష్ట్ర విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన పలు కీలక ప్రతిపాదనలపై చర్చించారు. ఏపీలో నైపుణ్యాభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా ఈ పర్యటన సాగుతోంది. టాస్మానియా యూనివర్సిటీని సందర్శించిన మంత్రి లోకేశ్ కు, యూనివర్సిటీ డిప్యూటీ వైస్ ఛాన్సలర్ (అకడమిక్) ప్రొఫెసర్ నటాలీ బ్రౌన్, ఫార్మసీ విభాగ అధిపతి ప్రొఫెసర్ గ్లెన్ జాకబ్సన్ సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌లో ఫార్మసీ, పారామెడికల్ కోర్సుల పాఠ్య ప్రణాళికలను ప్రపంచస్థాయికి అనుగుణంగా అభివృద్ధి చేసేందుకు సహకరించాలని కోరారు. ముఖ్యంగా ఆస్ట్రేలియాలో అమలు చేస్తున్న కఠినమైన అక్రిడిటేషన్ వ్యవస్థల తరహాలో ఏపీలో కూడా కరికులం రూపకల్పన చేయాలని విజ్ఞప్తి చేశారు. శిక్షణలో భాగంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), టెలిమెడిసిన్ వంటి ఆధునిక డిజిటల్ హెల్త్ టూల్స్‌ను అనుసంధానించాలని సూచించారు. ఏపీలోని వైద్య కళాశాలలు, స్కిల్ యూనివర్సిటీకి టాస్మానియా వర్సిటీకి ఉన్న ఫార్మా, హెల్త్‌కేర్ నెట్‌వర్క్‌ను పరిచయం చేసి, పరిశ్రమలతో భాగస్వామ్యాలు కుదిరేలా చూడాలని కోరారు.

అంతేకాకుండా, ఏపీలోని గిరిజన ప్రాంతాలు, టాస్మానియాలోని మారుమూల కమ్యూనిటీలను దృష్టిలో ఉంచుకుని గ్రామీణ ఆరోగ్య సంరక్షణ, స్వచ్ఛమైన తాగునీటి సరఫరా వంటి అంశాలపై ఉమ్మడి పరిశోధనలు చేపట్టాలని లోకేశ్ ప్రతిపాదించారు. ఏపీలోని నర్సింగ్, ఫార్మసీ విద్యార్థులు, అధ్యాపకుల కోసం స్టూడెంట్, ఫ్యాకల్టీ ఎక్స్ఛేంజ్ కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఆస్ట్రేలియాలోని ఉద్యోగ అర్హతలకు అనుగుణంగా ఏపీ విద్యార్థులకు ప్రత్యేక స్కిల్ సర్టిఫికేషన్ ప్రోగ్రామ్‌లు అందించాలని, తద్వారా వారి ప్లేస్‌మెంట్ అవకాశాలు మెరుగుపడతాయని వివరించారు. ఈ ప్రతిపాదనలపై ప్రొఫెసర్ నటాలీ బ్రౌన్ సానుకూలంగా స్పందించారు. ప్రపంచంలోని టాప్ 2 శాతం యూనివర్సిటీలలో తమది ఒకటని, ఇప్పటికే తమ వర్సిటీలో 1,500 మందికి పైగా భారతీయ విద్యార్థులు చదువుకుంటున్నారని తెలిపారు. ఐఐటీలతో కలిసి రెన్యువబుల్ ఎనర్జీ వంటి ప్రాజెక్టులపై పనిచేస్తున్నామని, కేరళ వంటి రాష్ట్రాలతో నర్సింగ్ విద్యకు సంబంధించి ఒప్పందాలు ఉన్నాయని గుర్తుచేశారు. లోకేశ్ ప్రతిపాదనలను పరిశీలించి, ఏపీ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు.

### విశాఖలో గ్లోబల్ సెంటర్‌కు బుపాకు ఆహ్వానం

పర్యటనలో భాగంగా మంత్రి లోకేశ్, బ్రిటీష్ బహుళజాతి ఆరోగ్య సంరక్షణ, బీమా సంస్థ అయిన బుపా ఆసియా పసిఫిక్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ (సీఓఓ) బిజల్ సెజ్ పాల్‌తో కూడా సమావేశమయ్యారు. ఐటీ, డేటా సెంటర్ రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖపట్నంలో బుపా గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జీసీసీ) ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని లోకేశ్ కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ ఆరోగ్య సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని ఆహ్వానించారు. దీనిపై స్పందించిన బిజల్ సెజ్ పాల్, తమ సంస్థ 190 దేశాల్లో 38 మిలియన్ల వినియోగదారులతో పనిచేస్తోందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలను తమ ఉన్నతస్థాయి బృందంతో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## బీహార్ సీఎం అభ్యర్థిగా తేజస్వి యాదవ్

బీహార్ రాజకీయాల్లో గత కొన్ని వారాలుగా కొనసాగుతున్న ఉత్కంఠకు తెరపడింది. రానున్న అసెంబ్లీ ఎన్నికల కోసం ప్రతిపక్ష 'మహాఘటబంధన్' (మహాకూటమి) తన ముఖ్యమంత్రి అభ్యర్థిని అధికారికంగా ప్రకటించింది. ఆర్జేడీ యువనేత తేజస్వి యాదవ్ నాయకత్వంలోనే కూటమి ఎన్నికల బరిలోకి దిగనుందని స్పష్టం చేసింది. పాట్నాలోని మౌర్య హోటల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కూటమి భాగస్వామ్య పక్షాల నేతల సమక్షంలో ఈ కీలక ప్రకటన వెలువడింది. రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి, బీహార్ కాంగ్రెస్ ఎన్నికల ఇన్‌ఛార్జ్ అశోక్ గెహ్లాట్.. తేజస్వి యాదవ్‌ను సీఎం అభ్యర్థిగా ప్రకటిస్తూ నిర్ణయాన్ని వెల్లడించారు. ఇదే సమయంలో డిప్యూటీ సీఎం అభ్యర్థిగా ముఖేశ్ సహానీ పేరును కూడా ఆయన ఖరారు చేశారు. "తేజస్వి యాదవ్ ఒక యువ నాయకుడు. ఇచ్చిన మాట నిలబెట్టుకునే వ్యక్తి. ఆయనకు సుదీర్ఘ రాజకీయ భవిష్యత్తు ఉంది. అందుకే, ఆయన నాయకత్వంలోనే ఈ ఎన్నికల్లో పోటీ చేయాలని మేమంతా నిర్ణయించాం" అని అశోక్ గెహ్లాట్ ఈ సందర్భంగా తెలిపారు. సీట్ల పంపకాలు, సీఎం అభ్యర్థిత్వంపై ఆర్జేడీ, కాంగ్రెస్ పార్టీల మధ్య తీవ్రస్థాయిలో విభేదాలు తలెత్తిన విషయం తెలిసిందే. 2020 ఎన్నికల్లో కేవలం 19 సీట్లు గెలిచినప్పటికీ, ఈసారి కూడా తమకు 70 సీట్లు కేటాయించాలని కాంగ్రెస్ పట్టుబట్టింది. అయితే, కాంగ్రెస్ గత ప్రదర్శన దృష్ట్యా అన్ని సీట్లు ఇచ్చేందుకు ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ సుముఖత చూపలేదు. దీంతో కూటమిలో ప్రతిష్టంభన ఏర్పడింది. పరిస్థితి చేయిదాటిపోతుండటంతో కాంగ్రెస్ అధిష్ఠానం రంగంలోకి దిగింది. సమస్య పరిష్కార బాధ్యతను అశోక్ గెహ్లాట్‌కు అప్పగించింది. బుధవారం పాట్నాకు చేరుకున్న ఆయన.. లాలూ ప్రసాద్ యాదవ్, రబ్రీ దేవి, తేజస్వి యాదవ్‌లతో సమావేశమై చర్చలు జరిపారు. ఈ చర్చల ఫలితంగానే కూటమిలోని అన్ని సమస్యలు పరిష్కారమయ్యాయని, అందరం కలిసికట్టుగా ఎన్నికల్లో పోరాడతామని గెహ్లాట్ ప్రకటించారు. తాజా ఒప్పందం ప్రకారం, ఆర్జేడీ 143 స్థానాల్లో పోటీ చేయనుంది. ఈ నిర్ణయంతో నితీశ్ కుమార్ నేతృత్వంలోని ఎన్డీయేను ఎదుర్కొనేందుకు మహాకూటమి ఐక్యంగా సిద్ధమైనట్టయింది. ఈ పరిణామం కూటమి ప్రచారానికి కొత్త ఊపునిస్తుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## హైదరాబాద్‌ను ముంచెత్తిన వాన... స్తంభించిన జనజీవనం

రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌ను గురువారం సాయంత్రం భారీ వర్షం ముంచెత్తింది. ఉరుములు, మెరుపులతో కూడిన కుండపోత వాన కారణంగా నగర జీవనం ఒక్కసారిగా స్తంభించిపోయింది. పలు ప్రధాన రహదారులన్నీ జలమయమై, కిలోమీటర్ల కొద్దీ ట్రాఫిక్ నిలిచిపోవడంతో కార్యాలయాల నుంచి ఇళ్లకు వెళ్లే ఉద్యోగులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నగరంలోని అల్వాల్, శామీర్‌పేట్, కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ, అమీర్‌పేట్, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, సనత్‌నగర్, ఎర్రగడ్డ సహా అనేక ప్రాంతాల్లో ఏకధాటిగా వర్షం కురిసింది. దీంతో లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. రోడ్లపై వర్షపు నీరు భారీగా చేరడంతో ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోయి, నగరంలో తీవ్రమైన ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ వాతావరణ శాఖ కీలక హెచ్చరిక జారీ చేసింది. మరో గంట వ్యవధిలో ఉప్పల్, తార్నాక, సికింద్రాబాద్, హిమాయత్‌నగర్, ఖైరతాబాద్, బేగంపేట్, మాదాపూర్, మియాపూర్, హైటెక్ సిటీ, శేర్లింగంపల్లి వంటి ప్రాంతాల్లో కూడా

భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. వాతావరణ శాఖ హెచ్చరికలతో హైదరాబాద్ నగర పోలీసులు కూడా స్పందించారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావొద్దని విజ్ఞప్తి చేశారు. ప్రయాణాల్లో ఉన్నవారు సురక్షిత ప్రాంతాల్లో వేచి ఉండాలని, ట్రాఫిక్‌లో చిక్కుకోకుండా ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని సూచించారు. తెలంగాణ వ్యాప్తంగా నెలకొన్న వాతావరణ పరిస్థితుల కారణంగా ఈ వర్షాలు కురుస్తున్నాయని, ప్రజలు వాతావరణ శాఖ అప్‌డేట్‌లను గమనిస్తూ ఉండాలని అధికారులు తెలిపారు.

## బాలకృష్ణపై జగన్ సంచలన ఆరోపణలు.. అసెంబ్లీకి తాగి వచ్చారంటూ ఫైర్!

- మొదటి పేజి తరువాయి

విరుచుకుపడ్డారు. "అసెంబ్లీలో మాట్లాడాల్సింది ఏంటి? ఆయన మాట్లాడింది ఏంటి? అదంతా పనికిమాలిన సంభాషణ. బాలకృష్ణ అసెంబ్లీలో తాగి మాట్లాడారు. తాగి వచ్చిన వ్యక్తిని సభలోకి ఎలా అనుమతిస్తారు? అలా మాట్లాడేందుకు అనుమతించిన స్పీకర్‌కు బుద్ధి లేదు" అని జగన్ తీవ్రంగా విమర్శించారు. అంతటితో ఆగకుండా, "బాలకృష్ణ మానసిక స్థితి ఏంటో ఆ మాటలతోనే అర్థమవుతోంది. తన సైకలాజికల్ ఆరోగ్యం ఎలా ఉందో ఆయనే ప్రశ్నించుకోవాలి" అని వ్యాఖ్యానించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో... గత వైసీపీ ప్రభుత్వ హయాంలో సినీ ప్రముఖులను అవమానించారంటూ బీజేపీ ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ శాసనసభలో చర్చను ప్రారంభించారు. దానిని కొనసాగిస్తూ హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ... జగన్, మెగాస్టార్ చిరంజీవిని ఉద్దేశించి కొన్ని వ్యాఖ్యలు చేయడం రాజకీయంగా పెద్ద చర్చకు

దారితీసింది. అయితే, బాలకృష్ణ తన ప్రస్తావన తీసుకురావడంపై నటుడు చిరంజీవి అప్పట్లోనే ఒక ప్రకటన విడుదల చేశారు. గత ప్రభుత్వంలో తమకు ఎలాంటి అవమానం జరగలేదని, అప్పటి ముఖ్యమంత్రి జగన్ తనను ఎంతో గౌరవంగా ఆహ్వానించి మాట్లాడారని ఆయన స్పష్టం చేసిన విషయం తెలిసిందే.

## వర్ష ప్రభావిత జిల్లాలకు నిధుల విడుదల...

రాష్ట్రంలో పలు జిల్లాలను భారీ వర్షాలు ముంచెత్తుతున్న నేపథ్యంలో, ముఖ్యమంత్రిచంద్రబాబు విదేశీ పర్యటనలో ఉన్నప్పటికీ పాలనను పరుగులు పెట్టించారు. దుబాయ్ నుంచే ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, తక్షణ సహాయక చర్యలకు కీలక ఆదేశాలు జారీ చేశారు. వర్షాల వల్ల ప్రజలు ఇబ్బందులు పడకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం దుబాయ్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్, సంబంధిత మంత్రులు, జిల్లాల కలెక్టర్లు, ఆర్టీజీఎస్ అధికారులతో ప్రత్యేకంగా మాట్లాడారు. వర్షాల తీవ్రత ఎక్కువగా ఉన్న నెల్లూరు, చిత్తూరు, ప్రకాశం జిల్లాలకు తక్షణ సహాయక చర్యల కోసం రూ. 2 కోట్ల చొప్పున అత్యవసర నిధులు విడుదల చేయాలని ఆదేశించారు. మిగిలిన వర్ష ప్రభావిత జిల్లాలకు కూడా రూ. 1 కోటి చొప్పున నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.

సహాయక చర్యలను మరింత వేగవంతం చేసేందుకు, కడప, నెల్లూరు, ప్రకాశం, తిరుపతి జిల్లాలకు రాష్ట్ర విపత్తు స్పందన దళాలను (ఎస్డీఆర్‌ఎఫ్) వెంటనే తరలించాలని ముఖ్యమంత్రి సూచించారు. నెల్లూరు

జిల్లాలో పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, జాతీయ విపత్తు స్పందన దళాలను (ఎన్డీఆర్‌ఎఫ్) కూడా రంగంలోకి దించాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి, వారికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్లకు సూచించారు.

## పలు దేశాల్లో ప్రభుత్వాలను కూల్చేస్తున్న జెన్ జీ...

### ఇండియాలో ఎందుకు మౌనంగా ఉంది?

ఆసియా, ఆఫ్రికాలోని పలు దేశాల్లో 'జెన్ జీ' (1997–2012 మధ్య పుట్టిన తరం) యువత ప్రభుత్వాలనే కూల్చేస్తుంటే, ప్రపంచంలోనే అత్యధిక యువ జనాభా ఉన్న భారత్‌లో మాత్రం అలాంటి వాతావరణం కనిపించడం లేదు. దేశంలో దాదాపు 37 కోట్ల మంది జెన్ జీ యువత ఉన్నప్పటికీ, అవినీతి, నిరుద్యోగం, అసమానతలపై తీవ్ర అసంతృప్తితో ఉన్నా.. వారు భారీ ఉద్యమాలకు ఎందుకు దూరంగా ఉంటున్నారనే విషయంపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. ఇటీవల నేపాల్‌లో యువత కేవలం 48 గంటల్లో ప్రభుత్వాన్ని గద్దెదించింది. బంగ్లాదేశ్, ఇండోనేషియా వంటి దేశాల్లోనూ యువతరం ఆందోళనలతో ప్రభుత్వాలు దిగివచ్చిన సంఘటనలు ఉన్నాయి. సోషల్ మీడియా, ఎన్‌క్రిప్టెడ్ యాప్‌ల ద్వారా వేగంగా ఏకమై, అవినీతిపై పోరాడుతూ వారు సంచలనాలు సృష్టిస్తున్నారు. ఈ పరిణామాలను గమనిస్తున్న భారత ప్రభుత్వం కూడా అప్రమత్తమైంది. ముఖ్యంగా నేపాల్ పరిణామాల నేపథ్యంలో, ఢిల్లీలో యువత ఆందోళనలు చేపట్టే అవకాశం ఉందన్న అంచనాలతో పోలీసులు అత్యవసర ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. భారత్‌లో యువత రోడ్ల మీదకు వచ్చి పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టకపోవడానికి అనేక కారణాలు కనిపిస్తున్నాయి. నిపుణుల విశ్లేషణ ప్రకారం, ప్రధాన కారణం వారి మధ్య ఐక్యత లేకపోవడమే. "భారత్‌లో యువత కులం, మతం, ప్రాంతం, భాష వంటి గుర్తింపులతో బలంగా ముడిపడి ఉంది. దీంతో వారి సమస్యలు, ఆకాంక్షలు కూడా వేర్వేరుగా ఉంటున్నాయి" అని సెంటర్ ఫర్ యూత్ పాలసీకి చెందిన సుధాంశు కౌశిక్ వివరించారు. ఉదాహరణకు, తమిళనాడులో జల్లికట్టు కోసం, గుజరాత్‌లో రిజర్వేషన్ల కోసం జరిగిన నిరసనలు స్థానిక సమస్యలకే పరిమితమయ్యాయి తప్ప దేశవ్యాప్త ఉద్యమాలుగా మారలేదు. మరోవైపు, నిరసనల్లో పాల్గొంటే 'దేశ వ్యతిరేకులు' అనే ముద్ర వేస్తారనే భయం కూడా యువతను వెనక్కి లాగుతోంది. "ఈ రోజుల్లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడితే దేశద్రోహిగా చిత్రీకరిస్తున్నారు. ఈ భయంతో చాలామంది మౌనంగా ఉంటున్నారు" అని ఓ పొలిటికల్ సైన్స్ గ్రాడ్యుయేట్ అభిప్రాయపడ్డారు. దీనికి తోడు, ఒకప్పుడు రాజకీయ చర్చలకు కేంద్రంగా ఉన్న యూనివర్సిటీల్లో కూడా ఇప్పుడు నిరసనలపై ఆంక్షలు పెరిగాయి.

ఆర్థిక ఒత్తిళ్లు కూడా యువత దృక్పథాన్ని మారుస్తున్నాయి. ఉద్యమాలు చేయడం కంటే మంచి ఉద్యోగం సంపాదించి స్థిరపడటం లేదా విదేశాలకు వలస వెళ్లడంపైనే ఎక్కువ మంది దృష్టి పెడుతున్నారని నిపుణులు చెబుతున్నారు. రాజకీయ వ్యవస్థపై నమ్మకం సన్నగిల్లడం కూడా మరో కారణం. 2024 ఎన్నికల్లో 18 ఏళ్ల వయసున్న వారిలో కేవలం 38% మాత్రమే ఓటర్లుగా నమోదు చేసుకోవడం దీనికి నిదర్శనం. యువతలో 29% మంది రాజకీయాలకు పూర్తిగా దూరంగా ఉంటున్నట్లు ఓ సర్వేలో తేలింది. ఈ కారణాలన్నీ కలిసి, అపారమైన శక్తి ఉన్నప్పటికీ భారత జెన్ జీ ఒకేతాటిపైకి వచ్చి భారీ ఉద్యమాలు చేసే అవకాశాలు ప్రస్తుతానికి తక్కువగా ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

## పాకిస్థాన్‌లో హెచ్‌పీవీ వ్యాక్సిన్‌పై రగడ... ఎందుకీ వ్యతిరేకత?

గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ (సర్వైకల్ క్యాన్సర్) మహమ్మారిని దేశం నుంచి తరిమికొట్టేందుకు పాకిస్థాన్ ప్రభుత్వం చేపట్టిన చరిత్రాత్మక వ్యాక్సినేషన్ కార్యక్రమానికి తప్పుడు ప్రచారాలు పెద్ద అడ్డంకిగా మారాయి. వ్యాక్సిన్‌పై ప్రజల్లో నెలకొన్న అనుమానాలు, అపోహలను తొలగించేందుకు ఆ దేశ ఆరోగ్య శాఖ మంత్రి సయ్యద్ ముస్తఫా కమల్ అసాధారణ చర్య తీసుకున్నారు. స్వయంగా తన కుమార్తెను మీడియా ముందుకు తీసుకొచ్చి, బహిరంగంగా హెచ్‌పీవీ టీకా వేయించి ప్రజల్లో నమ్మకాన్ని కలిగించే ప్రయత్నం చేశారు. పాకిస్థాన్‌లో గర్భాశయ క్యాన్సర్ కారణంగా ప్రతిరోజూ 8 మంది మహిళలు మరణిస్తున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) గణాంకాలు చెబుతున్నాయి. ఈ వ్యాధికి ప్రధాన కారణమైన హ్యూమన్ పాపిలోమావైరస్ (హెచ్‌పీవీ)ని నిరోధించేందుకు, పాక్ ప్రభుత్వం సెప్టెంబర్ 15న దేశవ్యాప్తంగా మెగా వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. మొదటి దశలో 9 నుంచి 14 ఏళ్లలోపు 1.3 కోట్ల మంది బాలికలకు టీకా వేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

అయితే, కార్యక్రమం మొదలైన కొద్ది రోజులకే సోషల్ మీడియాలో నకిలీ వీడియోలు, వదంతులు వెల్లువెత్తాయి. ఈ వ్యాక్సిన్ వంధ్యత్వానికి కారణమవుతుందని, ఇది విదేశీ కుట్రలో భాగమని దుష్ప్రచారం ఊపందుకుంది. దీంతో చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లలకు టీకా వేయించేందుకు నిరాకరించారు. కొన్ని పాఠశాలలు కూడా ఆరోగ్య కార్యకర్తలను లోపలికి అనుమతించలేదు. ఈ ప్రతికూల పరిస్థితుల మధ్య, ఆరోగ్య మంత్రి ముస్తఫా కమల్ కరాచీలో తన కుమార్తెకు టీకా వేయించారు. "ఈ వ్యాక్సిన్ సురక్షితమైనది, సమర్థవంతమైనది. మా ఆడపిల్లలను రక్షించుకోవడం చాలా ముఖ్యం. ఇలాంటి తప్పుడు ప్రచారాలను ఎవరూ నమ్మవద్దు" అని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంత్రి తీసుకున్న ఈ చర్య సత్ఫలితాలనిచ్చింది. ప్రజల్లో నెమ్మదిగా నమ్మకం పెరగడంతో, టీకా తీసుకునే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. దీంతో మొదట సెప్టెంబర్ 27తో ముగియాల్సిన కార్యక్రమాన్ని అక్టోబర్ 1 వరకు పొడిగించారు. సింధ్ ప్రావిన్స్ ఆరోగ్య మంత్రి డాక్టర్ అజ్రా ఫజల్ మాట్లాడుతూ, "అపోహలు తొలగిపోయాక, ప్రజలు స్వచ్ఛందంగా టీకా కేంద్రాలకు రావడం మొదలుపెట్టారు" అని తెలిపారు. ఇప్పటివరకు లక్ష్యంగా నిర్దేశించుకున్న 1.3 కోట్ల మందిలో 92 లక్షల మంది (78 శాతం) బాలికలకు వ్యాక్సినేషన్ పూర్తయింది. రాబోయే దశల్లో మిగతా ప్రావిన్సులలో కూడా ఈ కార్యక్రమాన్ని విస్తరించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.

## అక్టోబర్ 27న పంపు స్టోరేజ్ ప్రాజెక్టుపై అవగాహనా కార్యక్రమం

◆ జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్



**పాడేరు,పెన్ పవర్, అక్టోబర్ 23:** అక్టోబర్ 27వ తేదీ సోమవారం జిల్లా కలెక్టరెట్ సమావేశ మందిరంలో ఉదయం 11.00 గంటలకు అరకువాలీ మరియు హుకుంపేట మండలాల్లో పంపు స్టోరేజ్ ప్రాజెక్టుపై %చీ=జుణజాల్రా% లిమిటెడ్ తాడేపల్లి ఎమ్ డి, టెక్నికల్ బృందం పంపు స్టోరేజ్ ప్రాజెక్టుపై అవగాహనా కార్యక్రమం నిర్వహించనున్నారు. కావునా సంబంధిత అధికారులు, ప్రజలు ఈ అవకాశం వినియోగించుకోవలసినదిగా జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో కోరారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం। అనకాపల్లి। అల్లూరి జిల్లా

# నరకయాతనంగా మారిన వేపాడ రహదారి దుస్థితి





**సామాజిక స్పృహ లేకుంటే చట్టం కొరడా తప్పదు**

**వేపాడ, పెన్ పవర్, అక్టోబర్ 23 :** విశాఖపట్నం-విజయనగరం జిల్లాలను అనుసంధానించే కీలక రహదారిగా పేరుపొందిన బొద్దాం - చింతాడ రహదారి ప్రస్తుతం దారుణ స్థితికి చేరింది. బొద్దాం నాలుగు రోడ్ల కూడలి నుండి కళ్ళెంపూడి మీదుగా చింతాడ వరకు సాగిన ఈ ప్రధాన మార్గం, వర్షం చినుకైనా పడితే చిత్తడిగా మారి, రాకపోకలు తీవ్రంగా అడ్డంకులు ఎదుర్కొంటున్నాయి. ఈ రహదారి బొద్దాం, ఒబలయ్యపాలెం, ముకుందపురం, కళ్ళెంపూడి, చింతాడ వంటి గ్రామాలను కలుపుతూ విజయనగరం రహదారికి చేరుస్తుంది. ప్రతిరోజూ వందలాది వాహనాలు, వేలాది మంది ప్రజలు ఈ మార్గాన ప్రయాణిస్తారు. ముఖ్యంగా స్టోన్ క్రషర్ ట్రక్కుల అధిక రాకపోకల వల్ల రహదారి తరచూ ఛిద్రమైపోతుంది. రహదారి దెబ్బతిన్నప్పుడు, ప్రభుత్వ యంత్రాంగం స్పందించకపోవడంతో కొంతమంది స్థానికులు తమ దుకాణాల ముందు లేదా ఇళ్ల ముందు మాత్రమే రహదారిని ఎత్తుగా చేయడం, మట్టి, గ్రావెల్, క్రషర్ వేసి తాత్కాలిక మార్గం సృష్టించడం వంటి చర్యలకు పాల్పడుతున్నారు.

దీంతో రహదారి ఎత్తుపల్లాలు ఏర్పడి వాహనాలు కూలిపోవడం, పాదచారులు ప్రమాదాలకు గురవడం వంటి పరిస్థితులు నెలకొన్నాయి. పాదచారులు ఇప్పుడు రహదారిని పక్కదారి పట్టి నడవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎంతమంది నాయకులు పోరాడినా, ఎన్ని ప్రభుత్వాలు మారినా, ప్రజలలో సామాజిక స్పృహ, సామూహిక బాధ్యత లేకుంటే ఈ రహదారి ఎప్పటికీ సరిదిద్దబడదు," అని న్యాయవాది బొబ్బిలి రామకృష్ణ పేర్కొన్నారు.

రహదారి మీద మట్టి, గ్రావెల్, క్రషర్ వంటి పదార్థాలను సమూలంగా తొలగించి, పూర్వపు స్థితిని కొనసాగిస్తేనే రహదారి సక్రమ వినియోగంలోకి వస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ రోడ్లను దెబ్బతీసే లేదా వాటి నిర్మాణాన్ని మార్చే చర్యలు ప్రజా ఆస్తికి నష్టం నిరోధక చట్టం, 1984 కింద నేరంగా పరిగణించబడతాయని ఆయన వివరించారు.

అదనంగా, భారత శిక్షాస్మృతి ఐపీఎస్ సెక్షన్ 425 ప్రకారం ప్రజా ఆస్తికి హాని కలిగించడం "మిస్‌చీఫ్" కింద పరిగణించి శిక్షార్హమైన నేరంగా పరిగణించవచ్చు. ఈ చట్టాల ప్రకారం ఐదు సంవత్సరాల వరకు జైలు శిక్ష, జరిమానా లేదా రెండూ విధించే అవకాశం ఉంది. ప్రజా ఆస్తి అంటే కేవలం ప్రభుత్వానికి చెందినది కాదు, అది ప్రజలందరికీ సాధారణ హక్కు అని న్యాయవాది రామకృష్ణ స్పష్టం చేశారు. "ప్రజలలో సామాజిక స్పృహ కొరవడితే చట్టం కొరడా జులిపించక తప్పదు. కానీ అవగాహన పెంచడం, ప్రజల్లో బాధ్యతా భావం కల్పించడం ద్వారా మాత్రమే స్థిరమైన పరిష్కారం సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. వేపాడ%-%చింతాడ రహదారి సమస్య కేవలం అభివృద్ధి వైఫల్యం కాదుబీ ఇది ప్రజా అవగాహన, చట్టపరమైన నిర్లక్ష్యం, స్థానిక పరిపాలనా వైఫల్యం కలయిక. ప్రభుత్వం రహదారులను పర్యవేక్షించడంలో చురుకుగా ఉండాలి. అదే సమయంలో ప్రజలు "ప్రజా ఆస్తి" పట్ల బాధ్యత వహించాలి. చట్టం అమలు కాకుండా సామాజిక స్పృహ పెరిగితేనే ప్రజా వనరులు రక్షించబడతాయి.



## మంత్రి సంధ్యారాణి వాఖ్యలపై పుష్ప శ్రీవాణి ఫైర్.

**మంత్రి సంధ్యారాణి చేసిన వాక్యాలు బాధ్యత రహితంగా ఉన్నాయి.**

**జనానికి జ్వరం వస్తే నాకేం 'సంబంధం' అనడం చాలా బాధాకరం.**

**వైయస్సార్సీపి మాజీ ఉపముఖ్యమంత్రి పాముల పుష్ప శ్రీవాణి.**

**గుమ్మలక్ష్మీపురం, జియమ్మవలస. అక్టోబర్ 23 పెన్ పవర్.** జియ్యమ్మవలస మండలం చినమేరంగి వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో గురువారం నాడు మాజీ ఉప ముఖ్యమంత్రి పాముల.పుష్పశ్రీవాణి మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.నిన్న పార్వతీపురంలో జరిగిన ఓకార్యక్రమంలో గిరిజన శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి చేసిన వ్యాఖ్యలు బాధ్యత రాహిత్యంగా ఉన్నాయన్నారు.ప్రజా ప్రతినిధి అయి ఉండి 'జనానికి జ్వరం వస్తే నాకేం సంబంధం' అనడం చాలా బాధాకరమన్నారు.గురుకుల పాఠశాలలలో గిరిజన విద్యార్థుల ఆరోగ్యంపై ఇలా బాధ్యత రహితంగా మాట్లాడడం తగదని హితవు పలికారు పాఠశాలలో కలుషిత నీరు తాగడం వలన విద్యార్థులు జ్వరాలు బారిన పడ్డారని.అందులో ఇద్దరు విద్యార్థినిలు పచ్చకామెర్లతో మృతి చెందారని వారికి నష్టపరిహారం అందించి భరోసా ఇవ్వాల్సిన మంత్రి ఇలాంటి వ్యాఖ్యలు మాట్లాడడం సమంజసం కాదని అన్నారు.దీంతో కూటమి ప్రభుత్వం పని తీరు ఏంటో అర్థం అవుతుందని పుష్ప శ్రీవాణి మండిపడుతూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.



## గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు ఆత్మీయ వీడ్కోలు

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 23 :**రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ రెండు రోజుల విశాఖపట్నం పర్యటనను ముగించుకుని గురువారం తిరుగు ప్రయాణం అయ్యారు. గవర్నర్ ని విశాఖ ఎయిర్‌పోర్ట్ వద్ద జిల్లా అధికారులు ఆత్మీయంగా వీడ్కోలు పలికారు.

జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధికా రులు గవర్నర్ కి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గవర్నర్ అబ్దుల్ నజీర్ సాయంత్రం వాయుమార్గం ద్వారా బెంగళూరుకు బయలుదేరారు.

గవర్నర్ పర్యటనలో పలు అభివృద్ధి కార్యక్ర మాలను పరిశీలించినట్లు అధికారులు తెలిపారు.

# తాడేపల్లి ప్యాలెస్ కేంద్రంగా నకిలీ మద్యం కుట్రకు వైసీపీ నేతల కుట్ర

- ఏపీ సురక్షా యాప్'- మద్యం పారదర్శకతకు కొత్త యుగం
- విశాఖలో గూగుల్ డేటా సెంటర్ 1.30 లక్షల కోట్లు పెట్టుబడి, నగర అభివృద్ధిలో కొత్త అధ్యాయం
- విశాఖలో గూగుల్ డేటా సెంటర్
- రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు
- రాష్ట్ర మైనింగ్ %ని% ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర





**గాజువాక, అక్టోబర్ 23:** పారిశ్రామిక ప్రాంతం గాజువాకలో పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు , రాష్ట్ర మైనింగ్ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర వైసీపీ నకిలీ మద్యం దందా, గూగుల్ పెట్టుబడులపై అసత్య ప్రచారం, రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునే కుట్రలపై ఘాటు వ్యాఖ్యలు చేశారు.

తాడేపల్లి ప్యాలెస్ - కల్తీ మద్యం కుట్రకు కేంద్రం

నకిలీ మద్యం కుట్రకు కేంద్రం తాడేపల్లి ప్యాలెస్ అని పల్లా శ్రీనివాసరావు గారు దుయ్యబట్టారు. జనార్ధన్‌రావు-జోగి రమేష్ చిన్ననాటి స్నేహాన్ని దుర్వినియోగం చేసి సెప్టెంబర్ 23న తాడేపల్లిలో కుట్ర పన్నారని, తదుపరి రోజు ఆఫ్రికాకు వెళ్లాల్సిన జనార్ధన్‌రావును మద్యం కల్తీ కేసులో చిక్కించారని ఆయన పేర్కొన్నారు. జనార్ధన్‌రావు చెప్పినట్టే, జోగి రమేష్ ప్రోత్సాహంతోనే ఇబ్రహీంపట్నం, మొలకలచెరువులో కల్తీ మద్యం తయారైంది. వైసీపీ నేతలు కూటమి ప్రభుత్వ ప్రతిష్ట దెబ్బతీయాలనే దురుద్దేశ్యంతో ఈ కుట్ర పన్నారు అని ఆయన వివరించారు.

జగన్ ముఠా అవినీతి బహిర్గతం %-% ఆఫ్రికా కనెక్షన్లు బట్టబయలు.

వైసీపీ పాలనలో రూ.3,500 కోట్ల లిక్కర్ మాఫియా నడిచింది. జే బ్రాండ్లలో విషపూరిత పదార్థాలు ఉన్నట్లు చెన్నై, బెంగళూరు, అమెరికా ల్యాబ్ రిపోర్టులు నిర్ధారించాయి. ఆ అవినీతి సొమ్ముతో వైసీపీ నేతలు ఆఫ్రికా, దుబాయ్ దేశాల్లో వ్యాపారాలు ప్రారంభించారు. జగన్ బినామీలు వైఎస్ సునీల్ రెడ్డి, వైఎస్ అనిల్ రెడ్డి 2013లో ఆఫ్రికాలో రెడ్డీస్ గ్లోబల్ ఇండస్ట్రీస్ పేరిట కల్తీ మద్యం తయారుచేసిన కంపెనీని అక్కడి ప్రభుత్వం సీజ్ చేసింది ఇది రికార్డుల్లో ఉంది అని తెలిపారు.

సిట్ విచారణ %-% వైసీపీ కుట్రలకు బహిరంగ సాక్ష్య

మద్యం కుట్ర వెనుక ఉన్న వైసీపీ నాయకుల బండారం బయటపడుతోంది. దానిపై నాలుగు మంది సీనియర్ ఐపీఎస్ అధికారులతో సిట్ ఏర్పాటు చేసాం. ఎవరు నిందితులైనా, ఎవరైనా కుట్ర చేసినా తగిన శిక్ష తప్పదు అని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. మద్యం కుంభకోణంలో నిందితులుగా ఉన్న దాసరి పల్లి జయచంద్రరెడ్డి, కట్టా సురేంద్రనాయుడు లను వెంటనే పార్టీ నుంచి సస్పెండ్ చేశాం. ఇది ప్రభుత్వ%-%పార్టీ నిబద్ధతకు నిదర్శనం. వైసీపీ తమ మాఫి.యాను కప్పిపుచ్చేందుకు మమ్మల్ని దోషులుగా చూపించే ప్రయత్నం చేస్తోంది. కానీ వాస్తవాలు బయటపడ్డాయి," అన్నారు.

ఏపీ సురక్షా యాప్' %-% మద్యం లో పారదర్శకతకు కొత్త యుగం

మంత్రి కొల్లు రవీంద్ర ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఏపీ సురక్షా యాప్ ను లాంచ్ చేశారు. గాజువాక పాత సెంటర్‌లో ర్యాలీ నిర్వహించి, దగ్గరలోని మద్యం షాపులో ప్రజలకు యాప్ పనితీరుపై అవగాహన కల్పించారు. ప్రతి మద్యం బాటిల్‌ను యాప్ ద్వారా స్కాన్ చేసి నాణ్యతను పరిశీలించే విధానం ప్రజల్లో విశ్వాసం కల్పిస్తుందని ఆయన తెలిపారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో 3 లక్షల బెల్ట్ షాపులు నడిచాయి. ఇప్పుడేమో వాటిని మూసివేశాం. మద్యం కల్తీపై రూ.5 లక్షల వరకు జరిమానా, కఠిన శిక్షలు అమల్లో ఉన్నాయి. విశాఖ, కర్నూలు, చిత్తూరు, గుంటూరు, కాకినాడలో నూతన ల్యాబ్‌లు ఏర్పాటు చేసాం. దేశంలో ఎక్కడా లేని విధంగా 13 రకాల ఈఎన్ఎ టెస్టులు నిర్వహిస్తున్నాం. డిస్టిలరీలు, డిపోలు, షాపులు, బార్లలో ఆకస్మిక తనిఖీలు జరుగుతున్నాయి అని మంత్రి రవీంద్ర అన్నారు.

గూగుల్ 1.30 లక్షల కోట్ల పెట్టుబడితో విశాఖకు చరిత్రాత్మక గౌరవం

విశాఖపట్నం అభివృద్ధి దిశగా చరిత్ర సృష్టించే దశలో ఉంది. గూగుల్ రూ.1.30 లక్షల కోట్లతో విశాఖలో డేటా సెంటర్ ఏర్పాటు చేయబోతోంది. ఇది కేవలం ఒక పెట్టుబడి కాదు విశాఖ భవిష్యత్తును మార్చే సంస్కరణ. గూగుల్ సీఈవో స్వయంగా విశాఖను భారతదేశంలో అద్భుత నగరం'గా అభివర్ణించారు,అని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు.

డేటా సెంటర్ వస్తుందంటే దాన్ని చుట్టూ వందల కంపెనీలు వస్తాయి. వచ్చే 10 సంవత్సరాల్లో విశాఖ రూపురేఖలే మారిపోతాయి. భారతదేశ చరిత్రలో అతి వేగంగా అభివృద్ధి చెందే నగరం ఏదైనా ఉందంటే అది విశాఖపట్నమే. ఈ దిశలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ గారి కృషి వల్లే గూగుల్ వంటి ప్రపంచ దిగ్గజం రాష్ట్రానికి వచ్చింది అని అన్నారు.

విశాఖ %-% ప్రపంచ గ్లోబల్ మ్యాప్‌లో సరికొత్త గుర్తింపు

విశాఖలో ఇప్పటికే టీసీఎస్, కాగ్నిజెంట్, యాక్సెంచర్, టెక్ మహీంద్రా వంటి కంపెనీలు కార్యకలాపాలు ప్రారంభించగా, గూగుల్ రాకతో ఆంధ్రప్రదేశ్ గ్లోబల్ మ్యాప్‌లో స్థానం సంపాదిస్తుందని పల్లా పేర్కొన్నారు. విపక్షాలు గూగుల్ పెట్టుబడులపై అసత్య ప్రచారం చేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నాయి. వైసీపీకి అభివృద్ధి పట్ల ఆసక్తే లేదు. గూగుల్ ప్రాజెక్టుపై అపోహలు సృష్టించి ప్రజలను రెచ్చగొడుతున్నారు. ఇది కేవలం అభివృద్ధిని ఆపడం కాదు, రాష్ట్ర పరువును బజారుకీడ్చడమే అని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు.

ప్రపంచానికి ఏఐ,ఇంటర్నెట్ కనెక్టివిటీ కేంద్రంగా ఆంధ్రప్రదేశ్

నాడు తండ్రి మైక్రోసాఫ్ట్ తెస్తే, నేడు తనయుడు గూగుల్ తెచ్చాడుఅని పల్లా పేర్కొన్నారు. ప్రపంచం మొత్తం మంత్రి నారా లోకేష్ కృషిని అభినందిస్తుంటే వైసీపీ మాత్రం ఫేక్ ప్రచారంలో మునిగిపోయింది. దేశంలోనే అత్యుత్తమ పారిశ్రామిక విధానాలతో గ్లోబల్ కంపెనీలు ఆకర్షితమవుతున్నాయి. ఆ విధానాలకు ఆకర్షితమై గూగుల్ విశాఖకు వచ్చింది అన్నారు. పక్క రాష్ట్రాలు మన రాష్ట్రానికి గూగుల్ రావడాన్ని జీర్ణించుకోలేకపోతున్నాయి. లోకేష్ విజన్ వల్లే గూగుల్ రాష్ట్రానికి వచ్చింది. వైసీపీ నేతలు తలలు పట్టుకుని, పెట్టుబడులు రావడాన్ని తట్టుకోలేక అవహేళన చేస్తున్నారు అని అన్నారు.

గూగుల్ క్లౌడ్ %-% ప్రపంచంలోనే అతిపెద్ద ఏఐ హబ్‌గా విశాఖ

గూగుల్ క్లౌడ్ సంస్థ ప్రపంచంలోనే అతిపెద్ద ఏఐహబ్ ను విశాఖలో 15 బిలియన్ డాలర్ల 1.30 లక్షల కోట్లు పెట్టుబడితో ఏర్పాటు చేయనుంది. ఇది కేవలం డేటా సెంటర్ కాదు, ప్రపంచానికి కనెక్టివిటీ కేంద్రం. సబ్‌సీ గేట్వే ద్వారా గూగుల్ ఇప్పటికే సముద్ర గర్భంలో అమర్చిన కేబుల్లతో విశాఖను ప్రపంచ నెట్‌వర్క్‌కు అనుసంధానిస్తుంది,అని పల్లా గారు వివరించారు. దీంతో విశాఖ ఏఐ , ఇంటర్నెట్ కనెక్టివిటీ, డేటా ఆపరేషన్స్, ఇంజినీరింగ్, సెక్యూరిటీ, ట్రాన్స్‌పోర్టేషన్, హౌసింగ్ రంగాల్లో 1.88 లక్షల ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలు సృష్టించబడతాయని తెలిపారు.

వైసీపీ ఫేక్ ప్రచారం %-% అభివృద్ధి అడ్డుకునే రాజకీయాలు మానుకోవాలి.

వైసీపీ నేతలు గూగుల్ రాకపై అసత్యాలు చెబుతున్నారు. ఒకసారి మాది ఘనత అంటారు, మరోసారి 'ఉద్యోగాలు రావు', డేటా సెంటర్ కాదు గోదాం అంటారు. గూగుల్‌లో ఎన్ని ఓలు ఉంటాయో కూడా తెలియని వారు ఇప్పుడు గూగుల్ గురించి మాట్లాడుతున్నారు," అని పల్లా ఎద్దేవా చేశారు.

## పెదవలస ఫీడర్ లైన్‌పై మరమ్మతులు -
# నేడు విద్యుత్ నిలిపివేత



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, అక్టోబర్ 23**:గూడెం కొత్తవీధి మండలంలోని రింతాడ, సంకాడ, పెదవలస, దేవరపల్లి, లకవరపుపేట, ధామనపల్లి పంచాయతీలలో అక్టోబర్ 24న (శుక్రవారం) ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పాడేరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. వేణుగోపాల్ తెలిపారు.11 కేవీ పెదవలస ఫీడర్ లైన్‌పై మరమ్మత్తు పనులు చేపడుతున్నందున ఈ నిలిపివేత ఉంటుందని పేర్కొన్నారు. ఈ సమయంలో ప్రజలు విద్యుత్ శాఖకు సహకరించాలని అనవసర ఇబ్బందులు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలను కోరారు.

## PHC ని సందర్శించిన ఎంపిడిఓ,రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కొండ్రు మరిడయ్య.....



**నాతవరం, పెన్ పవర్ ( అక్టోబర్ 23):** మండలంలో గల గునుపూడి పిహెచ్సి ని గురువారం మండల అభివృద్ధి అధికారి ఎం.సత్య శ్రీనివాస్, ఎస్సీ మాల కార్పొరేషన్ డైరెక్టర్ కొండ్రు మరిడియా పరిశీలించారు.ఈ సందర్భంగా వారు పి హెచ్ సి ఇన్చార్జిగా సేవలందిస్తున్న నర్సీపట్నం ఏరియా హాస్పటల్ సైకాలజిస్ట్ డా.రాజు,ఎం పి హెచ్ ఈ ఓ బాలాజీ సింగ్ ని హాస్పటల్ పనితీరును అడిగి తెలుసుకోవడమే కాకుండా అన్నివార్డు లు తిరిగి చూసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలవకుండా సరైన సౌకర్యాలు,వైద్యం అందించాలని సూచించారు.హాస్పటల్ ప్రహరీ గోడ కూలిపోయిన విషయాన్ని ఎంపిడిఓ స్వయంగా పరిశీలించారు.గోడ నిర్మాణానికి 2.5 లక్షలు మంజూరు అయినట్లు తెలిపారు.గునుపూడి పి హెచ్ సి లో పని చేస్తున్న ఫార్మసిస్ట్ ని వారంలో 3 రోజులు నాతవరం డిప్టేషన్ వేయడం వల్ల గునుపూడిలో సేవలకు ఇబ్బందిగా ఉందని ప్రతి రోజు రోగులకు ఇచ్చిన మందులు లిస్టు అంతర్జాలంలో పొందుపరచడం ఇబ్బందిగా ఉందన్న విషయాన్ని జిల్లావైద్య అధికారివారికి తెలియజేసి పూర్తి సేవను గునుపూడికి అందించేలా చేయాలని హాస్పటల్ సిబ్బంది కోరారు.అలాగే హాస్పిటల్లో గోడకు ఆనుకొని కొంతమంది నిర్మాణాలు చేపడుతున్న విషయాన్ని ఎంపిడిఓ దృష్టికి ఎగ్జిక్యూటివ్ అధికారి తీసుకువచ్చారు.ఎంపిడిఓ నిర్మాణ నిర్వాహకులతో మాట్లాడి మూడు రోజుల్లో సమస్యను పరిష్కరించాలని చెప్పడం జరిగింది.

## గూడెం కొత్తవీధి సీఐ వరప్రసాద్ బదిలీ



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,అక్టోబర్ 23:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న వరప్రసాద్‌ను బదిలీ చేస్తూ విశాఖ రేంజ్ డీఐజీ గోపీనాథ్ జెట్టి ఆదేశాలు జారీ చేశారు. సుమారు ఏడాదిగా గూడెం కొత్తవీధి సీఐగా సేవలందించిన వరప్రసాద్‌ను విశాఖ సిటీకి బదిలీ చేసినట్లు తెలిసింది.వరప్రసాద్ స్థానంలో కొత్త సీఐని ఇంకా నియమించలేదని పోలీసు వర్గాలు పేర్కొన్నాయి.బదిలీ ఆదేశాల అనంతరం స్టేషన్ సిబ్బంది వరప్రసాద్‌కు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించి ఆయన సేవలను గుర్తుచేసుకున్నారు.ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది, జీకే వీధి మీడియా ప్రతినిధులు ఆయనను సన్మానించారు.ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ హెచ్.అన్నాజీ రావు,ఎస్ఐ సురేష్,ఇతర పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పీవీటీజీల విద్యపై అధికారుల నిర్లక్ష్యం..!





- నేతలు మారినా ఆదివాసుల తలరాతలు మారవా..?

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,అక్టోబర్ 23:**అల్లూరి జిల్లా జీకే వీధి మండలం దుప్పులవాడ పంచాయతీ పరిధిలోని బందవీధి గ్రామంలో విద్యా సదుపాయాల కోసం ఎదురుచూస్తున్న పీవీటీజీ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.గ్రామంలో పాఠశాల భవనం లేకపోవడంతో, స్థానికులు సొంత ఖర్చుతో సిమెంట్ రేకులతో తాత్కాలిక పాకను నిర్మించి అందులోనే విద్యాబోధన కొనసాగిస్తున్నారు. వర్షం, చలి, ఎండలకు మధ్య చిన్నారులు చదువుకోవడం తల్లిదండ్రుల మనసును కలచివేస్తోంది.“ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేదు. నేతలు మారినా మా తలరాతలు మారడం లేదు” అని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో కూడా ఈ సమస్యను ప్రస్తావించినా ఫలితం లేకపోయిందని వారు వాపోయారు.కొత్త కూటమి ప్రభుత్వం వస్తే భవనం మంజూరు అవుతుందనే ఆశతో ఎదురుచూశామన్న వారు, “ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచినా ఇప్పటికీ ఎటువంటి చర్యలు లేవు” అని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం సుమారు 50 మంది పిల్లలు ఈ పాకలోనే విద్యనభ్యసిస్తున్నారు. నీరు, మరుగుదొడ్లు, కూర్చునే సౌకర్యం వంటి ప్రాథమిక వసతులే లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. “ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే పాఠశాల భవనం నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి” అని తల్లిదండ్రులు, గ్రామస్థులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## “ప్రాజెక్ట్ వద్దు - భూములు ముద్దు” నినాదంతో అటవీ అనుమతులకు వ్యతిరేకంగా వినతి పత్రం

### చింతపల్లి డీఎఫ్‌ను కలిసిన ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు



**గూడెం కొత్త వీధి, ,అక్టోబర్ 23:**”ప్రాజెక్ట్ వద్దు – భూములు ముద్దు” అనే నినాదంతో, సీలేరులో నిర్మించనున్న పంపు స్టోరేజ్ ప్రాజెక్టుకు అటవీ అనుమతులు ఇవ్వరాదని డిమాండ్ చేస్తూ పేసా కమిటీ సభ్యులు గ్రామస్తులు చింతపల్లి అటవీ అధికారిని బుధవారం కలిశారు.ప్రాజెక్టు కారణంగా ఆదివాసీల జీవనాధారమైన భూములు కోల్పోతున్నాయని, ఈ భూములపై వారు తాలూకు హక్కులను నిరాకరించరాదని వారు కోరారు.ఈ సందర్భంగా గ్రామస్తులు ప్రాజెక్టుకు వ్యతిరేకంగా తమ అభిప్రాయాన్ని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పేసా ఉపాధ్యక్షుడు బతుల సిద్దార్ధ్ మార్క్, డిఎల్ఓ రాష్ట్ర అధ్యక్షుడు మార్క్ రాజు, డిఎల్ఓ జిల్లా అధ్యక్షుడు మనోజ్, గ్రామస్తులు భాస్కర్, లక్ష్మి,మాజీ సర్పంచ్ చెల్లమ్మ పాల్గొన్నారు.

## విజ్ఞాన్ దువ్వాడలో మహిళల కోసం సైబర్ సెక్యూరిటీ సవాళ్లపై అవగాహన కార్యక్రమం



**కూర్మాన పాలెం: పెన్ పవర్, అక్టోబర్ 24:**



దువ్వాడ విజ్ఞాన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మహిళల సాధికారత మరియు రక్షణ విభాగం మరియు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం సంయుక్తంగా సైబర్ సెక్యూరిటీ ఛాలెంజెస్ ఫర్ ఉమెన్ అనే అవగాహన కార్యక్రమాన్ని ఈరోజు ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సుమారు 800 మందికి పైగా విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా విశాఖపట్నం పోలీస్ కమిషనర్, శంక బ్రతా బాగ్చి ఐపీఎస్ పాల్గొన్నారు. ఆధునిక డిజిటల్ యుగంలో మహిళలు సైబర్ నేరాలకు ఎక్కువగా గురయ్యే అవకాశాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. మహిళలు సోషల్ మీడియాలో లేదా ఆన్‌లైన్ ప్లాట్‌ఫార్మ్‌లలో తమ వ్యక్తిగత సమాచారాన్ని పంచుకునే ముందు ఆచితూచి వ్యవహరించాలని సూచించారు. సైబర్ మోసాలు, ఆన్‌లైన్ బ్లాక్‌మెయిలింగ్, ఫేక్ ప్రొఫైల్‌ల వంటి సవాళ్లను ఎదుర్కొనేందుకు అవగాహన, జాగ్రత్తలు, మరియు సాంకేతిక పరిజ్ఞానం అవసరమని ఆయన వివరించారు. సైబర్ నేరాలను నివారించాలంటే ప్రతి మహిళా సాంకేతిక పరిజ్ఞానంలో నైపుణ్యం పెంపొందించుకోవాలి. ఏదైనా అనుమానాస్పద చర్యలు కనిపిస్తే వెంటనే పోలీసు సైబర్ హెల్ప్‌లైన్ 1930కి సమాచారం ఇవ్వాలి అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.జె.సుధకార్ మాట్లాడుతూ సైబర్ నేరాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. టెక్నాలజీని వాడుకొని నేరగాళ్లు డబ్బులు దోచుకుంటున్నారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ఇతర యాప్‌లు, లింకులు, ఈ మెయిల్స్‌తో హ్యాకర్లు మోసాలకు పాల్పడుతున్నారు. ఫోనలలో ఓటీపీ, ఓఎల్‌ఎక్స్, పేటీఎం, గూగుల్ పే, ఫోనపే, కేవైసీలను అప్‌డేట్ చేయమని వచ్చే మెసేజ్‌లకు స్పందించవద్దు అని కమిషనర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో భాగంగా రెక్టర్ డాక్టర్ వి. మధుసూధన రావు మాట్లాడుతూ సైబర్ నేరగాల పట్ల అప్రమత్తంగా ఉండాలి. అనవసరపు లింకులను ఓపెన్ చేయడం ద్వారా స్వయంగా కష్టాల్లోకి నెట్టబడతారు. విద్యార్థులకు అపరిచితులు ఫోన్ కాల్స్ ద్వారా పరిచయం చేసుకుని తర్వాత మోసం చేసే అవకాశాలు ఎక్కువగా ఉంది. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి” అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.జె.సుధకార్ , రెక్టర్ డాక్టర్ వి. మధుసూధన రావు , డీన్స్, వివిధ విభాగాదిపతులు, అధ్యాపకులు ఇంతటి గొప్ప అవకాశం విద్యార్థులకు ఇచ్చిన పోలీస్ కమిషనర్ శంక బ్రతా బాగ్చి ఐపీఎస్ ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

## కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ప్రారంభం.

- మిగిలిన 10 మెడికల్ కాలేజీలు పూర్తిస్థాయిలో నిర్మాణ పనులు పూర్తి చేయాలి.
- మెడికల్ కాలేజీల ప్రైవేటు కరణ ఆపాలి.





**గుమ్మలక్ష్మీపురం, కురుపాం.అక్టోబర్ 23.పెన్ పవర్.**
మండలంలో గల నీలకంఠాపురం పంచాయతీ పరిధిలో గల 4 పంచాయతీలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు కోటి సంతకాల సేకరణ కార్యక్రమం రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు. మాజీ డిప్యూటీ సీఎం పాముల పుష్ప శ్రీ వాణి.వైయస్సార్ పార్టీ జిల్లా అధ్యక్షులు చత్రుచర్ల పరీక్షత్ రాజు ఆధ్వర్యంలో గురువారం నాడు కురుపాం మండల కన్వీనర్,ఇంటి కుప్పల గౌరీ శంకర్రావు సంతకాల సేకరణ ప్రారంభించారు.ఈ సందర్భంగా మండల కన్వీనర్ గౌరీ శంకర్ మాట్లాడుతూ.గత వైయస్సార్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి హయాంలో 17 మెడికల్ కాలేజీలు కట్టించడం జరిగింది అందులో ఏడు మెడికల్ కాలేజీలు పూర్తి స్థాయిలో ఉన్నాయని.అందులో ఇంకా 10 కాలేజీలు సగంలో పనులు ఆగిపోయాయని.వాటిని ఇప్పుడున్న కూటమి ప్రభుత్వం యధావిధిగా పనులు ప్రారంభించి పూర్తిస్థాయిలో నిర్మించాలని ఆయన అన్నారు.ఇప్పుడున్న కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేయాలని దురుద్దేశంతో ముందుకెళ్తుందని ఈ ప్రైవేటీకరణ తక్షణమే ఆపాలని డిమాండ్ చేస్తూ కోటి సంతకాల సేకరణ చేయడం జరుగుతుందని గౌరీ శంకర్రావు అన్నారు. వైయస్సార్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఒక విజినరి ఉన్న నాయకుడని కావున ముందు చూపుతోనే ఈ మెడికల్ కాలేజీలు నిర్మించాలని ఉద్దేశంతో గొప్ప కార్యక్రమం ప్రారంభించారని దానికి ఇప్పుడున్న కూటమి ప్రభుత్వం విరుద్ధంగా ప్రైవేటీకరణ చేయడానికి తోడ్పడుతుందని ఈ విషయంలో ప్రజలు ఊరుకునేది లేదని తక్షణమే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే ప్రజా ఉద్యమంగా మారే ప్రమాదం ఉందని మండల కన్వీనర్ గౌరీ శంకర్రావు అన్నారు.ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ బిడ్డక అనాజీ రావు.మాజీ ఏఎంసీ నిమ్మల వెంకట్రావు.సర్పంచ్ అడ్డాకుల మన్మధరావు.ఎంపీటీసీ బిడ్డిక రాజేశ్వరి.ఇంటి కుప్పల రామకృష్ణ.వైస్ సర్పంచు రమేష్. మాజీ సర్పంచ్ అర్జున్.మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మావోయిస్టు బంద్ పిలుపుతో ముమ్మర వాహన తనిఖీలు

### వాహన తనిఖీలు నిర్వహిస్తున్న కొయ్యూరు సీఐ,ఎస్ఐలు

**కొయ్యూరు, పెన్ పవర్ అక్టోబర్ 23** ఈ నెల 24న మావోయిస్టులు బందుకు పిలుపునిచ్చిన నేపథ్యంలో కొయ్యూరు పోలీసులు అప్రమత్తమయ్యారు.



గురువారం మండలంలోని పలుచోట్ల కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు, మంప కొయ్యూరు ఎస్సైలు శంకర్రావు కిషోర్ వర్మ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు ముమ్మరంగా చేపట్టారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి విడిచిపెడుతున్నారు, అలాగే కొత్త వ్యక్తులను ఆరా తీసి వదిలి పెడుతున్నారు వారి వద్ద వస్తువులను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించి విడిచిపెట్టడంతోపాటు కొత్త వ్యక్తులు ఎవరైనా అనుమానస్పదంగా తిరిగినట్లయితే తమకు సమాచారం అందివ్వాలని వారు కోరారు.

# ఐటీ విశ్వనగరంగా విశాఖ పట్నం ముఖచిత్రం

## విశాఖకు క్యూ కడుతున్న మరిన్ని ఐటి కంపెనీలు : ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర





**గాజువాక :పెన్ పవర్, అక్టోబర్ 23**
పారిశ్రామిక ప్రాంతం గాజువాక తెలుగుయువత ఆధ్వర్యంలో విద్యార్థులకు గూగుల్ డేటా సెంటర్ ఒప్పందం చారిత్రాత్మకం పై అవగాహన కార్యక్రమం గాజువాక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు , ఎక్సైజ్ మినిస్టర్ కొల్లు రవీంద్ర , ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు , విశాఖ మేయర్ పీలా శ్రీనివాసరావు, డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరాజు లు హాజరయ్యారు.

ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ దేశంలోనే అతి పెద్ద ప్రాజెక్టు తెచ్చిన ఘనత చంద్రబాబు, లోకేష్ లదే అని యువతకు 1.88 లక్షల ఉద్యోగాలు రానున్నాయని తెలిపారు. ఇకనుండి రాష్ట్రంలో ఉండే యువత వేరే రాష్ట్రాలకు ఉద్యోగాల కోసం వెళ్ళనవసరం లేదని, రాష్ట్రంలోనే ఉద్యోగాలు సంపాదించుకోవచ్చు అని తెలిపారు. విద్యావంతులైన యువకులు దీనిని అర్థం చేసుకోవాలని కూటమి ప్రభుత్వానికి మీ సహకారాలు ఎంతో అవసరమని తెలిపారు.

ముఖ్య అతిథి గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు . ఐటీ శాఖ మంత్రి లోకేష్ కృషితో, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కేంద్ర ప్రభుత్వం సహకారంతో, ఐటీలో విశాఖను విశ్వనగరంగా మారబోతోందని, 30 ఏళ్లలో హైదరాబాద్ ఐటీ సాధించిన అభివృద్ధిని విశాఖ 10 ఏళ్లలోనే అందుకోబోతోందని కొనియాడారు. టీసీఎస్.కాగ్నిజెంట్. యాక్సెంచర్. సిఫీ. వంటి ఐటీ కంపెనీలను తీసుకువచ్చిన ఘనత చంద్రబాబు . లోకేష్ కే దక్కుతుంది. రాబోయే 20 ఏళ్లలో విశాఖను ట్రిలియన్ డాలర్స్ ఎకానమీ రీజియన్ గా చేయాలని వీరిద్దరూ కృత నిశ్చయంతో ఉన్నారని తెలియజేశారు.

కార్యక్రమంలో గాజువాక సమన్వయకర్త ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రసాదుల శ్రీనివాస్,ఏపీ గ్రీనింగ్ ఎండ్ బ్యూటీఫికేషన్స్ డైరెక్టర్ మొల్లి పెంటిరాజు, గాజువాక కూటమి కార్పొరేటర్లు బోండా జగన్, రౌతు శ్రీనివాస్, లేళ్ళ కోటేశ్వరరావు, బొడ్డు నరసింహ పాత్రుడు, కూటమి సీనియర్ నాయకులు, తెలుగుయువత అధ్యక్షులు మానపురం గణపతి,ప్రధాన కార్యదర్శి వియ్యపు నరేష్, భార్గవ్, అప్పలరాజు, సాయి, టేకేటి అప్పలరాజు, సుధీర్ రెడ్డి, దాసరి గణేష్, గంతకోరు శీను, కాలేజీ విద్యార్థులు, తెలుగు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 26న గొడ్డేటి దేవుడు పదోవ వర్ధంతి...!

## సిపిఐ మండల కార్యదర్శి ఉల్లి సూరిబాబు వెల్లడి

**కొయ్యూరు, పెన్ పవర్ అక్టోబర్ 23:** దివంగత సిపిఐ మాజీ ఎమ్మెల్యే గొడ్డేటి దేవుడు పదో వర్ధంతి వెలగలపాలెంలో నిర్వహించనున్నారు. ఈ నెల 26న దేవుడు స్వగ్రామం ఆయన వెలగలపాలెంలో నిర్వహించనున్నట్లు సిపిఐ మండల కార్యదర్శి ఉల్లి సూరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. కావున అభిమానులు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.



# 50 వార్డులు ఏడీసీ పర్యటన



**మాధవధార, పెన్ పవర్ అక్టోబర్ 23,:**జీవీఎంసీ 50 వ వార్డు మాధవధార లో జీవీఎంసీ అడిషనల్ కమిషన్ రమణమూర్తి గురువారం అనగా ఈ రోజు పర్యటించారు. జోనల్ కమీషనర్ బొడ్డేపల్లి రాము, శానిటరి ఇన్స్పెక్టర్ సుధాకర్, మరియు చిరంజీవి తో పాటు కలిసి ఇంటింటి నుంచి చెత్త సేకరణ విధానాన్ని పరిశీలించి బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకూడదని ఒక వేళ అలా చేస్తే జరిమానా విధిస్తామని తెలియజేశారు. జీవీఎంసీ అడిషనల్ కమిషనర్ ప్రజలకు చెత్తను ఏ విధంగా పారివేయాలో అవగాహన కల్పించారు. అదేవిధంగా ప్రతిరోజు క్షేత్రస్థాయిలో పారిశుధ్య పనులను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఈరోజు జరిగిన కార్యక్రమంలో జీవీఎంసీ సూపర్వైజర్లు సిబ్బంది కూడా పాల్గొన్నారు.

# కిర్లంపూడిలో ఆకట్టుకున్న గౌరీదేవి వేషధారణలు.

**కిర్లంపూడి, పెన్ పవర్, అక్టోబర్ 23:** మండల కేంద్రమైన కిర్లంపూడి ఎల్లపు వారి వీధిలో గౌరీ దేవి అమ్మవారి ఉత్సవాలను పురస్కరించుకుని వేసిన గౌరీదేవి వేషధారణలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.గౌరీ సంఘం నాయకులు, పెంటకోట శ్రీరాములు,గౌరీ సంఘం సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు సంఘ సభ్యులు మాట్లాడుతూ ప్రతి మూడు సంవత్సరములకు ఒకసారి గౌరీదేవిని నెలకొల్పడం ఆనవాయితీగా వస్తుందన్నారు.దానిలో భాగంగా గౌరీ వేషాలు వేస్తారని అందులో భాగంగా గౌరీ సంఘ సభ్యులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విచిత్ర వేషదారణలు వేస్తారన్నారు. ఈ వేషధారణలను కిర్లంపూడి , చిల్లంగి, జగపతినగరం పురవీధుల గుండా భారీ ఊరేగింపు నిర్వహించి తిరిగి మళ్ళీ గౌరీదేవి అమ్మవారిని నెలకొల్పిన దగ్గరకు తీసుకువస్తారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమంలో భాగంగా శక్తి వేషం, కాశీ కావిడి, రామలక్ష్మణులు, లవ కుశలు, జంగాలు, వాలి సుగ్రీవులు, పకీరు, విశ్వామిత్రుడు, ఇంకా వారు వేసిన అనేక వేషధారణలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

# కూటమి వ్యతిరేక విధానాలకు ప్రజా సమాధానం

- ఉత్సాహంగా సాగుతున్న కోటి సంతకాల సేకరణ
- జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ సంతకాల సేకరణ ప్రారంభం





**విశాఖ దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 23 :**పేద విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం నిర్మించిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీ కరణకు గురి కాకుండా కాపాడేందుకు వైయస్ఆ ర్సీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ ఉద్యమం దక్షిణ నియోజకవర్గంలో ఉత్సాహంగా కొనసా గుతోంది.జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు సనపల రవీంద్ర భరత్ ఆధ్వర్యంలో జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద జరిగిన సంతకాల సేకరణ కార్యక్ర మంలో మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమా ర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భం గా ఆయన ప్రజలతో నేరుగా మమేకమై, వాహనదారుల నుండి సంతకాలు సేకరించారు. ప్రజలకు ఉద్యమ కరపత్రాలు అందజేసి, కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలను వివరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వాసుపల్లి జగన్మోహన్ రెడ్డి పేదల పిల్లలు కూడా వైద్య విద్యను అభ్యసించాలన్న లక్ష్యంతో 17 మెడికల్ కాలేజీల నిర్మాణం చేపట్టారు. కానీ చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం వాటిని తమ అనుచరులకు అప్పగించే కుట్రలో ఉంది. ప్రజలకు అబద్ధాలు చెబుతూ జగనన్న నిబద్ధతను తప్పుడు రీతిలో చూపిస్తున్నారు, అని మండిపడ్డారు. వైయస్ఆ ర్సీపీ ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు ప్రాధా న్యతనిచ్చి రాష్ట్ర అభివృద్ధికి పునాది వేసిందని గుర్తుచేసిన ఆయన, జగనన్న చేసిన ప్రజాహిత కార్యక్రమాలను నేలమట్టం చేయాలన్న ప్రయత్నాలను ప్రజలు తిప్పికొడతారు, అని స్పష్టం చేశారు.బీసీ సంఘం అధ్యక్షుడు సనపల రవీంద్ర భరత్ మాట్లాడుతూ,దక్షిణ నియోజకవ ర్గంలోని ప్రతి వార్డులో ప్రజల భాగస్వామ్యంతో కోటి సంతకాల సేకరణ వేగంగా జరుగుతోంది. వాసుపల్లి గణేష్ కుమార్ నాయకత్వంలో ఈ ఉద్యమం విజయవంతమవుతోంది, అన్నారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బిపిన్ జైన్, వార్డు అధ్యక్షులు బాపు ఆనంద్, ముత్తబత్తల రమేష్, గనగల్ల రామరాజు, రాష్ట్ర అనుబంధ విభాగాల కార్యదర్శులు కంటుముచ్చు శాగర్, లండా రమణ, నియోజకవర్గ అధ్యక్షులు బొండాడ వెంకటరమణ, బెవర మహేష్, సూర్య, వీటి కృష్ణ, బీసీ ఎగ్జిక్యూటివ్ సభ్యులు వళ్ళి శ్రీను, కిషోర్ కుమార్, సంతోష్, చోడిపల్లి శివ, చాపల రాజు (బుడ్డా), సతీష్, మోహన్ శిరీష్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి,సంక్షేమానికి ప్రాధాన్యత: ఎమ్మెల్యే పల్లా



**గాజువాక : పెన్ పవర్, అక్టోబర్23** కొండవాలు ప్రాంతాల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు.జీవీఎంసీ 74 వ వార్డు,వియ్యపువానిపాలెం వద్ద 2.18 కోట్ల వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు నగర మేయర్ పీలా శ్రీనివాసరావు,వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి,సంక్షేమం లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు చెప్పారు.ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేసే బాధ్యత తీసుకుంటున్నానని చెప్పారు.దీర్ఘకాలిక సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తున్నామని తెలిపారు.కొండవాలు ప్రాంతాలతో ముడిపడి ఉన్న వార్డులో ప్రత్యేక నిధుల ద్వారా మెట్ల మార్గాలు,రోడ్లు, కాలువల నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు.అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వామ్యం కావాలని కోరారు.రాజకీయాల కన్నా అభివృద్ధి తనకు ముఖ్యమని,ఈ విషయంలో అందరినీ కలుపుకొని ముందుకు వెళ్తానని చెప్పారు.మోడల్ వార్డుగా 74ను తీర్చిదిద్దేందుకు కావలసిన సహకారం అందిస్తానని తెలిపారు.ఈ సందర్భంలో ఇటీవల ఓ ప్రమాదంలో దుర్మరణం చెందిన మహిళ కుటుంబాన్ని పరామర్శించారు.కార్యక్రమంలో నాయకులు పల్లా రమణ,వార్డు టిడిపి అధ్యక్షుడు వియ్యపు కొండబాబు,అప్పలనాయుడు,చిన్నోడు,సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

# సిఐ వరప్రసాద్‌కు జనసేన నాయకుల సన్మానం




**గూడెం కొత్త వీధి, పెన్ పవర్, అక్టోబర్ 23:**బదిలీపై వెళ్తున్న గూడెం కొత్త వీధి సర్కిల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్‌ను జనసేన పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.ఈ కార్యక్రమం అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “సిఐ వరప్రసాద్ సంవత్సరం పాటు జీకే వీధి పరిధిలో విధులు నిర్వహిస్తూ ప్రజలకు అందించిన సేవలు ప్రశంసనీయం” అని తెలిపారు. సన్మాన కార్యక్రమంలో గూడెం కొత్త వీధి జనసేన పార్టీ అధ్యక్షులు గడుతూరి పరమేశ్వరరావు, వంచుల పంచాయతీ జనసేన ఉపాధ్యక్షులు గుండ్ల రఘువంశి, కార్యదర్శి పాంగి శ్రీను, రింతాడ పంచాయతీ జనసేన ఉపాధ్యక్షులు అనిల్ కుమార్, తాడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.నాయకులు మాట్లాడుతూ, “ప్రజల సమస్యలను పరిష్కరించడంలో సిఐ వరప్రసాద్ చూపిన చురుకుదనం, మానవీయ దృక్పథం చిరస్మరణీయంగా నిలుస్తుంది” అని అభినందించారు.

# రింతాడ మాలివీధిలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత పై అవగాహన



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, అక్టోబర్ 23 :** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం రింతాడ మాలీ వీధిలో బుధవారం జరిగిన%శ్రీ% ప్రమాద ఘటన స్థలాన్ని పరిశీలించి, జీకే వీధి సర్కిల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్, సబ్ ఇన్స్పెక్టర్ సురేష్, స్థానిక సర్పంచ్, ఉపసర్పంచ్ సమక్షంలో గ్రామస్తులకు, యువతకు రోడ్డు భద్రత నియమాలపై గురువారం అవగాహన సమావేశం%శ్రీ% నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ వరప్రసాద్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలు నివారించడానికి రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించుకోవడం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రతి వ్యక్తి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించి, పోలీసులకు సహకరించాలని సూచించారు. ముఖ్యంగా రోడ్డు దాటేటప్పుడు జాగ్రత్తగా ఉండటం, ప్రయాణ సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనం నడపకుండా ఉండటం, వాహనాలకు మధ్య సరైన దూరం పాటించడం వంటి చర్యలు తీసుకోవాలి అన్నారు. అలాగే వర్షకాలం, శీతాకాలం వంటి ప్రతికూల వాతావరణంలో అదనపు జాగ్రత్తలు తీసుకోవాలని, రోడ్డుమీద పెట్టుకున్న దుకాణాలను జాతీయ రహదారికి దూరంగా ఏర్పాటు చేయమని స్థానికులకు సూచించారు. భవిష్యత్తులో ప్రమాదాలు నివారించేందుకు అవసరమైతే డ్రమ్స్ ఏర్పాటు చేయాలని కూడా తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఉపసర్పంచ్ సోమేశ్ కుమార్, వైసీపీ సీనియర్ నాయకులు బొబ్బిలి వెంకట్రావు, కిలో గోపి, గ్రామ పెద్దలు, మహిళలు, యువతులు, యువకులు, జీకే వీధి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వార్డులో పార్క్ లను అభివృద్ధి కై కార్యచరణ

**హార్టికల్చర్ ఏ డి హెచ్ గారితో వార్డులో పరిశీలించిన రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాథం**





**కూర్మాన పాలెం :పెన్ పవర్, అక్టోబర్ 23**
గాజువాక నియోజకవర్గం 87వ వార్డ్ పరిధిలో అభివృద్ధికి నోచుకోని కొన్ని పార్కులను హార్టికల్చర్ ఏ డి హెచ్ తో పరిశీలించిన రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాధం . ఈ సందర్బంగా ముఖ్య అతిదులు మాట్లాడుతూ మా నిర్వశితుల కాలనీలు ఏర్పడి సుమారు 35 సంవత్సరాల పైబడిందని నేటికీ మాకు పార్కులకు కేటాయించిన స్థలంలో అభివృద్ధి చెందక చుట్టుపక్కన ఉన్న ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఈ పార్కుల్లో పిల్లల ఆటల పరికరాలు, వృద్ధులు పెద్దలు వ్యాయామం చేసుకునేందుకు పరికరాలు, మరియు వాకింగ్ ట్రాక్ నిర్మాణం కొరకు జీవీఎంసీ నిధులు మంజూరు చేయించి పనులు పూర్తయ్యే విధంగా కృషి చేయాలని కోరారు. తక్షణమే ఏ డి హెచ్ గారు సంబంధిత అధికారులకు ఈ పార్కులకు ఎస్టిమేషన్ వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ రాజన్ రాజు, విశ్వేశ్వరరావు,సన్యాసిరాజు, బి వి ఆర్ రాజు, ఎస్ రామరాజు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విశాఖపట్నం డిస్ట్రిక్ట్ వెటరన్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ -2025 పోస్టర్ ఆవిష్కరణ




**మురళీ నగర్, పెన్ పవర్ అక్టోబర్ 23,:** ఈ నెల 26, ఆదివారం నాడు పోలీస్ బేరక్స్ గ్రౌండ్స్ లో విశాఖపట్నం డిస్ట్రిక్ట్ వెటరన్ అథ్లెటికక్స్ ఛాంపియన్షిప్ –2025" పోటీలు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో మురళీనగర్ వావ్ కార్యాలయం లో గురువారం రోజు వెటరన్ అథ్లెటిక్స్ అసోసిషన్ ఆఫ్ విశాఖపట్నం (వి ఏ ఏ వి ) ప్రధన నిర్వాహకులు అధ్యక్షుల డా. మంగా వరప్రసాద్, కార్యదర్శి ఎల్. వి.సుధాకర్ , కోశాధికారి ఎం. రామారావు, పీఆర్ఓ వంశీ చింతలపాటి పాల్గొని 'గోడపత్రిక' లను ఆవిష్కరించారు. వెటరన్ అథ్లెటిక్స్ అసోసిషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ డా. కమల్ బయిద్ సౌజన్యంతో జరిగే ఈ పోటీలలో భాగంగా 5 కి.మీ. వాకింగ్ ,100, 200, 400, 800,1500,5000 మీటర్ల పరుగు పందెం, ట్రిపుల్ జంప్ ,లాంగ్ జంప్, షాట్ పుట్, డిస్క్ త్రో, జావెలిన్ త్రో, హేమర్ త్రో తదితర పోటీలను నిర్వహించనున్నారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల తో బాటుగా ఔత్సాహిక క్రీడాకారులెవరైనా
30 సం. వయసు దాటిన వారు అర్హులు కాబట్టి స్త్రీ , పురుషుల కు వేరు వేరుగా పోటీలను నిర్వహించి గెలుపొందిన విజేతలకు స్వర్ణ , కాంస్య, రజత పతకాలను, ప్రశంసా పత్రాలను అందించి గౌరవిస్తారు. అలాగే ప్రధమ, ద్వితీయ స్థానాలలో గెలుపొందిన క్రీడాకారులను డిసెంబర్ 13, 14 తేదీలలో గుంటూరులో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేస్తారు.ఆసక్తి గల క్రీడాకారులు ఈనెల 25వ తేదీ మధ్యాహ్నంలో గా తమ పేర్లు ను నమోదు చేసుకోవాలని, మరియు 26 వ తేదీ నాటి ఉదయం 6గం.లకే పోలీస్ బేరక్స్ గ్రౌండ్ కి చేరుకోవాలని నిర్వాకులు కోరారు. క్రీడాకారులందరి కీ మంచి నీరు, అల్పాహారం, భోజనాలు ఏర్పాట్లను చేస్తున్నామని తెలియజేశారు.ఇంకా ఏమైనా వివరములు తెలుసుకునే కొరకు ఈ క్రింద ఉన్న 9701347311, 83091 57522 ఫోన్ నెంబర్స్ ను సంప్రదించ వలసినదిగా నిర్వాహకులు కోరడమైనది.

# సర్దార్ పటేల్ 150వ జయంతి వేడుకల ఆరంభానికి నాంది

**"సమైక్యత నడక" గోడపత్రిక ఆవిష్కరించిన ఎంపీ భరత్**




**విశాఖ దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 23 :**సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలను దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహిం చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసింది. యువజన వ్యవహారాలు మరి యు క్రీడల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలోని మై భారత్ సంస్థ ఈ వేడుకల నిర్వహణ బాధ్యత లు చేపట్టింది.ఈ సందర్భంలో సమైక్యత నడక కు సంబంధించిన గోడపత్రికను విశాఖపట్నం లోక్‌సభ సభ్యులు మాతుకుమిల్లి భరత్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శకాలను మై భారత్ డిప్యూటీ డైరెక్టర్ గొర్లె మహేశ్వరరావు ఎంపీకి వివరణాత్మకంగా వివరించారు.
గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో ఎస్.కోట ఎమ్మెల్యే, ఎన్ఎస్ఎస్ రాష్ట్రపతి అవార్డు గ్రహీత రెడ్డి లీలా ప్రసాద్, యువజన సంఘాల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.దేశ సమైక్యతకు ప్రతీకగా నిలిచిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా నిర్వహించే "సమైక్యత నడక" కార్యక్రమం ద్వారా యువ తలో జాతీయ ఏకతాభావాన్ని బలోపేతం చేయాలని ఎం.పీ.భరత్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# గాజువాక సమగ్రాభివృద్ధి , మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి - ఎం.ఎల్. ఏ పల్లా



**గాజువాక : పెన్ పవర్, అక్టోబర్ 23** కోట్లాది రూపాయల నిధులతో గాజువాక నియోజక వర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నామని గాజువాక నియోజక వర్గ శాసన సభ్యులు పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేసారు. 8 కోట్ల రూపాయల నిధులతో జీవీఎంసీ 72 ,76 వార్డుల మౌళిక సౌకర్యాలు, జగ్గుసెంటర్ కూడలి నుంచి వై జంక్షన్ వరకు రోడ్డు విస్తరణ ,డ్రైనేజీ పనులకు ఎం.ఎల్ ఏ పల్లా శ్రీనివాసరావు ఎం ఎల్ సి చిరంజీవి రావు , విశాజ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు , 72, 76 వార్డుల కార్పొరేటర్ లు ఏ.జె. స్టాలిన్ ,గంధం శ్రీనివాస రావు లతో కలిసి శంకుస్థాపన చేసారు .అనంతరం పల్లా శ్రీనివాసరావు,మాట్లాడుతూ కోట్లాది రూపాయల జీవీఎంసీ నిధులతో గాజువాక నియోజక వర్గ వర్గాన్ని అభివృద్ధి చేస్తున్నామని అన్నారు . గాజువాక నియోజక వర్గాన్ని సుందరంగా తీర్చి దిద్దామని అన్నారు . మౌళిక సదుపాయాల కల్పన కోసం కృషిచేస్తున్నామని అన్నారు . శ్రీనగర్ లో 50 లక్షల రూపాయలు, నా యూ డో రు వీధి కి 40 లక్షల రూపాయల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమం లో ఎస్ ఈ గోవింద రావు ,ఈ ఈ రాయల్ బాబు , డిప్యూటీ ఈ ఈ ఎం.ఆర్ ఎస్ అప్పారావు , 71 వ వార్డు కార్పొరేటర్ రాజాన రామారావు , టి.డి.పి ,బి.జెపి ,జనసేన ,సిపిఐ నాయకులు ఏ.లక్ష్మణ్ రావు , కరణం రెడ్డి నర్సింగరావు , కరణం కనకారావు , జి.ఆనంద్ , ఏ. విష్ణు మూర్తి , ప్రసాదుల శ్రీనివాస్ , స్థానిక నాయకులు సిరసపల్లి బాబు రావు పాల్గొన్నారు.

# తల్లి మరణంతో మనస్థాపం

- తల్లి పాస్ ఫోటో చేతిలో పట్టుకొని కొడుకు ఆత్మహత్య
- దారకొండలో విషాదం



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,అక్టోబర్ 23:** అల్లూరి జిల్లా జీకే వీధి మండలం దారకొండ గ్రామానికి చెందిన కాలంకున్నత్ సునీల్ కుమారుడు నిఖిల్ (17) విశాఖపట్నం తన ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొని మరణించడంతో దారకొండలో విషాదఛాయలు అలుముకున్నాయి.సునీల్ విశాఖపట్నం బంగారం షాపులో చెఫ్ గా పనిచేస్తున్నాడు.భార్య పిల్లలతో విశాఖపట్నం లోనే ఉంటున్నాడు.కుమార్తె గీతంలో నర్స్ గా పనిచేస్తుంది.కుమారుడు మధురవాడలో పాలిటెక్నిక్ రెండొవ సంవత్సరం చదువుతున్నాడు.తన భార్య మే నెలలో గుండెనొప్పితో హఠాన్మరణం చెందడంతో కొడుకు మనస్థాపనికి గురయ్యాడు.తల్లి బ్రతికి ఉన్నప్పుడు నిఖిల్ దాచుకున్న డబ్బులతో చీర కొని ఇచ్చాడు.తల్లి మరణం తర్వాత చీరను భద్రంగా దాచుకున్నాడు.తల్లి పాస్ ఫోటో ఎప్పుడూ తనవద్దనే ఉండేది.తల్లి మరణంతో నిఖిల్ ఎవరితో పెద్దగా కలిసేవాడు కాదు.తల్లీ కొడుకులు క్షణం విడిచి ఉండేవారు కాదు.తల్లి మరణం, ఆమె జ్ఞాపకాలు నిఖిల్ మరచిపోలేక పోయాడు.తల్లిమీద బెంగతో కోలుకోలేక పోయాడు.తండ్రి డ్యూటీకి వెళ్లిన సమయంలో కప్ బోర్డు డోర్ కర్టున్ రాడ్ కి తన తల్లికి కొన్న చీరతో ఉరేసుకున్నాడు.ఆ సమయంలో తన తల్లి ఫోటో తన చేతిలో పట్టుకొని చనిపోయాడు.తల్లిని మరచిపోలేక తనువు చాలించిన విగత జీవిగా ఉన్న నిఖిల్ ని చూసి కుటుంబ సభ్యులతో పాటు అందరూ భావోద్వేగానికి గురయ్యారు.విశాఖపట్నం లో పోస్టుమార్టమ్ అనంతరం కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. నిఖిల్ మరణ వార్తతో దారకొండలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# పిల్లల ఆధార్ అప్‌డేట్ సులభతరం



**పద్మనాభంలో స్పెషల్ క్యాంప్ ప్రారంభం**

**పద్మనాభం,పెన్ పవర్, అక్టోబర్ 23 :** ప్రజలకు ఆధార్ సేవలను మరింత సులభతరం చేయాలనే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా ఆధార్ స్పెషల్ క్యాంపులు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో పద్మనాభం మండలంలోని స్ప్రింగ్ ఫీల్డ్ స్కూల్‌లో గురువారం ప్రత్యేక క్యాంపు ప్రారంభమైంది.ఈ క్యాంపులో పిల్లల బయోమెట్రిక్ అప్‌డేట్ సేవలను పూర్తిగా ఉచితంగా అందిస్తున్నారు. ఉదయం ప్రారంభమైన ఈ కార్యక్రమాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే. రూపేష్ సందర్శించి, అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడి సేవల అమలు విధానం, ప్రజలకు అందిస్తున్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు.
ప్రజలు ఆధార్ వివరాల్లో మార్పులు, సవరణలు, పిల్లల ఫోటోలు మరియు ఫింగర్ ప్రింట్ల అప్‌డేట్ కోసం పెద్ద సంఖ్యలో క్యాంపును సందర్శించారు.క్యాంపు నిర్వాహకులు మాట్లాడుతూ, మండలంలోని ప్రతి పాఠశాలలో దశలవారీగా ఇలాంటి ఆధార్ అప్‌డేట్ క్యాంపులు నిర్వహిస్తాం. ప్రతి విద్యార్థి వివరాలు తాజాగా నమోదు కావాలని మా లక్ష్యం అని తెలిపారు.

# విద్యుత్తు హెచ్చుతగ్గుల నివారణకు జీకే వీధిలో కొత్త ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుకు చర్యలు

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, అక్టోబర్ 23:**అల్లూరి సీతారామరాజు జిల్లా జీకే వీధిలో విద్యుత్తు సరఫరాలోని హెచ్చుతగ్గులను నివారించేందుకు కొత్త ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు కోసం ప్రతిపాదనలు పంపినట్లు ఏపీఈపీడీసీఎల్ చింతపల్లి ఏఈ ప్రభాకర్ తెలిపారు. మండల కేంద్రంలో హైవోల్టేజీ కారణంగా గృహోపకరణాలు దగ్ధం అవుతున్న విషయంలో గురువారం జీకే వీధిలోని విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ పరిశీలన చేశారు. అనంతరం వాడమామిడిలోని గ్రామాన్ని సందర్శించి విద్యుత్ సమస్యలపై స్థానికులతో చర్చించారు. జీకే వీధిలో కొత్త ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు కోసం చర్యలు తీసుకుంటున్నట్లు, ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుకు సరైన స్థలం పరిశీలణ కొనసాగుతుందని వెల్లడించారు.



# గాలికొండ,ఏ.ధారకొండ పంచాయితీలకు వైసీపీ నూతన కమిటీల ఎన్నిక



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,అక్టోబర్ 23:** గూడెం కొత్త వీధి మండల వైసీపీ అధ్యక్షుడు కంకిపాటి గిరి ప్రసాద్ ఆధ్వర్యంలో గాలికొండ సర్పంచ్ కాకూరు బుజ్జి బాబు నేతృత్వంలో గురువారం ఉదయం 11 గంటలకు గాలికొండ మరియు అమ్మ వారి ధారకొండ పంచాయితీలకు సంయుక్తంగా సప్పర్ల గ్రామంలో ఎంపీపీ బోయిన కుమారి సమక్షంలో నూతన పంచాయితీ కమిటీల ఎన్నికలు నిర్వహించబడ్డాయి.వైస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు, అల్లూరి సీతారామ రాజు జిల్లా వైసీపీ అధ్యక్షులు, పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు సూచనల మేరకు ఈ కార్యక్రమం జరిగింది. గాలికొండ పంచాయితీ పార్టీ అధ్యక్షుడిగా కొర్ర సుబ్బారావు, ప్రధాన కార్యదర్శిగా లకే గిరిబాబు,అమ్మవారి ధారకొండ పంచాయితీ అధ్యక్షుడిగా వంతల సుబ్బారావు,ప్రధాన కార్యదర్శిగా ముర్ల వెంకట్ రావు,గాలికొండ యువత అధ్యక్షుడిగా జర్తా సంతోష్,రైతు విభాగ అధ్యక్షుడిగా కాకూరి ఈశ్వర రావు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కంకిపాటి గిరి ప్రసాద్, జీకే వీధి ఎంపీపీ బోయిన కుమారి మాట్లాడుతూ, ప్రతి వైసీపీ కార్యకర్త సైనికుడిలా పనిచేసి 2029 ఎన్నికల్లో పార్టీ విజయానికి దోహదపడాలని,ఏ సమస్య ఉన్నా తక్షణమే తెలియజేయాలని,అవసరమైతే ఎంపీ ఎమ్మెల్యేల సహాయంతో పరిష్కారం చేయటానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా, కూటమి ప్రభుత్వం ఇచ్చిన మోసపూరిత హామీలు నేటికీ అమలులో లేవని, వాటిపై నిరంతర పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా జీకే వీధి మండల ఉపాధ్యక్షులు వంతల అరుణ్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శులు వంతల చంటి బాబు, పాంగి చందర్ రావు, ఎస్టీ సెల్ అధ్యక్షులు కంకిపాటి నారాయణ,ఆర్టిఐ విభాగ అధ్యక్షులు సోబోయి రాముర్తి, నాయకులు కొర్ర రాంబాబు, బోయిన వెంకట్, మరియు పంచాయితీ పరిధిలోని అనేక గ్రామాల నాయకులు పాల్గొన్నారు.నూతన కమిటీల ఏర్పాటు అనంతరం, ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా "కోటి సంతకాల సేకరణ" కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు.

# పాడేరులో మద్యం దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేసిన టిడిపి నేతలు.



**డప్పోడి.వెంకటరమణ( బుజ్జి) తెలుగుదేశం నాయకులు**

**పాడేరు,పెన్ పవర్,అక్టోబర్ 23:** దుకాణాల్లో క్యూ ఆర్ కోడ్ తో మద్యం అమ్ముతున్నారా? లేదా? అన్న విషయంపై పాడేరులో టిడిపి నేతలు గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.
కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ పాడేరు నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ శాసనసభ్యులు గిడ్డి.ఈశ్వరి ఆదేశాల మేరకు ఆ పార్టీ నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు, పాడేరు పిఏసిఎస్ చైర్మన్ డప్పోడి.వెంకటరమణ (బుజ్జి) ఆధ్వర్యంలో మద్యం దుకాణ షాపుల్లో తనిఖీలు నిర్వహించారు. క్యూ ఆర్ కోడ్ స్కానింగ్ చేసిన తరువాతే మద్యం బాటిల్ అమ్మాలని బుజ్జి సూచించారు. అక్కడున్నవారికి ఈ విషయంపై కల్పించారు. మద్యం సేవించేవారు ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఒకరికి మూడు బాటలకు మించి అమ్మరాదని చెప్పారు. మద్యం దుకాణదారులు నాసిరకం మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా.ఈ నెల 28 తేదీన వైఎస్ఆర్ సీపీ ప్రజా ఉద్యమం విజయవంతం చెయ్యాలి..





## వైఎస్ ర్ సీపీ ప్రజా ఉద్యమం పోస్టర్ ఆవిష్కరణ.

**పాడేరు,పెన్ పవర్,అక్టోబర్23:**క్యాంప్ కార్యాలయంలో పోస్టర్ ఆవిష్కరించిన పాడేరు శాసన సభ్యులు అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు .. అరకు శాసన సభ్యులు రేగం మత్యలింగం .. మాజీ శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి .. మాజీ శాసన సభ్యులు చెట్టి పాల్గుణ మరియు ముఖ్య నాయకులు..

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు ఈరోజు పాడేరు జిల్లా కేంద్రంలో ఈ నెల అక్టోబర్ 28 తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజక వర్గాల కేంద్రాల్లో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం ర్యాలీలు చేపట్టి వినతిపత్రం అందజేయనున్నారు.

ఈ కార్యక్రమానికి ఉద్దేశించి శాసన సభ్యులు వైసీపీ అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు గారు మాట్లాడుతూ గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో జగన్మోహన్ రెడ్డి గరాష్ట్ర వ్యాప్తంగా 17 మెడికల్ కాలేజీలు నిర్మిస్తే అందులో బాగంగా అల్లూరి జిల్లా గిరిజన ప్రాంతంలో ఎన్నో ఏళ్లుగా వైద్యం పట్ల నోచుకొని అభివృధి మెరుగైన వైద్యం కోసం ప్రాణాలతో పోరాడి విశాఖపట్నం కేజీహెచ్ హాస్పిటల్లో తరలివెళ్తు మార్గ మధ్యలో ఎన్నో ప్రాణాలు కోల్పోతున్నారు. అలాంటి తరుణంలో పాడేరులో ఒక మెడికల్ కాలేజీ నిర్మించాలని 500 కోట్ల తో మెడికల్ కాలేజ్ నిర్మాణం చేసి అలాంటి దేవాలయాలు లాంటి మెడికల్ కాలేజీలు ప్రైవేట్ సంస్థలకు అప్పగిస్తే పెద్ద ఉద్యమం చేసి ప్రభుత్వం మెడలు వంచి సాధించుకుంటాం అని అన్నారు,

కావున మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈ నెల అక్టోబర్ 28 తేదీన ప్రతి నియోజకవర్గాల కేంద్రంల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులందరూ ప్రజలతో కలిసి ప్రజా ఉద్యమానికి తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు కురూస పార్వతమ్మ. పాడేరు మండల పార్టీ అధ్యక్షులు సీధరి రాంబాబు,జీకే వీధి జెడ్పిటిసి కిముడు శివరత్నం. అరకు జడ్పీటీసీ చెట్టి అన్నా రోషిణి, డుంబ్రిగూడ మండల పార్టీ అధ్యక్షులు పాంగి పరుశురాం, రాష్ట్ర ప్రచార విభాగ కార్యదర్శి కూతంగి సూరిబాబు,జిల్లా ప్రధాన కార్యదర్శి సీధరి మంగ్లన్న దొరా, జిల్లా అధికార ప్రతినిధి కూడా సురేష్ కుమార్, రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు రేగం చాణక్య, మాజీ ఎస్టీ అధ్యక్షుడు కమ్మిడి అశోక్,సర్పంచులు వంతాల రాంబాబు, వనుగు బసవన్న దొరా, గొల్లోరి నీలకంతం, ఎంపీటీసీ దూసురు సన్యాసి రావు, మండల యువజన విభాగం అధ్యక్షుడు గల్లెలి లింగమూర్తి, మాజీ సర్పంచ్ లు మినుముల కన్నపాత్రుడు, పాంగి నాగరాజు, సీనియర్ నాయకులు మోద బాబూరావు, ముదిలి సత్యనారాయణ,కూడ సుబ్రమణ్యం, డి.పి రాంబాబు, వంతాల నరేష్, నాయకులు కోడా సుశీల,పాల్గొన్నారు.

# పెట్రోల్ బంక్ కార్మికుల సమస్యలపై నిర్లక్ష్యం సరికాదు - అమర్

- ఏఐటీయూసీ జిల్లా కో.కన్వీనర్



**పాడేరు,పెన్ పవర్,అక్టోబర్ 23:**అల్లూరి సీతారామరాజు జిల్లాలో పెట్రోల్ బంకులలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం చేయటం సరి కాదని యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ అమర్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన జి.మాడుగుల పెట్రోల్ బంక్ కార్మికులను కలిసి సమస్యలపై చర్చించి మాట్లాడటం జరిగింది.ఈ తరుణం లో ఆయన మీడియా మిత్రులతో మాట్లాడుతూ ఐటిడిఏ మరియు జిసిసి బంకులలో ఏళ్ళ తరబడి పనిచేస్తున్న కార్మికులు యొక్క జీతాలు పెంచటం లేదని, కాంటాక్ట్ కార్మికులకు జీతాలు పెంపుదలతో కూడిన జీవో ను అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనం కార్మికులకు అందజేయాలని అన్నారు. అత్యంత దారుణంగా ఐటీడీఏ బంకులలో పనిచేస్తున్న కార్మికులు 12 గంటల పాటు విధులు నిర్వహిస్తున్నారని, కార్మికుల శ్రమను పెద్ద ఎత్తున దోచుకుంటున్నారని అన్నారు. సరిపడా కార్మికులు లేకపోవటం తో అదనపు పనిదినాలుగా విధులు నిర్వహిస్తున్నారని అన్నారు.కావున సరిపడ కార్మికులను బంక్ లలో నియమించాలని ఐటీడీఏ అధికారులను కోరినప్పటికీ పెడచౌను పెట్టడమే తప్ప కార్మికుల సమస్యలు వారి బాధలను అర్థం చేసుకునే పరిస్థితి లేదని మండిపడ్డారు. జిసిసి మరియు ఐటీడీఏ బంకులలో పనిచేస్తున్న కార్మికులకు నేటికీ ఉద్యోగ గుర్తింపు కార్డులు మంజూరు చేయలేదని, వారు సంవత్సరాల తరబడి బంకులలో పనిచేస్తున్నప్పటికీ నేటికీ కూడా పీ.ఎఫ్.ఖాతాలు తెరిపించలేదని మరియు ఈ.ఎస్.ఐ కార్డులు మంజూరు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాలతో కూడిన సెలవు దినాలు మంజూరు చేయకుండా వీరిని కట్టు బానిసలుగా వినియోగించుకుంటున్నారని విమర్శించారు. ఈ విధానాలపై జి.సి.సి. మరియు ఐటిడిఏ బంక్ నిర్వాహకులపై మండిపడ్డారు. తక్షణమే కాంట్రాక్ట్ కార్మికులకు ఇవ్వవల్సిన జీతాలు వీరికి కూడా అందించాలని అలానే వేతనాలతో కూడిన సెలవు దినాలు అమలు చేయాలని, తక్షణమే పి.ఎఫ్. మరియు ఈ.ఎస్.ఐ కార్డులు మంజూరు చేసి కార్మికులను ఆదుకోవాలని అన్నారు. బంకులలో సరిపడా కార్మికులను నియమించి ఐటిడిఏ బంకులలో 8 గంటల పని దినాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ గారికి స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేసినప్పటికీ ఆ ఫిర్యాదులు పక్కకు పోయాయి తప్ప పరిష్కార దిశగా అధికారులు ఆలోచనాచేయలేదని అన్నారు. ప్రైవేట్ యాజమాన్యాలు కార్మికుల శ్రమను దోచుకున్నయంటే అర్థం ఉంది కానీ ప్రభుత్వమే నిర్వహిస్తున్న బంకులలో కార్మికుల శ్రమను దోచుకోవడం అత్యంత దారుణమని ఆయన విమర్శించారు. అలానే జి.సి.సి బంక్ లలో పనిచేస్తున్న కార్మికులు శ్రీ మాంబ మాన్ పవర్ ఏజెన్సీ ఆధ్వర్యం లో 3%తీన% పార్టీ ఉద్యోగులుగా ఉన్నారని,ఆ 3ర్డ్ పార్టీ మ్యాన్ పవర్ ఏజెన్సీ వారు కూడా పి.ఎఫ్. ఖాతాలు తెరిపించకుండా కార్మికులకు నష్టం చేశారని అన్నారు.కావున తక్షణమే ఆ యొక్క మ్యాన్ పవర్ ఏజెన్సీని రద్దుచేసి జి.సి.సి.కాంట్రాక్ట్ ఉద్యోగులుగా వారిని గుర్తించాలని డిమాండ్ చేశారు.

నేటికైనా కార్మికుల సమస్యల పరిష్కారానికి ఆలోచన చేయకపోతే భవిష్యత్తులో అల్లూరి సీతారామరాజు జిల్లా పెట్రోల్ బంక్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ) అనుబంధం ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ కార్మికుల సమస్యల పరిష్కార దిశగా ఉద్యమాల నిర్వహించబోతున్నామని ఆయన తెలియజేశారు. ఈ సమావేశం లో యూనియన్ అధ్యక్షులు శివ శంకర్,ఉపాధ్యక్షులు మత్స్య రాజు,యూనియన్ నాయకులు నాగేశ్వరరావు,మాధవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరు మూడు అలవాట్లు కలిగి ఉండాలని,

### మానసిక ఉత్సాహం, నేర్చుకోగలిగే తత్వం ఉంటే నిత్యయవ్వనులే

### ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీపూజ





**పాడేరు,పెన్ పవర్,అక్టోబర్ 23:**ప్రతి వ్యక్తికి మూడు అలవాట్లు తప్పనిసరిగా ఉండాలని గురువారం స్థానిక డిగ్రీ కళాశాల ఆవరణలో జిల్లా యువజన సర్వీసుల శాఖ ఏర్పాటు చేసిన యువజనోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి హాజరైన వివేకానంద చిత్ర పఠనికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

మెదడుకు పదును పెట్టడానికి, ?శరీరం ఆరోగ్యంగా ఉండడానికి శారీరక కలవాట్లు ఆటలు, నడక, నృత్యం తప్పనిసరిగా ఉండాలన్నారు. తద్వారా ?ఏదైనా కొత్తగా నేర్చుకోవడానికి, నిత్యం చురుకుగా ఉండగలమన్నారు. విద్యార్థులు తమ భవిష్యత్ పై దృష్టి సారించాలన్నారు. బాగా చదువుకొని ఉద్యోగంలో లేదా వ్యాపారంలో స్థిరపడకపోతే ప్రయోజనం ఉండదని హెచ్చరించారు. సోమరితనం అనేది వయస్సుతో సంబంధం లేదని, అది మనసుకు సంబంధించినదన్నారు. ఏదైనా కొత్తగా నేర్చుకోవాలనే ఉత్సాహం లేకుండా ఉంటే, వారి వల్ల కుటుంబానికి, దేశానికి ప్రయోజనం ఉండదన్నారు.

శారీరక వయస్సు కంటే మానసిక వయస్సు ముఖ్యమని, మానసిక ఉత్సాహం, నేర్చుకోగలిగే తత్వం ఉంటే నిత్యం యువకులుగా ఉండవచ్చని పరిశోధనలు చెబుతున్నాయన్నారు. విద్యార్థులు ఎప్పుడు ఉత్సాహంగా ఉండాలని, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనాలని, భవిష్యత్తులో భావి పౌరులుగా ఎదిగిన తర్వాత కూడా నిత్యం తమ హాబీలకు సమయాన్ని కేటాయించాలాన్నారు.

ఈ యువజనోత్సవ కార్యక్రమంలో సహాయ. కలెక్టర్ సాహిత్, జిల్లా యూత్ వెల్ఫేర్ ఆఫీసర్ కవిత వివిధ శాఖల అధికారులు వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు.

# జగన్ తెచ్చిన 17 మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరచడం చారిత్రాత్మక తప్పిదం

### వైయస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షులు కె.కె. రాజు



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 23 :**ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయాలని కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చరిత్రలో చెరగని మచ్చగా నిలుస్తుందని వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు కె.కె. రాజు అన్నారు.

వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన "ప్రజా ఉద్యమం" పోస్టర్‌ను విశాఖ పట్నం జిల్లా పార్టీ కార్యాలయంలో కె.కె. రాజు గారు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1923 నుండి 2023 వరకు వందేళ్లలో ఒక్క మెడికల్ కాలేజీ కూడా రాష్ట్రంలో ప్రారంభం కాలేదు. కానీ వై.యస్. జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ఆంధ్రప్రదేశ్‌కు తీసుకురావడం చరిత్రాత్మక ఘట్టం. పాడేరు వంటి దూరప్రాంత గిరిజన ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు అందేలా ఆధునిక మెడికల్ కాలేజీలు, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు ఏర్పాటు చేశారు" అని అన్నారు.అయితే, ఆ ప్రాజెక్టులు పూర్తయితే జగన్ కి ప్రజాదరణ పెరుగుతుందని భయపడి, స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం ఈ కూటమి ప్రభుత్వం ప్రభుత్వ ఆస్తులను బినామీలకు అప్పగించే దిశగా ముందుకెళ్తోందని ఆయన విమర్శించారు.ప్రజా ప్రయోజనాలను పక్కనబెట్టి, వైద్య విద్యను లాభదాయక వ్యాపారంగా మార్చే ప్రయత్నం జరుగుతోంది. ప్రజలందరూ ఈ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిం చాలి, అని కె.కె. రాజు పిలుపునిచ్చారు.ఈ నేపథ్యంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ఉద్యమాలు కొనసాగుతున్నాయని, కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి విస్తృత ప్రజా మద్దతు లభిస్తున్న దని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు బాలరాజు, ఎమ్మెల్సీ పండుల రవీంద్రబాబు, సమన్వయకర్త మొల్లి అప్పారావు, మాజీ ఎమ్మెల్యేలు తైనాల విజయకుమార్, తిప్పల గురుమూర్తి రెడ్డి, ఎస్.ఎ.సి సభ్యులు గొలగాని హరి వెంకట కుమారి, జియ్యాని శ్రీధర్, బాణాల శ్రీనివాసరావు, రొంగలి జగ్గన్నాధం, డాక్టర్ సిఎం.ఎ. జహీర్ అహ్మద్, పిన్నమరాజు సతీష్ వర్మ, రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధి, రాష్ట్ర అనుబంధ విభాగం అధ్యక్షులు పేర్ల విజయ్ చంద్ర, మహిళా నాయకులు పెడాడ రమణి కుమారి, సనపల రవీంద్ర భరత్, బర్కత్ అలీ, సేనాపతి అప్పారావు, కార్పొరేట ర్లు కటారి అనిల్ కుమార్, అక్కరమాని పద్మ, రాము నాయుడు, సాది పద్మారెడ్డి, చెన్న జానకిరామ్, పి.వి. సురేష్, మహమ్మద్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ విధానంలో సమాచార సేకరణపై అధికారులకు దిశానిర్దేశం

- జి.కె. వీధి మండలంలో ముందు పరీక్షకు సన్నాహాలు
- జిల్లా రెవెన్యూ అధికారి కె. పద్మాలత.




**పాడేరు,పెన్ పవర్, అక్టోబర్ 23:** 2027లో నిర్వహించనున్న జనాభా జనగణన ప్రక్రియలో భాగంగా, అల్లూరి సీతారామరాజు జిల్లా, జి.కె. వీధి మండలం పరిధిలోని 6 పంచాయితీల పరిధిలో ఉన్న 18 గ్రామాలలో నిర్వహించనున్న ప్రీ-టెస్ట్ ట్రైనింగ్ కార్యక్రమానికి సంబంధించి గురువారం జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నందు జరిగింది.

జిల్లా రెవెన్యూ అధికారి కె. పద్మలత గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ శిక్షణలోరాష్ట్ర జనాభా లెక్కల విభాగం సమన్వయకర్త ప్రసన్న కుమార్ నేతృత్వంలోని ముగ్గురు సభ్యుల బృందం పాల్గొంది.

ప్రక్రియ మొత్తం డిజిటల్ పద్ధతిలో రెండు దశల్లో జరుగుతుందని, మొబైల్ అప్లికేషన్ ద్వారా సమాచారం సేకరించబడుతుందని రాష్ట్ర బృందం వివరించింది. సేకరించిన సమాచారం అంతా సెన్సస్ మేనేజ్‌మెంట్ అండ్ మానిటరింగ్ సిస్టం నందు నిక్షిప్తం అవుతుంది. ప్రతి 200 నుండి 250 గృహాలకు / లేదా 800 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్ ఆధ్వర్యంలో జనగణన జరుగుతుంది.?మండల రెవెన్యూ అధికారి ఛార్జ్ ఆఫీసర్‌గా కీలక పాత్ర పోషిస్తారన్నారు. ప్రిన్సిపాల్ సెన్సెస్ ఆఫీసర్ నోడల్ అధికారిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ఈ ప్రక్రియ రాష్ట్రంలో మొదలవుతుంది. ప్రజలు ముందుగా స్వీయ-గణన ద్వారా కూడా తమ సమాచారాన్ని పొందుపర్చుకునే అవకాశం కల్పించబడుతుందన్నారు.?సహజ సరిహద్దులను ప్రామాణికంగా తీసుకుని బ్లాక్స్ ఏర్పాటు చేసి గణన చేపడతామని అధికారులు తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఇంచార్జ్ ఆర్.డి.ఓ. ఎస్.వి.ఎస్ లోకేశ్వరరావు, కలెక్టరేట్ పరిపాలనా అధికారి కె. ప్రసాద్, కలెక్టరేట్ సూపర్‌డెంట్‌లు, జి.కె. వీధి, పాడేరు మండల రెవెన్యూ అధికారులు, సచివాలయ డిజిటల్ అసిస్టెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.

# రేపు 24.10.25 న జరగ తలపెట్టిన కలెక్టరేట్ ముట్టడికి ఎటువంటి అనుమతి లేదు -ఎస్పీ శ్రీ అమిత్ బర్దర్ హెచ్చరిక.



**పాడేరు,పెన్ పవర్,అక్టోబర్ 23:**అల్లూరి సీతారామరాజు జిల్లాలో రేపు 24.10.2025 న జరగతలపెట్టిన 'కలెక్టరేట్ ముట్టడి' కార్యక్రమానికి పోలీస్ శాఖనుండి ఎటువంటి అనుమతి ఇవ్వలేదని జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్పీ) శ్రీ అమిత్ బర్దర్, %స్రూా% స్పష్టం చేశారు.

"రేపు జిల్లా కలెక్టరేట్ పరిసరాలలో ప్రతిపాదించబడిన 'ముట్టడి' కార్యక్రమాన్ని ఏ విధంగానూ అనుమతించబడదు. హైడ్రో పవర్ ప్రాజెక్ట్ వ్యతిరేక పోరాట కమిటీ చేత ఈ కార్యక్రమానికి పిలుపు ఇవ్వబడింది. ఇది చట్టబద్ధమైనది కాదు మరియు ప్రభుత్వ కార్యాలయాల పనితీరు, ప్రజా శాంతి భద్రతలకు భంగం కలిగించే సాధ్యత ఉంది," అని ఎస్పీ శ్రీ అమిత్ బర్దర్ తెలిపారు.

కలెక్టరేట్ వంటి ముఖ్యమైన ప్రభుత్వ కార్యాలయం వద్ద శాంతి భద్రతలు కాపాడబడతాయని, ప్రజల సాధారణ కార్యకలాపాలు భగ్గుమనకుండా చూసుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు పోలీస్ శాఖ తీసుకుంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ నిషేధాన్ని అమలు పరచడానికి కఠినమైన పోలీసు బలగాలు మోహరించబడతాయి.

ప్రతిపాదిత హైడ్రో పవర్ ప్రాజెక్టు పరిస్థితులను వివరంగా అధ్యయనం చేయడానికి ఒక సాంకేతిక బృందం త్వరలో జిల్లాలో పర్యటించబోతుంది అని జిల్లా కలెక్టర్ తెలిపారు. చట్టవిరుద్ధమైన నిరసనలకు దిగకుండా, ఈ అధికారిక ప్రక్రియలో పాల్గొనమని ప్రతిపక్ష సంఘం సభ్యులను అభ్యర్థించారు.

చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోనివ్వడం ఏ మాత్రం అనుమతించబడదని, శాంతిభద్రతలను భంగించే లేదా ప్రజా స్థలాల్లో అశాంతి సృష్టించే ఎవరైనా వ్యక్తులు లేదా సంస్థలపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని ఎస్పీ శ్రఅమిత్ బర్దర్ హెచ్చరించారు...

# గో అక్రమ రవాణాను నియంత్రించాలి

- బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు



**పాడేరు,పెన్ పవర్,అక్టోబర్ 23 :**అల్లూరి జిల్లా నుంచి ఇతర ప్రాంతాలకు అక్రమంగా తరలిస్తున్న గో అక్రమ రవాణాను సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని బీజేవైఎం అరకు పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు కోరారు,అనంతరం అయన మాట్లాడుతూ అల్లూరి జిల్లా లోని పాడేరు, హుకుంపేట, డుంబ్రి గూడ తదితర మండలాల నుంచి గోవులను అక్రమంగా కబేలాలకు తరలిస్తున్న సంబంధిత శాఖ వున్నత అధికారులు నిమ్మకు నీరేత్తినట్లు వ్యవహరించడం సరికాదు అన్నారు, ఇటీవల డుంబ్రిగూడ మండలం కొర్రయి గ్రామం లో సుమారు 130 గోవుల అక్రమ రవాణాను పాడేరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి తిరుమని శ్రీ పూజ గారు పట్టుకోవడమే ప్రత్యక్ష ఉదాహరణ అన్నారు, మహిళ అధికారిగా ధైర్యంగా అక్రమ గో రవాణాన్ని అడ్డుకున్న పాడేరు ఐటీడిఏ ప్రాజెక్ట్ అధికారి కి ప్రజల తరుపున అభినందనలు తెలుపుతున్నమన్నారు,గతం లోను హిందూ సంఘాలు పలు మార్లు గోవుల అక్రమ రవాణాను అడ్డుకున్నాయని పేర్కొన్నారు, అలాగే పాదాల ఘాటీ లో సైతం అధిక లోడుతో వెళ్తున్న గోవుల లారీ ప్రమాదనికి గురవగా చాలా గోవులు మృత్యు వాత పడ్డా ఘటన పలువురిని ఆవేదనకు గురి చేశాయని అన్నారు, హిందూవులు దేవత గా పూజించే గోవుల అక్రమ రవాణానీ నిరోధించి మూగ జివాలను రక్షించి హిందువుల మనోభావాలు కాపాడాలని పేర్కొన్నారు,ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు సింహ చలం, కొండబాబు, రామ్మూర్తి, లక్ష్మినారాయణ,సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

# దారకొండ దారాలమ్మ తల్లి ఆలయం హుండీ ఆదాయం రూ7,40,192



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,అక్టోబర్ 23:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన దారకొండ దారాలమ్మ తల్లి ఆలయంలో గురువారం హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎండోమెంట్ కార్యనిర్వహణాధికారి సాంబశివరావు గ్రామస్తుల సహకారంతో పూర్తి చేశారు. ఆలయాధికారుల ప్రకారం, భక్తుల సమర్పించిన కానుకలు, నగదు సహా మొత్తం రూ/-7,40,192 హుండీ ఆదాయం వచ్చిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ ప్రత్యేక అధికారి తేజ, గుమస్తా హనుమంతు, దారకొండ గ్రామం నుంచి కూటమి నాయకులు పోతురాజు గోవిందు, పోతురాజు కృష్ణ, గడుతూరి చిన్నారావు, బైశెట్టి సుందర్రావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుంకరి విష్ణుమూర్తి, సాలం మోహన రావు, మత్స్యరాస కృష్ణంరాజు, గొర్లె బర్సయ్య, చీర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేజీహెచ్‌లో నర్సుల కొరత తీర్చాలి -ఏ.పీ, జీ.ఈ.ఏ విజ్ఞప్తి



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 23 :**ఉత్తరాంధ్ర ప్రజలకు వైద్యసేవల ప్రధాన కేంద్రంగా ఉన్న కింగ్ జార్జ్ ఆసుపత్రిలో భారీగా ఖాళీగా ఉన్న నర్సింగ్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాల ని ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (ఏపీ జీఈఏ) ప్రతినిధులు కోరా రు. గురువారం వారు కేజీహెచ్ సూపరింటెం డెంట్ డాక్టర్ ఐ. వానిని కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు డి. రాజశేఖర్ రెడ్డి, నర్సింగ్ వింగ్ ప్రతినిధులు వి. ఉషాకుమారి, జైతు రవీంద్రనాథ్ పాల్గొన్నారు. ఆసుపత్రిలో ప్రస్తుతం 34 హెడ్ నర్సు లు, 10 రెగ్యులర్ స్టాఫ్ నర్సులు,43 కాంట్రా క్ట్ నర్సులు, అలాగే ట్రామా కేర్ విభాగంలో 21 కాంట్రాక్ట్ నర్సింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వారు వెల్లడించారు.ఇంత పెద్ద సంఖ్యలో ఖాళీలు ఉండటంతో పనిచేస్తున్న నర్సులపై తీవ్రమైన పని భారం పడుతోందని, దీని ప్రభావం రోగులకు అందించే సేవల నాణ్యతపై పడుతోందని పేర్కొన్నారు. ఒక్కో హెడ్ నర్స్ మూడు నుంచి నాలుగు వార్డులను పర్యవేక్షించాల్సి వస్తున్నదని, ఇది సిబ్బందిపై మానసిక, శారీరక ఒత్తిడి పెంచుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే ఖాళీ పోస్టులను భర్తీ చేసే చర్యలు ప్రారంభించాలని, ఈ విషయాన్ని రాష్ట్రస్థాయి అధికారులు, ఆరోగ్య శాఖ ప్రధాన కార్యదర్శి మరియు వైద్య ఆరోగ్య శాఖ మంత్రుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపించాలని ఏపీ జీఈఏ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

వారి వినతిని సూపరింటెండెంట్ డాక్టర్ వానీ సానుకూలంగా స్వీకరించి, పై అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# జడ్పీటీసీ హత్య కేసులో నిందితులు అరెస్ట్

## మీడియా సమావేశంలో అనకాపల్లి డీఎస్పీ శ్రావణి



**నర్సీపట్నం, పెన్ పవర్ (అక్టోబర్ 23) :**కొయ్యూరు మండలం వారా నూకరాజు హత్య కేసుకు సంబంధించి ఐదుగురు నిందితులను అరెస్టు చేసినట్లు అనకాపల్లి డీఎస్పీ శ్రావణి తెలిపారు. గురువారం ఉదయం రోలుగుంట పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఈ కేసుకు సంబంధించిన వివరాలను డీఎస్పీ వెల్లడించారు. రోలుగుంట మండలం ఎం.కె.పట్నం రెవెన్యూలో గల చటర్జీపురం గ్రామంలో

సర్వే నంబరు 139నందు 10.83 ఎకరాల భూమి ఉంది. ఈ భూమి విషయమై చట్టర్జీపురంకు చెందిన కొందరు మృతుడు వారా నూకరాజు భూమి కొన్నప్పటి నుండి భూమి హక్కు విషయంలో గొడవులు జరుగు తున్నాయి. ఈ భూమి విషయంలో నర్సీపట్నం కోర్టు నందు సివిల్ దావా కూడా నడుస్తోంది. 2023వ సంవత్సరంలో ఇరువర్గాల వారు గొడవలు పడగా, ఆ సమయంలో ఇరువర్గాలపై రోలుగుంట పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు చేసి ముద్దాయిలను జైలుకు పంపించారు. ఆ సమయంలో ముద్దాయిలు కర్రలతో దాడి చేయగా వారా నూకరాజు కుమారుడు అయిన వారా కన్నబాబు తీవ్రంగా గాయపడ్డాడు. మిగతా వారు చిన్నచిన్న గాయాల పాలయ్యారు. అనంతరం రోలుగుంట పోలీసులు, రోలుగుంట తహశీల్దార్ సమక్షంలో ఇరువర్గాలు గొడవలు పడకుండా బైండోవర్ చేశారు. తదనంతరం ఈ ఏడాది మార్చి నెలలో మృతుడు వారా నూకరాజు, అతని అనుచరులు సదరు భూమిలో ఉన్న అరటి తోటను నరికివేయగా, అప్పుడు కూడా గొడవలు జరిగి ముద్దాయిలు ఇచ్చిన ఫిర్యాదుపై రోలుగుంట పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ఈ నెల 20న 11 గంటల సమయంలో వారా నూకరాజు, మరికొంత మందితో కలిసి సదరు భూమి వద్దకు వస్తున్న సమయంలో కేదారి రాజుబాబు చూసి నీలాపు అప్పలనాయుడుకు ఫోన్ చేసి వారా నూకరాజు, మరికొంత మందితో కలిసి సదరు భూమి వద్దకు వస్తున్నారని, వారా నూకరాజును చంపడానికి ఇదే సరైన సమయమని చెప్పగా అంతట నీలాపు ఎరుకన్న, నీలాపు లక్ష్మణ్, కేదారి రాజేశ్వరి, ఈదల రాజేశ్వరి, నీలాపు అప్పలనాయుడు కత్తులు, కర్రలు పట్టుకొని అక్కడి వచ్చారు. దీంతో వారా నూకరాజు కూడా ఒక కర్రను పట్టుకొని అక్కడకు వచ్చాడు. ఇంతలో వారా నూకరాజు, అతని అనుచరులు కింద మడిలో ఉన్న అరటి తోటను నరికి పై మడికి కూడా వచ్చి అరటి తోటను నరుకుతుండగా ముద్దాయిలు గట్టిగా కేకలు వేస్తూ కత్తులు, కర్రలు పట్టుకొని వారి వైపుకు పరిగెత్తగా వారా నూకరాజుకు చెందిన అనుచరులు అక్కడ నుండి పారిపోయారు. నూకరాజు ఒక్కరే అక్కడ ఉండటంతో మొదటిగా నీలాపు అప్పలనాయుడు తన వద్ద ఉన్న కర్రతో వారా నూకరాజు తల వెనుక భాగంలో గట్టిగా కొట్టగా కిందపడిపోయాడు. అనంతరం కేదారి రాజుబాబు తన చేతిలో ఉన్న కత్తితో వారా నూకరాజు యొక్క తల ఎడమ వైపు భాగంలో రెండు సార్లు గట్టిగా కొట్టాడు. మిగతా వారు కర్రలతో కొట్టారు. ఆ సమయంలో నీలాపు లక్ష్మణ్ తన వద్ద ఉన్న బాణంతో వారా నూకరాజు పక్కన ఉన్న వ్యక్తిపై దాడి చేయగా అతని ఎడమ చేతి బోటన వేలుకు గాయమైంది. నూకరాజు అక్కడే మృతి చెందాడు. అనంతరం వారు నూకరాజును చంపడానికి ఉపయోగించిన కర్రలను, కత్తులను పాకలకు కొంత దూరంలో పడేసి, పోలీసులకు దొరకకుండా ఉండుటకు ఎం.కె.పట్నం వైపు ఉన్న కొండలలోకి పారిపోయాడు. ఈ నేపథ్యంలో ఈ నెల 22న 11.30 గంటల సమయంలో నిందితులు పశువులకి రెండు రోజుల నుంచి నీరు, దాణా లేనందున పశువులకి నీరు పెట్టడానికి రాగా అదే సమయంలో పోలీసులకు పట్టుబడ్డారు. ఈ కేసులో దర్యాప్తు కొనసాగుతుందని డీఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట సీఐ కోటేశ్వరరావు, రోలుగుంట ఎస్సై రామకృష్ణ పాల్గొన్నారు.

# మావోయిస్టుల బంద్ - రాజకీయ నేతలు మారుమూల ప్రాంతాలకు వెళ్ళరాదు

- ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టిన మండల పోలీసులు.
- ముంచంగిపుట్టు ఎస్సై జె రామకృష్ణ.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, అక్టోబర్ 23.**మావోయిస్ట్ పార్టీ భారత్ బంద్ నేపథ్యంలో రాజకీయ నాయకులు మారుమూల ప్రాంతాలకు వెళ్ళకూడదని ముంచంగిపుట్టు ఎస్ఐ జె రామకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ.. శుక్రవారం మావోల భారత్ బంద్ నేపథ్యంలో పోలీస్ స్టేషన్ పరిధి లో వాహనాలు తనిఖీలు నిర్వహించి అనుమానిత వ్యక్తులు సమాచారం సేకరించి విడిచి పెట్టామన్నారు. అలాగే వాహన దారులు తప్పని సరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, హెల్మెట్స్ వేసుకోవాలని, అన్ని విధాల రికార్డులు కలిగి ఉండాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తే వెహికల్ సీజ్ చేస్తామని ఆయన హెచ్చరించారు. భారత్ బంద్ నేపథ్యంలో మారుమూల ప్రాంత గిరిజన ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి సంఘటనలు చోటుచేసుకున్న తక్షణమే పోలీస్ శాఖకు సమాచార అందించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రభుత్వాలే నడపాలి

పి పి పి కి వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ,కూటమి ప్రభుత్వ మోసాలను గడప గడపకు తెలియపరుస్తూ ..



**విశాఖ తూర్పు పెన్ పవర్ విశాఖపట్నం అక్టోబరు 23:** ప్రభుత్వం నిర్మించిన ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రభుత్వాలే నడపాలి.కూటమి ప్రభుత్వం వైద్య కళాశాలలను పి పి పి పద్ధతి ద్వారా ప్రయివేటు సంస్థలకు కట్ట పెట్టడం సమంజసం కాదని, కూటమి ప్రభుత్వ మోసాలను ప్రతి గడపకు తెలియపరుస్తూ ప్రజా వైద్యం.. ప్రజల హక్కు అని నినాదంతో కోటి సంతకాల ప్రజా ఉద్యమం 13 వ వార్డు రామకృష్ణాపురం పరిసర ప్రాంతాలలో లక్ష్మివారం ప్రజల నుండి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టిన వైయస్సార్సీపి 13 వ వార్డు అధ్యక్షుడు సత్యాల వెంకట్ తెలిపారు. వైఎస్ఆర్సిపి తూర్పు నియోజకవర్గం మొలి అప్పారావు.ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం తలపెట్టిన ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటు సంస్థలకు కట్టపెట్టే విధానానికి వ్యతిరేకంగా చేపట్టిన కోటి సంతకాల ప్రజా ఉద్యమానికి 13 వ వార్డు వైసిపి నాయకులు ప్రతి గడపకు వెళ్లి కూటమి ప్రభుత్వ మోసపూరిత వాగ్దానాలను మోసాలను ప్రజలకు తెలియపరుస్తూ సంతకాల సేకరణ చేపట్టారు.

కార్యక్రమంలో తూర్పు బీసీ సెల్ అధ్యక్షులు బేతా దుర్గారావు,గోవిందు, బాబురావు,శ్రీను, మారిక భాస్కరరావు,రాము,సుకి సురేష్,పాండ్రంకి బంగార్రాజు, భాగ్యరాజ్,లచ్చిరెడ్డి.మహేష్ పైడిపినాయుడు,తదితరులుపాల్గొన్నారు.

# విశాఖలో గూగుల్ డేటా సెంటర్ నిజం జగన్ ప్రచారం అబద్ధం అని

## వీఎంఆర్‌డీఏ చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్



**విశాఖ దక్షిణం పెన్ పవర్, అక్టోబర్ 23 :**విశాఖలో ప్రతిష్టాత్మకంగా ప్రారంభం కానున్న గూగుల్ డేటా సెంటర్ ప్రాజెక్ట్‌పై తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని వీఎంఆర్‌డీఏ చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్ మండిపడ్డారు. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన పునాది, చర్చలు, అవగాహన ఒప్పందం అన్నీ చంద్రబాబు నాయకత్వంలోని నాటి ప్రభుత్వం కాలంలోనే పూర్తి అయ్యా యని ఆయన స్పష్టం చేశారు.2018లోనే గూగుల్ ప్రతినిధులతో నాటి రాష్ట్ర ప్రభుత్వం చర్చలు ముగించి ప్రాజెక్ట్‌కు రూపురేఖలు ఇచ్చిందని ప్రణవ్ గోపాల్ పేర్కొన్నారు.వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లపాటు ఈ ప్రాజెక్ట్‌పై ఒక్క అడుగు కూ డా వేయలేదు. ఇప్పుడు ఆ క్రెడిట్ తమదిగా చూపించుకోవడం జగన్ ప్రభుత్వానికి సిగ్గుచేటు అని ఆయన విమర్శించారు. విశాఖ అభివృద్ధి అంటే చంద్రబాబు విజన్, లోకేష్ మిషన్. జగన్‌కి పెట్టుబడులపై మా ట్లాడే నైతిక హక్కే లేదు అని చైర్మన్ వ్యాఖ్యా నించారు. వైసీపీ పాలనలో ఐటీ రంగం పూర్తిగా కూలిపోయిందని, పెట్టుబడిదారులు రాష్ట్రం వదిలి పారిపోయారని గుర్తు చేశారు.

కూటమి ప్రభుత్వం రావడంతో పెట్టుబడిదా రుల విశ్వాసం తిరిగి వస్తోందని, గూగుల్ డేటా సెంటర్ ప్రాజెక్ట్ దానికి నిదర్శనమని ఆయన తెలిపారు. విశాఖను గ్లోబల్ డేటా హబ్‌గా తీర్చిదిద్దాలన్నది కూటమి ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.జగన్ అబద్ధాలతో ప్రజలను మోసం చేశాడు. అందుకే ప్రజలు అతనిపై విశ్వాసం కోల్పోయారు ఎన్నికల్లో 11 సీట్లకే పరిమితం చేశారు అని ఎం.వి. ప్రణవ్ గోపాల్ వ్యాఖ్యానించారు.

# సీలేరు ప్రాంతంలో పోలీసుల విస్తృత వాహన తనిఖీలు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,అక్టోబర్ 23:** అల్లూరి జిల్లా జీకే వీధి మండలం సీలేరు ఐటిఐ కూడలి వద్ద ఎస్ఐ ఎండి. యాసిన్ నేతృత్వంలో పోలీసులు విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్, ఒడిశా నుంచి తెలంగాణకు వెళుతున్న వాహనాలు, అలాగే తెలంగాణ నుంచి ఆంధ్రప్రదేశ్, ఒడిశాకు వెళుతున్న వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి విడిచిపెట్టారు. ఈ తనిఖీలలో అనుమానితులపై, అలాగే గంజాయి అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి సారించారు. ఎస్ఐ యాసిన్ మాట్లాడుతూ, అనుమానితులు సీలేరు పరిసర ప్రాంతాల్లో సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సివిల్ పోలీసు బృందం, సీఆర్పీఎఫ్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కారంపై దృష్టి

◆ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్





**విశాఖ దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 23 :**దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారు ఈరోజు 34వ వార్డులో పర్యటిం చి ప్రజలతో సమావేశమయ్యారు. ఈ సంద ర్భంగా స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుం టామని హామీ ఇచ్చారు.పర్యటనలో ప్రజలు ప్రస్తావించిన సమస్యలను ఎమ్మెల్యే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, త్వరి తగతిన పరిష్కరించమని ఆదేశించారు. పరి ష్కారం కాని సమస్యలపై త్వరలో సమగ్ర సమీక్ష నిర్వహించి పూర్తి చేయాలని సూచించారు.

తరువాత ఎమ్మెల్యే తీవ్ర అనారోగ్యంతో ఇంటి వద్ద చికిత్స పొందుతున్న టిడిపి సీనియర్ నాయకులు మసేన్ ని పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని కుటుంబ సభ్యుల నుంచి అడిగి తెలుసుకొని, అవసరమైతే హాస్పిటల్‌లో చికిత్స పొందేలా చూడాలని సూచించారు. "మీ ఆరోగ్యం కుదుటపడే వరకు ప్రభుత్వం మరియు మేము మీతోనే ఉంటాం,అని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.అదేవిధంగా, ఇటీవల మరణించిన జనసేన నాయకుడు సతీష్ కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించి వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. కుటుంబానికి నిత్యావసర వస్తువులను అందజేస్తూ, అన్ని విధాలుగా సహకారం అందిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, కార్యకర్తలు, స్థానిక అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చింతపల్లి కళాశాలలో ఇంటర్ విద్యా ప్రమాణాలపై సమీక్ష

◆ డీఐఈఓ:- భీమశంకరరావు



**చింతపల్లి పెన్ పవర్ అక్టోబర్ 23 :-**

చింతపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా ఇంటర్ మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఎస్. భీమశంకరరావు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో జరుగుతున్న యూనిట్%-××% పరీక్షా కార్యక్రమం, ప్రయోగశాలలు (లాబ్స్) నిర్వహణ, అలాగే రాబోయే ఇంటర్ పబ్లిక్ (ప్రాక్టికల్స్ %ఄ% థియరీ) పరీక్షలకు అవసరమైన సదుపాయాలు, వసతులపై ఆయన సమీక్ష నిర్వహించారు.విద్యార్థులు, విద్యార్థినులు పొందుతున్న మధ్యాహ్న భోజన పథకం అమలును కూడా వారు పరిశీలించారు. ఆయా సౌకర్యాలను పరిశీలించిన అనంతరం, విద్యార్థుల చదువులో మరింత శ్రద్ధ వహించి, రాబోయే ఇంటర్‌మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం 100% సాధించేవిధంగా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచనలిచ్చారు. చదువు సమయాలు (స్టడీ హౌర్స్) అమలు చేయాలని కూడా సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కె. గోవిందరావు మాట్లాడుతూ, జిల్లా ఇంటర్‌మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఈ పర్యటనతో కళాశాల బోధనా ప్రమాణాలు, విద్యా నాణ్యత మరింత మెరుగైందని తెలిపారు. విద్యార్థులు కూడా అధిక ఉత్తీర్ణత శాతం సాధించేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు

# మండల నూతన తహసిల్దార్ గా ఎం భాస్కర్ అప్పారావు

◆ పదవీ బాధ్యతలు స్వీకరించిన తహసిల్దార్.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, అక్టోబరు 23.**ముంచంగిపుట్టు మండల నూతన తహసిల్దార్ గా ఎం భాస్కర్ అప్పారావు గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న తహసిల్దార్ శంకరరావు చింతపల్లి మండల తహసిల్దార్ గా బదిలీపై వెళ్లారు. సెలవుల్లో ఉన్న భాస్కర్ అప్పారావును ముంచంగిపుట్టు తహసిల్దార్ గా ప్రభుత్వం నియమించారు. ఈ సందర్భంగా నూతన తహసిల్దార్ మాట్లాడుతూ.. మండలంలో గల 23 పంచాయతీల ప్రజలకు అందుబాటులో ఉండి రెవిన్యూ పరమైన సమస్యలు తలెత్తకుండా విధులు నిర్వహిస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ కె భాస్కరరావు, వీఆర్వో సిహెచ్ రమేష్, కార్యలయ సిబ్బంది పాల్గొన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యంతోనే జర్రెలపోదోర్ అంగన్వాడి కార్యకర్తకు మెమో జారీ

మండల ఐసిడిఎస్ సూపర్వైజర్ సమరెడ్డి రాజేశ్వరి.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, అక్టోబర్ 23.**మండల పరిధిలో గల మారుమూల రంగబయలు పంచాయతీ, జర్రెలపోదోర్ గ్రామ అంగన్వాడి కార్యకర్త విధుల పట్ల నిర్లక్ష్యం కారణంగానే మెమో జారీ చేసినట్లు మండల ఐసిడిఎస్ సూపర్వైజర్ సమరెడ్డి రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె గురువారం మాట్లాడుతూ.. జర్రేల పొదొర్ అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించామని, అంగన్వాడీ కార్యకర్త వంతాల సలోయి విధి నిర్వహణపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడంతోనే మెమో జారీ చేశామన్నారు. జర్రెలఫోదోర్ గ్రామ అంగన్వాడి సెంటర్ తనిఖీలో అంగన్వాడి కార్యకర్త అంగన్వాడి కేంద్రంలో వచ్చే గర్భిణీలు, బాలింతలు చిన్నారులకు పంపిణీ చేసే నిత్యవసర సరుకులు సక్రమంగా సకాలంలో పంపిణీ చేయాలేదని తమ దృష్టికి వచ్చిందని ఆమె అన్నారు. అంగన్వాడి కేంద్రం తెరుచుటలోను, మండల కేంద్రంలో జరుగు సమావేశంలోను ఆమె సక్రమంగా పాల్గొనలేదని తెలిపారు. అంగన్వాడి కార్యకర్తలు విధుల పట్ల అంకిత భావంతో పనిచేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ ఎస్ కొండమ్మ, రంగాబయలు అంగన్వాడి కార్యకర్త పాల్గొన్నారు.

# కల్తీ మద్యంపై ప్రభుత్వ విప్ గణబాబు సంచలన వ్యాఖ్యలు

**మీడియా సమావేశంలో వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు**





**గోపాలపట్నం, పెన్ పవర్, అక్టోబర్ 23 :** విశాఖ పశ్చిమ నియోజకవర్గం కార్యాలయంలో నేడు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. వైసీపీ ప్రభుత్వం గత ఐదేళ్లలో రాష్ట్రాన్ని కల్తీ మద్యం మాఫియాకు అడ్డాగా మార్చిందని, కోట్ల రూపాయల అవినీతికి పాల్పడి ఇప్పుడు ఆ దోషాలను ప్రస్తుత ప్రభుత్వంపై మోపే కుట్ర జరుగుతోందని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ జగన్ అండ్ కో తాడేపల్లి ప్యాలెస్ నుంచే కల్తీ మద్యం ఫార్ములా సిద్ధమైందని, వైసీపీ నేతలు తమ అక్రమాలు, పాపాలను దాచుకునే ప్రయత్నంలో ఉన్నారని విమర్శించారు. వైసీపీ పాలనలో రూ. 3,500 కోట్ల మద్యం కుంభకోణం జరిగిందని, ఆ డబ్బును విదేశాలకు మళ్లించి మనీ లాండరింగ్ చేశారని తెలిపారు. ఇటీవల చిత్తూరు జిల్లాలో జరిగిన కల్తీ మద్యం ఘటన కూడా ఇదే కుట్రలో భాగమని చెప్పారు. సెప్టెంబర్ 24న ఆఫ్రికా వెళ్లేందుకు టికెట్ బుక్ చేసుకున్న జనార్ధన్ రావును, 23న జోగి రమేష్ ఇంటికి పిలిపించుకోవడం యాదృచ్ఛికం కాదని, ఇద్దరూ కలసి ఈ వ్యాపారానికి మూల సూత్రధారులని ఆరోపించారు. మాజీ వైసీపీ నేతలు దుబాయ్, ఆఫ్రికా దేశాల్లో భూములు కొనుగోలు చేసి, మద్యం వ్యాపారం ద్వారా సంపాదించిన నల్లధనాన్ని వెనకేసుకెళ్లారని గణబాబు వివరించారు. 2013లో ఆఫ్రికా కామరూన్‌లో "రెడ్డీస్ గ్లోబల్ ఇండస్ట్రీస్" పేరుతో సునీల్ రెడ్డి, అనిల్ రెడ్డి అనే నేతలు కల్తీ మద్యం వ్యాపారం నిర్వహించారని, ఆ కంపెనీని కామరూన్ ప్రభుత్వం స్వయంగా సీజ్ చేసినట్టు తెలిపారు. ఈ ఇద్దరూ జగన్ రెడ్డి బినామీలు కాదా? అని గణబాబు ప్రశ్నించారు. మిధున్ రెడ్డి కుటుంబానికి చెందిన పీఎల్ఆర్ ప్రాజెక్ట్స్ కంపెనీకి రూ.5 కోట్లు కల్తీ మద్యం లావాదేవీల్లో జమ అయినట్లు సిట్ నివేదికల్లో స్పష్టమైన ఆధారాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఇక ప్రస్తుత కూటమి ప్రభుత్వం చేపడుతున్న చర్యల గురించి మాట్లాడుతూ ఈ ప్రభుత్వం కల్తీ మద్యం విషయంలో రాజీ లేకుండా కఠిన చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ఇప్పటికే అనేకమందిని అరెస్టు చేసి, నలుగురు ఐపీఎస్ అధికారులతో ప్రత్యేక సిట్ ఏర్పాటు చేశామని వెల్లడించారు. వినియోగదారుల భద్రత కోసం ప్రతి మద్యం బాటిల్‌పై క్యూర్ కోడ్ వ్యవస్థను ప్రవేశపెట్టినట్టు తెలిపారు. దీని ద్వారా ఎవరైనా స్కాన్ చేసి అది అసలుదా, కల్తీదా తెలుసుకోవచ్చని వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లోనే 13 రకాల టెస్టింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి, ప్రతి బ్యాచ్ మద్యం నమూనాలను పరిశీలించే విధానాన్ని ప్రారంభించామని చెప్పారు. ఈ కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం, భద్రత పట్ల పూర్తిగా కట్టుబడి ఉందని, వైసీపీ చేస్తున్న అబద్ధాల ప్రచారానికి ప్రజలు మోసపోవద్దని గణబాబు పిలుపునిచ్చారు. ఈ మీడియా సమావేశంలో కూటమి నేతలు, ప్రజాప్రతినిధులు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ

**పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ పిలుపు**





**పెందుర్తి, పెన్ పవర్, అక్టోబర్ 23 :** మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్సీపీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వం తీసుకున్న మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయానికి వ్యతిరేకంగా పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ పిలుపు నిచ్చారు. ఈ మేరకు ఆయన రాంపురం కార్యాలయంలో గురువారం మండల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ప్రజల ఆరోగ్య హక్కులను అమ్ముకునే ప్రయత్నం చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని వెనక్కి తగ్గించే వరకు మన పోరాటం ఆగదు. వైయస్సార్సీపీ ప్రభుత్వం కాలంలో ప్రజల కోసం నిర్మించిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు చేతుల్లోకి ఇవ్వడం ప్రజలపై ద్రోహం. వైయస్ జగన్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన 'కోటి సంతకాల సేకరణ కార్యక్రమం' ను విజయవంతం చేయడం మనందరి బాధ్యతని అన్నారు. అదీప్ రాజ్ రేపు ఉదయం సబ్బవరం జంక్షన్, సాయంత్రం పరవాడ జంక్షన్ వద్ద "కోటి సంతకాల సేకరణ రచ్చబండ కార్యక్రమం" జరుగునున్నాయని తెలిపారు. ప్రజలందరూ, పార్టీ కార్యకర్తలు ఈ కార్యక్రమాల్లో పాల్గొని ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా తమ గళం వినిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బైలపూడి భగవాన్ జయరాం, మధుపాద అంజి, మండలం పార్టీ అధ్యక్షులు గోరపల్లి శ్రీను, వార్డు అధ్యక్షులు రాపర్తి మాధవరావు, తమర్ల సర్పంగ్, మెంతి మహేష్, గండ్రెడ్డి మహాలక్ష్మి నాయుడు తదితరులు పాల్గొన్నారు. అలాగే పార్టీ కార్యకర్తలు బోరయ్య, గోరపల్లి సాంబ, గొంప అప్పారావు, ముమ్మల శ్రీను, శేఖర మంత్రి శ్రీను, మహేష్, బొట్ట గోవింద్, వేపాడ శ్రీను, మురళి, జతిన్, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశం ద్వారా వైయస్సార్సీపీ మళ్లీ ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై ఉద్యమ పంథాను కొనసాగిస్తున్నట్లు స్పష్టమవుతోంది. ముఖ్యంగా వైయస్ జగన్ నేతృత్వంలో నడిచిన సంక్షేమ పాలనను గుర్తుచేస్తూ, కొత్త ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం లక్ష్యంగా ఈ సంతకాల సేకరణ కార్యక్రమం రూపుదిద్దుకుంది. మెడికల్ విద్యను అందరికీ అందుబాటులో ఉంచాలన్న సిద్ధాంతంపై వైయస్సార్సీపీ కట్టుబడి ఉన్నదని నేతలు పునరుద్ఘాటిస్తున్నారు. ప్రభుత్వం ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే ఈ ఉద్యమం మరింత ఉధృతమయ్యే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# కృష్ణాపురం గ్రామాన్ని ఐ.జీ టి.విక్రం సందర్శన

**పద్మనాభం, పెన్ పవర్, అక్టోబర్ 23 :** పద్మనాభం మండలంలోని కృష్ణాపురం గ్రామం లో సిబ్బంది భూభాగాలను పరిశీలించడానికి ఐ.జీ టి. విక్రం నేరుగా వేదికకు చేరుకున్నారు. ఈ సందర్భంలో సుమారు 40 ఎకరాల భూమిని పరిశీలించి, భూభాగంపై సి.ఆర్.పి. ఎఫ్ సంబంధిత ఏర్పాట్లను సమీక్ష చేశారు.

సందర్భంగా తాసిల్దార్ కే. ఆనందరావు గారితో కలిసి గ్రామంలోని రోడ్లు, సౌకర్యాలు, భూసరి హద్దులు తదితర అంశాలను పరిశీలిస్తూ చర్చిం చారు.

అనంతరం సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి, భవిష్యత్తులో అవస రమయ్యే చర్యలను సమీక్షించారు.

ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కే. ఆనందరావు, ఆనందపురం శ్రీను బాబు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.



# దక్షిణ నియోజకవర్గం లో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే వంశీకృష్ణ శంకుస్థాపన





**అల్లిపురం పెన్ పవర్, అక్టోబర్ 23:**దక్దక్షిణ నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులకు , ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ దక్షిణ టిడిపి ఇన్చార్జ్ సీతం రాజు సుధాకర్, ఫోర్డ్ కార్పొరేటర్లు అప్పల రత్నం కందుల నాగరాజు లతో కలిసి 31 పరిధిలో కోడిపందాలు వీధిలో 11 లక్షలతో సీసీ డ్రైవ్ లో మరమ్మతులు, పది ఫ్రెండ్స్10. 61 లక్షలతో సీసీ రోడ్ల మరమ్మత్తులు, కొత్త జాలారిపేట వద్ద 10.45 లక్షలతో ఎస్ డబ్ల్యూ ట్రైన్ మరమ్మత్తులు , తాడి వీధి వద్ద 4.36 లక్షలతో కాంపౌండ్ వాల్ ఫ్లోరింగ్ మరమ్మతులకు, అలానే 32 వార్డు పరిధిలోని సౌజన్య రోడ్డు వద్ద బీట్రూట్ నిర్మాణానికి వన్ పాయింట్ ఫోర్ ఫైవ్ లక్షలు తో నిర్మాణాలకు ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందనీ,

నియోజకవర్గములో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ రూపురేఖలు మారుస్తామని చెప్పాము, ఆ విధంగా ముందుకు వెళుతున్నామని పలికారు. గత ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి ఉన్న తేడా ప్రజలు గమనించే విధంగా కూటమి ప్రభుత్వం వెళ్తుందని అన్నారు.రానున్న రోజుల్లో ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చడంతో పాటు, ప్రతి హామీ నెరవేర్చిన తర్వాతే ఓట్లు అడుగుతామని అన్నారు.

దక్షిణ నియోజకవర్గం ఓల్డ్ సిటీ అని , డ్రైనేజీ, రోడ్లు, మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన అవసరం అధికంగా ఉందని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కొరకు స్థానిక నాయకులు అందరం కలిసికట్టుగా పనిచేస్తున్నామని,

రానున్న రోజుల్లో అద్భుత పరిపాలన విశాఖ ప్రజలు చూడబోతున్నారని మాట్లాడారు. కూటమి ప్రభుత్వం సంక్షేమము, అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి , ఉప ముఖ్యమంత్రి పాలన సాగిస్తున్నారనీ, వారి ఆదేశాల మేరకు ప్రజలకు దగ్గరగా సేవలు అందించేందుకు పనిచేస్తున్నామనీ గుర్తుచేశారు. గూగుల్ వంటి పది సాఫ్ట్వేర్ కంపెనీలు విశాఖపట్నం వస్తున్నాయి, ఇప్పటికే పనులు ప్రారంభమయ్యాయినీ తెలిపారు.

స్టీల్ ప్లాంట్, ఎయిర్ పోర్ట్ ,మెట్రో వస్తే విశాఖ రూపురేఖలు మారనున్నాయినీ అన్నారు.గూగుల్ ను విశాఖపట్నం తీసుకువచ్చినందుకు నారా లోకేష్ ధన్యవాదాలను ఈ సందర్భంగా తెలిపారు.రానున్న రోజుల్లో విశాఖ పేరు ప్రపంచ పటంలో నెంబర్ వన్ గా మారుమ్రోగనుంది, ఇది విశాఖ ప్రజల అదృష్టం నీ అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్ లక్ష్మీ , జోన్ కమిషనర్ మల్లయ్య నాయుడు , అధ్యక్షులు యజ్ఞశ్రీ,, రమణ , అర్జున్ , కూటమి సీనియర్ నాయకులు, వివిధ విభాగాల కూటమినేతలు , కార్యకర్తలు ,జన సైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు....





# పద్మనాభనగర్‌లో ప్రభుత్వ విప్ గణబాబు ఆధ్వర్యంలో సమావేశం

మేఘాద్రిగెడ్డ నిర్వాసితుల ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్లు, స్మశాన వాటిక అభివృద్ధిపై చర్చ



**గోపాలపట్నం, పెన్ పవర్, అక్టోబర్ 23 :** జీవీఎంసీ 92వ వార్డు, పద్మనాభనగర్ గ్రామంలోని రామాలయం వద్ద గురువారం ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రెవెన్యూ అధికారులు, జీవీఎంసీ అధికారులు, వార్డు కూటమి నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మేఘాద్రిగెడ్డ రిజర్వాయర్ నిర్వాసితుల ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ మరియు పద్మనాభనగర్ స్మశాన వాటిక అభివృద్ధి పనులు గురించి విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గణబాబు మాట్లాడుతూ, "మేఘాద్రిగెడ్డ రిజర్వాయర్ కారణంగా నిర్వాసితులైన కుటుంబాలకు ప్రభుత్వం న్యాయం చేయడంలో కట్టుబడి ఉంది. రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని రెవెన్యూ శాఖాధికారులను ఆదేశించాం. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నాం" అని పేర్కొన్నారు. అలాగే స్థానిక ప్రజలు స్మశాన వాటిక వద్ద రహదారి, లైటింగ్, నీటి సౌకర్యాల సమస్యలను వివరించగా, గణబాబు జీవీఎంసీ అధికారులకు వాటిని తక్షణం పరిష్కరించాలని సూచించారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని స్మశాన వాటికను ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాలపట్నం తహసీల్దార్ రమేష్, జోన్-8 కమిషనర్ శంకరరావు, డివిజనల్ ఇంజనీర్ వెంకటలక్ష్మి, కూటమి నాయకులు, రెవెన్యూ మరియు జీవీఎంసీ సిబ్బంది, స్థానిక గ్రామ పెద్దలు పాల్గొన్నారు. సమావేశం ముగిసిన అనంతరం అధికారులు ప్రాజెక్ట్ ప్రాంతాన్ని పరిశీలించి ప్రజల నుండి వివరాలు సేకరించారు.

# హిందుస్థాన్ షిప్ యార్డ్ పార్కు స్థలాన్ని రక్షించేందుకు చర్యలు

జనసేన ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు సానుకూల స్పందన





**పెందుర్తి, పెన్ పవర్, అక్టోబర్ 23 :**హిందుస్తాన్ షిప్‌యార్డ్ కాలనీలో పార్కు స్థలం ఆక్రమణకు గురవుతున్న నేపథ్యంలో స్థానిక ప్రజలు తమ హక్కుల కోసం ముందుకొచ్చారు. ఈ నేపథ్యంలో జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు, పెందుర్తి నియోజకవర్గ శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబుని జీవీఎంసీ 98వ వార్డు హిందుస్తాన్ షిప్‌యార్డ్ కాలనీ వాసులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. సుజాతానగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో కాలనీ ప్రజలు తమ ప్రాంతంలోని ప్రధాన సమస్యలను వివరించారు. ముఖ్యంగా, హిందుస్తాన్ షిప్‌యార్డ్ లేఅవుట్‌లో పార్కు కోసం కేటాయించిన స్థలాన్ని కొంతమంది బాహ్య వ్యక్తులు ఆక్రమించి కంటైనర్లు ఏర్పాటు చేశారని వాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ అంశంపై ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు వెంటనే స్పందించి, కాలనీవాసులకు న్యాయం జరుగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత జీవీఎంసీ మరియు పోలీస్ అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేశారు. పార్కు స్థలం ప్రజలకు తిరిగి అందేలా చూడటమే కాకుండా, భవిష్యత్తులో ఇలాంటి ఆక్రమణలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. కాలనీవాసులు ఎమ్మెల్యే స్పందనకు కృతజ్ఞతలు తెలుపుతూ, "పార్కు ప్రదేశం పిల్లలు, వృద్ధులందరికీ శ్వాస తీసుకునే స్థలం. దీన్ని రక్షించడంలో ఎమ్మెల్యే తక్షణ స్పందన మాకు నమ్మకం ఇచ్చిందని తెలిపారు.

# ప్రభుత్వంపై బురద చల్లడం తగదు..!

**జే బ్రాండ్లను తీసుకువచ్చింది గత ప్రభుత్వం. అంతేకాకుండా కల్తీ మద్యం అంటూ దుష్ప్రచారం చేస్తూ పబ్బం గడుపుకుంటున్న వైఎస్ఆర్ సీపీ పార్టీ నాయకులు.**

**బెల్ట్ షాప్ లకు ప్రోత్సహిస్తే చర్యలు తప్పవు దొన్నుదొర**

**పెన్ పవర్ హుకుంపేట అక్టోబర్ 23:**హుకుంపేట మండల మద్యం దుకాణంను (వైన్ షాప్) పరిశీలించిన అరకువేలి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ %఺% ఆర్టీసీ విజయనగరం రీజినల్ చైర్మన్ సియ్యారి దొన్నుదొర

అనంతరం దొర మాట్లాడుతూ

జగన్ పాలనలో నకిలీ మద్యానికి అధికార ముద్ర వేసి ఏరులా పారించి సొంత బ్రాండ్లు తెచ్చి వాటిని ప్రమోట్ చేశారు. జాతీయ, అంతర్జాతీయ బ్రాండ్లు ఏపీలో లేకుండా చేసి బలవంతంగా డిస్టిలరిలు స్వాధీనం చేసుకొని అక్రమ నేరసామ్రాజ్యం సృష్టించి కల్తీ మద్యంలో నిందితులుగా ఉన్న వైసిపి ఎంపీ మిధున్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నీ వైసిపి పార్టీ నుంచి జగన్ రెడ్డి ఎందుకు సస్పెండ్ చేయలేదు. వీరు మాఫియాలో భాగస్వాములు కాబట్టే కదా గత ఐదేళ్లు కల్తి మద్యంతో దోసచుకున్న డబ్బులతో ఆఫ్రికాలో సునీల్ రెడ్డి, చెవిరెడ్డి ద్వారంపూడి వైసీపీ నేతలు వ్యాపారాలు చేశారు. జగన్ పాలనలో 3 లక్షల బెల్టు షాపులు నడిచాయి. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చాక బెల్టు షాపులకు చెక్ పెట్టింది. బెల్టు షాప్ నడిపిన వారిపై జరిమానా విధించి కఠిన చర్యలు తీసుకోవడానికి తీసుకుంటుంది. విశాఖపట్నం, కాకినాడ, గుంటూరు, కర్నూలు చిత్తూరులో నూతన పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసి మద్యాన్ని పరీక్షించి కల్తిని నివారించేలా చర్యలు తీసుకుంటుందని దేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేనివిధంగా ఈ ఎన్ ఏ ని 13 రకాల పరీక్షలు చేసి ఏ స్థాయిలో కూడా కల్తీకి ఆస్కారం లేకుండా డిస్టిలరీలు, డిపోలు మద్యం షాపులు, బార్లలో కూడా ఆకస్మికతనికి నిర్వహించి శాంపిల్ తీసుకెళ్లి సేకరించి పరీక్షించడం జరుగుతుందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు శతక బొంజుబాబు అరకు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సూర్య కాంతం జనసేన నియోజవర్గ నాయకులు సత్తిబాబు స్థానిక ఎంపీటీసీ కొమ్మ రమ్మ ఏ ఎం సి డైరెక్టర్ చిట్టిబాబు ఎంపీటీసీ బాలకృష్ణ, అరకు అసెంబ్లీ అధికార ప్రతినిధి శంకర్ నాయుడు మాదల సర్పంచ్ శ్రీనివాస రావు కోములు నాయుడు కోట్నపల్లి గ్రామకమిటి అధ్యక్షులు బాబురావు, మత్స్య రాజు, క్లస్టర్ ఇంచార్జ్ నూకరాజు వెంకట రమణ, కొర్ర నర్సింగ్ రంగిలిసింగి గ్రామ కమిటీ అధ్యక్షులు పాంగి దాసుబాబు ఆనందరావు వంతల వెంకటరావు అరకు అసెంబ్లీ కో ఆర్డినేటర్ బాలుదొర పాల్గొన్నారు.







# ముంచంగిపుట్టు మండలంలో ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సుడిగాలి పర్యటన

**చేసిన ప్రాజెక్టు అధికారిణి మరి యు జిల్లా ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ తిరు మణిశ్రీ పూజ.**

**బంగారుమెట్ట పాఠశాల ఉపాధ్యాయులు తీరు మారకపోతే చర్యలు తప్పవు.**

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, అక్టోబరు 23.** పాడేరు ఐటిడిఏ అధికారిణి, జిల్లా ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ ముంచంగిపుట్టు మండలంలో గురువారం సుడిగాలి పర్యటన చేశారు. మండలంలోని కించాయిపుట్టు గ్రామంలో అంగన్వాడి సెంటర్, బంగారుమెట్ట గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. అంగన్వాడి సెంటర్ మూసి తాళాలు వేసి ఉండటంతో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిని తిరుమణి శ్రీ పూజ ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్వాడి భవనము శిధిలావస్థలో ఉండటంతో చిన్నారులను అంగన్వాడీ టీచర్ ఇంట్లోనే నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాల భవనము మరమ్మతులు చేపట్టి అంగన్వాడి సెంటర్ నిర్వహించాలని ఆమె అధికారులకు ఆదేశించారు. అనంతరం ముంచంగిపుట్టు మండలం బంగారుమెట్ట గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలను తనిఖీలు నిర్వహించగా ఉపాధ్యాయుల పనితీరును సరిగా లేకపోవడంతో ఉపాధ్యాయులపై అసహనం వ్యక్తం చేశారు. విద్యార్థుల యొక్క సామర్థ్యాలను వారికీ నిర్వహించిన పేపర్లను విద్యార్థులు కాపీ కాపీయింగ్ చేయడం గమనించి ఉపాధ్యాయులు వాటిని సరిగా దిద్దలేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తు పాడు చేయవద్దని ఉపాధ్యాయులను మందలించారు. మరోమారు పాఠశాల తనిఖీల సమయంలో విద్యార్థినిలకు సరైన పద్ధతిలో విద్యా బోధ చేయకపోతే కఠిన చర్యలు తప్పవని ఆమె అన్నారు. ఐటిడిఏ అధికారిణి పెదబయలు మండలంలో సైతం పర్యటించారు.



# వర్మ షిఫ్టింగ్ తప్పదా

**కాకినాడ, అక్టోబరు 23, పెన్ పవర్: :** పిఠాపురం నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్.ఎస్.ఎన్. వర్మ రాజకీయ ప్రస్థానం ఎటూ అర్థం కాకుండా ఉంది. జనసేనాని పవన్ కల్యాణ్ కోసం తన స్థానాన్ని త్యాగం చేసిన వర్మకు ఇచ్చే ప్రాధాన్యత ఇదేనా? అన్న ప్రశ్న వర్మ వర్గీయుల నుంచి వినపడుతుంది. పిఠాపురం నియోజకవర్గాన్ని పవన్ కల్యాణ్ దాదాపు ఫిక్స్ చేసుకున్నట్లే కనపడుతుంది. పిఠాపురం నియోజకవర్గాన్ని పవన్ వదలిపెట్టే అవకాశం ఎంత మాత్రం లేదు. ఎందుకంటే పవన్ తన అడ్డాగా నియోజకవర్గాన్ని మార్చుకుంటున్నారు. నిజానికి పవన్ కల్యాణ్ ఎన్నికయిన తర్వాత ఈ నియోజకవర్గానికి కొంత ఇమేజ్ ఏర్పడింది. అక్కడ భూముల ధరలు కూడా పెరిగాయి. అదేసమయంలో అక్కడ ఓటు బ్యాంకు కూడా పవన్ అక్కడే ఫిక్స్ అయ్యేలా చేసేటట్లే కనపడుతుంది. మరి మాజీ ఎమ్మెల్యే వర్మ పరిస్థితి ఏంటన్నది మాత్రం ఎటూ తేలకుండా ఉంది. వర్మ పిఠాపురం నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిన నేత కావడంతో పాటు టీడీపీలో కూడా కీలకమైన నేత. 2024 ఎన్నికలకు ముందు పవన్ కల్యాణ్ కోసం త్యాగం చేసినందుకు వర్మకు ఎమ్మెల్సీ పదవి ఇస్తానని అప్పుడే పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. కూటమి ధర్మంతో పాటు జగన్ ను ఓడించాలన్న లక్ష్యంతో వర్మ కూడా పవన్ కల్యాణ్ విజయానికి కృషి చేశారు. అంతవరకూ బాగానే ఉంది కానీ, కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత మాత్రం పిఠాపురం నియోజకవర్గంలో టీడీపీ, జనసేన స్థానిక నేతల మధ్య మాత్రం సఖ్యత లేదు. టీడీపీ నేతలను కట్టడి చేశామని చెప్పినప్పటికీ వర్మకు ఎలాంటి పదవి రాకపోవడం కొంత అసంతృప్తి వర్మ అనుచరుల్లో ఉంది.ఇక ఇటీవల మంత్రి నారాయణ చేసిన వ్యాఖ్యలపై కూడా వర్మ అనుచరులు గరంగరంగా ఉన్నారట. నారాయణ తాను ఆ మాట అనలేదని సర్ది చెప్పే ప్రయత్నం చేసినప్పటికీ వర్మను జీరో చేశామని టీడీపీ చెప్పడం వెనక ఇక భవిష్యత్ లో ఏ పదవి దక్కదని చెప్పకనే చెప్పినట్లయిందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. వర్మకు అక్కడ ఎమ్మెల్సీ పదవో మరే పదవి ఇచ్చినా పిఠాపురం నియోజకవర్గంలో మరో పవర్ సెంటర్ ఏర్పడుతుందని, అప్పుడు పవన్ కల్యాణ్ కు, తమకు గ్యాప్ ఏర్పడే అవకాశముందని పార్టీ నాయకత్వం వర్మకు భవిష్యత్ లోనూ ఏ పదవి దక్కే అవకాశముండకపోవచ్చని అంటున్నారు. మొత్తం మీద ఈ టర్మ్ లో మాత్రం వర్మ మాజీ ఎమ్మెల్యేగానే మిగిలిపోక తప్పదంటున్నారు.

# సొంత సామాజికవర్గంలోనే తప్పుతున్న పట్టు

**ఏలూరు, అక్టోబరు 24, పెన్ పవర్:** జనసేన అధినేత పవన్ కల్యాణ్ నీతి నిజాయితీల పట్ల ఎవరికీ అనుమానం లేదు. అదే సమయంలో ఆయన మౌనం కూడా పార్టీని డ్యామేజీ చేస్తుందంటున్నారు. ప్రభుత్వ నిర్ణయాల విషయాల్లో కానీ, కొన్ని సంఘటనలపై కానీ పవన్ కల్యాణ్ సరైన రీతిలో స్పందించకుండా సైలెంట్ గా ఉండటం ప్రధానంగా జనసేన పార్టీ నేతలు, క్యాడర్ లోనూ అంతకంటే ముఖ్యంగా కాపు సామాజికవర్గంలోనూ అసంతృప్తి ఉంది. ప్రశ్నిస్తానని పార్టీని పెట్టిన పవన్ కల్యాణ్ ఉప ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆ విషయాన్ని మరిచిపోయారన్న అభిప్రాయం ఎక్కువ మంది కాపు సంఘాల నేతలు కూడా వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో పవన్ వైఖరిని ప్రశ్నిస్తూ పోస్టులు పెడుతున్నారు.. కానీ పవన్ కల్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా ఉన్నారు. కూటమి ప్రభుత్వంలో ఆయన భాగస్వామి. ఆయనే ప్రశ్నిస్తే ప్రభుత్వానికి ఇబ్బందులు ఎదురవుతాయి. అదే సమయంలో కొన్ని కేసులకు సంబంధించి ప్రభావం చూపే అవకాశముంది. అయితే పవన్ కల్యాణ్ మాత్రం అంతర్గత సంభాషణల్లో రాష్ట్రంలో శాంతి భద్రతలు అంత బాగా లేవన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఎక్కువగా అత్యాచారాలు, హత్యలు జరుగుతుండటం పట్ల ఆయన కలత చెందినట్లు పార్టీకి చెందిన ముఖ్య నేతలు చెబుతున్నారు. గతంలోనే హోం మంత్రి పదవిని తాను తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించిన పవన్ కల్యాణ్ తర్వాత పదుల సంఖ్యలో జరిగిన సంఘటనలపై మాత్రం బాహాటంగా స్పందించకపోవడాన్ని కాపు సంఘం నేతలు ప్రశ్నిస్తున్నారు... అయితే పవన్ కల్యాణ్ కేవలం తాను కాపు సామాజికవర్గానికి సంబంధించిన నేతను కాదని, అన్నివర్గాలకు చెందిన నేతనని గుర్తు చేస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయాలను కొన్నింటిని మంత్రి వర్గ సమావేశంలో ప్రశ్నిస్తున్నారని, కానీ బహిరంగంగా మాట్లాడే అవకాశం ఆయనకు ఇప్పుడు ఉండదని పార్టీ నేతలు చెబుతున్నారు. అయినా ఎప్పటికప్పుడు అన్యాయం జరిగితే వెంటనే స్పందిస్తున్నారని, అందుకు ఉదాహరణ భీమవరం డీఎస్పీ జయసూర్యపై చంద్రబాబుకు ఫిర్యాదు చేశారని ఉదహరిస్తున్నారు. సివిల్ వ్యవహారాల్లో తలదూరుస్తున్నారని, వెంటనే అతనిపై చర్యలు తీసుకోవాలని మంత్రి నాదెండ్ల ద్వారా చంద్రబాబుకు సమాచారం అందించారని అంటున్నారు. అయినా సరే పవన్ కల్యాణ్ మాత్రం ఇంతకు ముందులా ఫోర్స్ గా లేకపోవడం, అన్యాయాన్ని ప్రశ్నించకపోవడంపై సొంత పార్టీ నేతలతో పాటు కాపు సామాజికవర్గం నుంచి కూడా విమర్శలను ఎదుర్కొనాల్సి వస్తుంది.

# పవన్ వర్సెస్ ఆర్ ఆర్ ఆర్

**భీమవరం, అక్టోబరు 23, పెన్ పవర్:**ఏపీలోఒక అంశం హాట్ టాపిక్ అవుతోంది. నిన్న రోజంతా భీమవరం డిఎస్పి జయ సూర్య వార్తల్లో నిలిచారు. ఆయన విషయంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించడం ఈ ప్రచారానికి కారణం. కూటమినేతల పేర్లు చెప్పుకొని అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారంటూ డీఎస్పీ జయ సూర్య పై అనేక రకాల ఫిర్యాదులు వచ్చాయి. భీమవరం పరిధిలో పేకాట శిబిరాలకు అండగా నిలుస్తున్నారని.. సివిల్ కేసుల్లో తల దూర్చుతున్నారని ఆయనపై వచ్చిన ఆరోపణలపై నివేదిక ఇవ్వాలని పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీ ని ఆదేశించారు డిప్యూటీ సీఎం. ఇదే విషయాన్ని హోం శాఖ మంత్రితో పాటు బిజెపి కార్యాలయానికి సైతం సమాచారం అందించాలని పవన్ డిప్యూటీ కార్యాలయ అధికారులను ఆదేశించినట్లు తెలుస్తోంది. అప్పటినుంచి ఇది హాట్ టాపిక్ గా మారింది. అయితే తాజాగా ఈ అంశంపై మాట్లాడారు ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణం రాజు.గన్నవరం డిఎస్పీగా ఉండేవారు జయసూర్య. అప్పట్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్ల విధేయత ప్రదర్శించే వారని ఆయన పై ఆరోపణలు ఉన్నాయి. ఓ కూటమి ఎమ్మెల్యే మద్దతుతో ఆయన భీమవరం లో పోస్టింగ్ ఇప్పించుకున్నారని కూడా టాక్ వినిపిస్తోంది. ప్రస్తుతం ఆ డీఎస్పీని ఓ కూటమి ఎమ్మెల్యే అండదండగా నిలుస్తున్నారని ఒక టాక్ అయితే ఉంది. సరిగ్గా ఇదే సమయంలో రఘురామకృష్ణంరాజు స్పందించడం గమనార్హం. మరోవైపు పవన్ కళ్యాణ్ ఫిర్యాదుతో సీఎం చంద్రబాబు సైతం ఈ విషయాన్ని సీరియస్గా తీసుకున్నారు. దీనిపై నివేదిక ఇవ్వాలని డిజిపి హరీష్ కుమార్ గుప్తాను ఆదేశించారు. మరోవైపు హోం మంత్రిత్వ శాఖ విషయంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జోక్యం ఏమిటి అన్న ప్రశ్న వస్తోంది. ఆయన కేవలం హోదా ప్రకారమే డిప్యూటీ సీఎం కానీ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయాలు ఫైనల్ అని.. మరి పవన్ కళ్యాణ్ ఎలా స్పందిస్తున్నారని విలేకరులు హోంమంత్రి వంగలపూడి అనితను ప్రశ్నించారు. దీనిపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. మాది ఎన్డీఏ ప్రభుత్వమని.. అంతా సమాచారం తమ వద్ద ఉందని.. శాఖల మధ్య సమన్వయం కొనసాగుతోందని చెప్పారు.తాజాగా దీనిపై స్పందించారు ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు. భీమవరం డిఎస్పీకి మంచి ట్రాక్ రికార్డు ఉందన్నారు. తనకున్న సమాచారం ప్రకారం జిల్లాలో పేకాట పై ఆయన నిఘా పుట్టారని.. అందుకే ఆయనపై అభియోగాలు వస్తున్నాయని అనుకుంటున్నాట్లు తెలిపారు. తన నియోజకవర్గం నుండి పరిధిలో ఎలాంటి పేకాట స్థావరాలు లేవని.. జూదం పై కూటమి ప్రభుత్వం ఉక్కు పాదం మోపుతోందని తెలిపారు. తద్వారా రఘురామకృష్ణం రాజు భీమవరం డిఎస్పి కి క్లీన్ చీట్ ఇచ్చినట్లు అయింది. ఈ పరిణామం ఎలాంటి పరిస్థితులకు దారితీస్తుందో చూడాలి

# సిగినాపల్లి రంగురాళ్ల క్వారీలో తవ్వకాలు నిర్వహిస్తున్న ముగ్గురు వ్యక్తులు అరెస్టు:

**ఆటవీశాఖ రేంజ్ అధికారి ప్రశాంతి కుమారి**



**గూడెం కొత్త వీధి, పెన్ పవర్ అక్టోబరు 23 :** జీకే వీధి మండలం సిగినాపల్లి రంగురాళ్ల క్వారీలో తవ్వకాలు నిర్వహిస్తున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్టు పెదవలస ఇన్చార్జి రేంజ్ అధికారి కె: ప్రశాంతి కుమారి తెలిపారు. గురువారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లా డుతూ సిగినాపల్లి రంగురాళ్ల క్వారీలో తవ్వకాలను కట్టడి చేసేందుకు అదనపు సిబ్బందితో గస్తీ నిర్వహి స్తున్నామన్నారు. బేస్ క్యాంప్, స్ట్రైకింగ్ పోర్సు సిబ్బందితో గస్తీ నిర్వహిస్తున్నామన్నారు. క్వారీ ప్రాంతంలో 144సెక్షన్ అమలు చేయడం జరిగిందన్నారు. తాజాగా క్వారీలో తవ్వకాలకు ప్రయత్నించిన గోతులను సమ్మెంట్ కాంక్రీట్తో పూడ్చివేశామన్నారు. అయితే కొత్తపాలెం గ్రామానికి చెందిన గెమ్మెలి చిట్టిబాబు. రకొండ గ్రామానికి చెందిన భీమవరం గణేశ్, బూదరాళ్ల గ్రామానికి చెందిన ఉప్పల బాలాజీలు కొండపైన తవ్వకాలు నిర్వహిస్తూ అటవీశాఖ సిబ్బందికి పట్టుబడ్డారన్నారు. ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసు కొని తవ్వకాలకు ఉపయోగించిన సామగ్రిని స్వాధీనం చేసుకున్నామన్నారు. ముగ్గురు నిందితులపై ఏపీ పారెస్టు యాక్ట్ 1957 ప్రకారం పలు సెక్షన్లపై కేసులు నమోదు చేశామన్నారు. ముగ్గురు నిందితులను అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుపర్చామన్నారు. క్వారీ వద్ద తవ్వకాలకు ఎవరు ప్రయత్నించినా కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పారెస్టు సెక్షన్ అధికారి పి. నూకరాజు, ఎన్టీవో డి. గోపి పాల్గొన్నారు.

# బయిటకు రా... కేడర్ లో ఒక్కటే డిమాండ్



**విజయవాడ, అక్టోబరు 23, పెన్ పవర్:**
వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఎక్కువ సమయం బెంగళూరులోనే ఉంటున్నారు. ఇప్పటికే 2024 ఎన్నికల్లో ఓటమి పాలయి దాదాపు రెండేళ్లకు దగ్గరపడుతుంది. ఇప్పటికైనా బెంగళూరు వదిలి తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో నేతలకు, ముఖ్యమైన కార్యకర్తలకు అందుబాటులో ఉండాలన్న డిమాండ్ ఎక్కువగా వినపడుతుంది. నెలలో ఇరవై నాలుగు రోజులు బెంగళూరులోనే జగన్ ఉంటున్నారు. కేవలం ఆరు రోజులు మాత్రమే తాడేపల్లికి వస్తున్నారు. అదీ కార్యక్రమాల్లో పాల్గొనేందుకో.. నేతలతో సమావేశమవ్వడానికో ఆయన వస్తున్నారు. కానీ ఇకపై లాభం లేదని, ఇప్పటికే సమయం మించి పోయిందని, కార్యకర్తలపై అక్రమ కేసులు నమోదవుతున్నాయని, నేతలు కూడా బయటకు ఇంకా రావడం లేదని, దీనికి ప్రధాన కారణం జగన్ ఇక్కడ ఉండకపోవడమేనన్న అభిప్రాయం కార్యకర్తల్లో బలంగా కనిపిస్తుంది.. కానీ రాయలసీమలో అతి తక్కువ సార్లు మాత్రమే జగన్ పర్యటించారు. నిజానికి ఓటు బ్యాంకు, వైసీపీకి పట్టున్న రాయలసీమలోని నాలుగు జిల్లాల్లో పార్టీని బలోపేతం చేయడంపై దృష్టి పెట్టాలని కోరుతున్నారు. రాయలసీమలో వైసీపీ నేతల మధ్య సఖ్యత కొరవడింది. ఇప్పటి నుంచే సీట్ల కోసం కొందరు ప్రయత్నిస్తున్నారు. మరికొందరు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. పటిష్టమైన క్యాడర్ ఉన్న రాయలసీమను అలా వదిలేస్తే రానున్న కాలంలో ఎలా అన్న ప్రశ్న వినపడుతుంది. జగన్ మాత్రం ఇంకా టైముందని చెబుతున్నారు. కానీ అప్పటికి నష్టం తీవ్రత మరింత పెరిగే అవకాశముందన్న ఆందోళన పార్టీ నేతల్లో కనిపిస్తుంది. క్షేత్ర స్థాయిలో నాయకత్వం... నిజానికి ఇప్పటి వరకూ పార్టీకి క్షేత్రస్థాయిలో సరైన నాయకత్వం లేదన్నది వాస్తవం. నియోజకవర్గాల్లో బూత్ లెవెల్ కమిటీలను నియమించాలని కొద్దిరోజుల క్రితం జగన్ నేతలను ఆదేశించినప్పటికీ అవి కార్యరూపం దాల్చలేదు. చాలా నియోజకవర్గ ఇన్ ఛార్జుల విషయంలోనూ ఇంకా జగన్ నుంచి క్లారిటీ లేదు. గత ఎన్నికల్లో నియోజకవర్గాలను మార్చారు. అయితే అక్కడ గత ఎన్నికల్లో పోటీ చేసిన నేతలు వెళ్లడం లేదు. మరొకవైపు జోగి రమేష్ వంటి నేతలు తాము మైలవరంలో వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తామని ప్రకటించుకుంటున్నారు. ఇలాంటి సమయంలో జగన్ బయటకు వస్తేనే తప్ప ఈ సమస్యలకు తెరపడదు. కానీ ఆయన బెంగళూరు వదిలి రాకపోవడంతో క్యాడర్ కు అదే బెంగ పట్టుకుందంటున్నారు.

# విస్తరణం... కేబినెట్ లో ఎర్త్.. బెర్త్..

**విజయవాడ, అక్టోబరు 23, పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్ లో మంత్రి వర్గ విస్తరణకు సమయం దగ్గరపడినట్లుంది. ఇప్పటికే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు పదహారు నెలలు గడిచింది. అంటే మరో ఆరు నెలలు గడిస్తే రెండేళ్లు పూర్తవుతుంది. అయితే మంత్రి వర్గ విస్తరణ ఖచ్చితంగా ఉంటుందని పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం. ప్రస్తుతం ఉన్న మంత్రుల్లో అందరూ కొత్త వారే కావడంతో పాటు విపక్షానికి సరైన కౌంటర్ ఇవ్వడంలోనూ విఫలమవుతున్నారు. కొందరి మంత్రుల్లో సబ్జెక్ట్ పై అవగాహన కూడా లేదు. అనేక వివాదాలు ఈ పదహారు నెలల్లోనే చుట్టుముట్టాయి. చంద్రబాబు నాయుడు అంతా తాను ఒక్కడే అయి వ్యవహరించాల్సి వస్తుంది. జిల్లాలో కూటమి నేతల మధ్య తలెత్తిన విభేదాలను కూడా పరిష్కరించలేని పరిస్థితుల్లో ఉన్నారన్న అభిప్రాయంలో చంద్రబాబు ఉన్నారు.స్థానిక వ్యాపారాలు ప్రస్తుతం కూటమి ప్రభుత్వానికి పాజిటివ్ వేవ్స్ ఉన్నాయని చంద్రబాబు బలంగా నమ్ముతున్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి సహకారం అందుతుండటంతో పాటు పెట్టుబడులు కూడా వస్తుండటంతో పాటు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారు. నిధుల కొరత ఉన్నా ఏ మాత్రం చెప్పింది చెప్పినట్లు లబ్దిదారుల ఖాతాల్లో జమ చేస్తున్నారు. అయినా మంత్రులు దానిని పెద్దగా ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విఫలమయ్యారన్న అభిప్రాయంతో చంద్రబాబు ఉన్నారు. జిల్లాలను పర్యటించడంతో పాటు అక్కడ కూటమి నేతల మధ్య ఉన్న విభేదాలను పరిష్కరించడంలోనూ మంత్రులు వైఫల్యం చెందుతున్నారన్న బలమైన అభిప్రాయం చంద్రబాబులో ఏర్పడింది. అందుకే వచ్చే ఏడాదిలో మంత్రి వర్గ విస్తరణ చేపట్టాలని భావిస్తున్నట్లు తెలిసింది ఇప్పటికే మంత్రి వర్గ సమావేశాల్లో పలుమార్లు చంద్రబాబు నాయుడు మంత్రులను హెచ్చరించారు. అయినా కొందరిలో మార్పు రాకపోవడాన్ని గమనించారు. మంత్రులకు ఫైళ్ల క్లియరెన్స్ లోనూ, పనితీరులోనూ మార్కులు కూడా ఇచ్చారు. కానీ మంత్రుల్లో మార్పు కనిపించకపోవడంతో ఇక సమయం చాలని, ఎన్నికల టీంను సిద్ధం చేసుకోవాలని చంద్రబాబు సిద్ధమయినట్లు సమాచారం. ప్రస్తుతం మంత్రివర్గంలో ఒక పోస్టు ఖాళీగా ఉంది. జనసేనకు చెందిన ముగ్గురు మంత్రులున్నారు. బీజేపీకి చెందని ఒక మంత్రి ఉన్నారు. వాటితో సంబంధం లేకుండా మంత్రివర్గంలో పెద్దయెత్తున ప్రక్షాళన చేయాలని నిర్ణయించినట్లు తెలిసింది.



ఈ సారి మాత్రం ఎన్నికల టీం కావడంతో సీనియర్లకు అవకాశం కల్పించే అవకాశాలే ఎక్కువ కనిపిస్తున్నాయి. దీంతో ప్రస్తుతం ఉన్న మంత్రుల్లో కొంత ఆందోళన బయలుదేరింది. ఎవరు ఉంటారో.. ఎవరికి ఉస్టింగ్ అనేది అన్న చర్చ జరుగుతుంది. ఇన్ –అవుట్ లపై కూడా పార్టీలో పెద్దయెత్తున ప్రచారం అయితే ఉంది.
ప్రస్తుతం క్యాబినెట్లో మంది మంత్రులు ఉన్నారు. అందులో జనసేనకు చెందిన ముగ్గురు, బిజెపి నుంచి ఒకరు, టిడిపి నుంచి 19 మంది ఉన్నారు. ఒక మంత్రి పదవి ఖాళీగా ఉంది. రాజ్యసభ పదవుల సర్దుబాటులో భాగంగా మెగా బ్రదర్ నాగబాబు కు అవకాశం చిక్కలేదు. దీంతో ఆయనను మంత్రివర్గంలోకి తీసుకుంటామని చంద్రబాబు ప్రకటించారు. అందుకు తగ్గట్టుగానే ఆయనను ఎమ్మెల్సీ చేశారు. త్వరలో మంత్రి పదవిలోకి తీసుకుంటారని ప్రచారం నడిచింది. కానీ మంత్రివర్గ విస్తరణ వరకు ఆయన వేచి ఉండక తప్పదు. ఎందుకంటే నాగబాబుకు ఇవ్వాలనుకుంటే ఒక మంత్రి పదవి ఖాళీ ఉంది. కానీ అలా చేయలేదు.ప్రస్తుతం కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో సంతృప్తి కనిపిస్తోంది. పాజిటివ్ వేవ్స్ సైతం ఉన్నాయని సర్వేల్లో తేలుతోంది. కేంద్ర ప్రభుత్వం నుంచి సహకారం అందుతుండడంతో పెద్ద ఎత్తున రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయి. మరోవైపు సంక్షేమ పథకాలు కూడా అమలవుతున్నాయి. వైసిపి హయాంలో కేవలం సంక్షేమ పథకాలను మాత్రమే అమలు చేసేవారు. ఇప్పుడు సంక్షేమంతో పాటు అభివృద్ధిపై కూడా దృష్టి పెట్టింది కూటమి. అయితే ఇది ప్రభుత్వం పై సానుకూలంగా మారుతోంది. కానీ దీనిపై మంత్రులు ప్రచారం చేసుకోలేకపోతున్నారన్న విమర్శ ఉంది. పనితీరులో వెనుకబడి పోతున్నారన్న ప్రచారం ఉంది. అందుకే మంత్రివర్గ విస్తరణ ఉంటుందన్న టాక్ నడుస్తోంది. చంద్రబాబుఅనవసరంగా తేనె తుట్టను కదులుస్తారా? అన్న అనుమానాలు కూడా ఉన్నాయి. మంత్రి పదవుల కోసం కూటమిలోనే చాలామంది నేతలు ఎదురుచూస్తున్నారు. అందులో సీనియర్లు సైతం ఉన్నారు. శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు అటువంటి వారి జాబితా పదుల సంఖ్యలో ఉంది. ఇప్పుడు అనవసరంగా కెలికి మంత్రి పదవులు భర్తీ చేస్తారా అన్న అనుమానాలు కూడా ఉన్నాయి. అయితే కచ్చితంగా ప్రజలనుంచి సంతృప్తి స్థాయి ఉండడంతో.. పూర్తిగా ఎన్నికలను ఉద్దేశించి.. కొత్త టీం రంగంలోకి వస్తుందని ప్రచారం జరుగుతోంది. సీనియర్లతో పాటు జూనియర్లకు సైతం మంత్రివర్గంలో స్థానం ఉంటుందని కొత్త టాక్ అయితే తెరపైకి వచ్చింది. అందులో ఎంత వాస్తవం ఉందో తెలియాలి.

# పడక గదిలో సీసీ కెమెరాలు...

**తిరుపతి, అక్టోబరు 23, పెన్ పవర్:**
ఒక మనిషిని గెలవాలంటే నేరుగా తలపడాలి. యుద్ధక్షేత్రంలో ప్రత్యర్థిని ఓడించాలంటే ముందుగా మన సత్తా ఏమిటో చూపించాలి. అలాకాకుండా వెన్నుపోటు పొడిచి.. దొడ్డి దారి ప్రణాళికలు రూపొందిస్తే దానిని యుద్ధ రీతి అనరు. ఇటువంటి విధానాన్ని అమలు చేసిన ఓ రాజకీయ నాయకుడు ఇప్పుడు తీవ్రమైన ఒత్తిడి ఎదుర్కొంటున్నాడు. విపరీతమైన విమర్శలను చవిచూస్తున్నాడు. తట్టుకోలేక రాష్ట్రానికి దూరంగా ఉంటున్నాడు.ఆ రాజకీయ నాయకుడికి బలమైన నేపథ్యం ఉంది. ఆయన తండ్రి మంత్రిగా కూడా పనిచేశారు. ప్రస్తుతం ఆ నాయకుడు ఎమ్మెల్యేగా పనిచేస్తున్నారు.. ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీ అధికారంలో ఉంది. ఆ నియోజకవర్గ ప్రజలు దీవించారు కాబట్టి ఆయన ఎమ్మెల్యే అయ్యారు. మరోసారి ఆయన గెలవాలంటే గొప్ప పనులు చేయాలి. ప్రజల మనసులో స్థిరమైన స్థానాన్ని సంపాదించుకోవాలి. అవసరమైతే తనకు శత్రుత్వం అనేది లేకుండా.. ప్రత్యర్థి అనే వ్యక్తి ఉండకుండా చూసుకోవాలి. ఇవన్నీ జరగాలంటే ముందుగా ఆ రాజకీయ నాయకుడిలో మంచితనం ఉండాలి. కానీ ఎమ్మెల్యే గా గెలిచిన ఆ నాయకుడిలో మంచితనం అనేది లేకుండా పోయింది. ముంచేతనం అనేది పెరిగిపోయింది. అన్నిటికంటే ముఖ్యంగా తనకు ప్రత్యర్థిగా ఉన్న ఒక మహిళపై పైశాచికత్వాన్ని ప్రదర్శించిన తీరు ఇప్పుడు ఆ రాష్ట్ర రాజకీయాల్లోనే సంచలనంగా మారింది.ఆమె ఉన్నత విద్యావంతురాలు. తన నియోజకవర్గానికి సేవ చేయడానికి రాజకీయాలలోకి వచ్చారు. అంతేకాదు సేవా కార్యక్రమాలు కూడా విస్తృతంగా చేశారు. డబ్బు కూడా భారీగా ఖర్చు పెట్టారు. ఆమె భర్త కూడా ఇందుకు సహకరించారు. అయితే ఆమెకే టికెట్ అనుకుంటున్న క్రమంలో.. ఊహించిన విధంగా పొత్తు ఏర్పడింది.. దీంతో ఆమె ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీ పొత్తు ధర్మంలో భాగంగా భాగస్వామ్య పార్టీకి సపోర్టు ఇవ్వాల్సి వచ్చింది. దీంతో ఆమెకు ఎమ్మెల్యే యోగ్యం దక్కలేదు. సరే తమతో పొత్తు కుదుర్చుకున్న పార్టీ తరఫున పోటీ చేసిన అభ్యర్థి ఎమ్మెల్యేగా గెలిచారని.. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చామని ఆమె గొప్పగా చెప్పుకుంది. అంతేకాదు అధికారంలోకి తమ పార్టీ భాగస్వామిగా ఉన్న సమూహం రావడంతో ఆనందపడింది. కానీ ఇక్కడే ఆమె ఆనందం ఆవిరైంది. దానికి ప్రధాన కారణం ఆ నియోజకవర్గంలోని ఎమ్మెల్యే నే.ఎమ్మెల్యే గెలిచిన తర్వాత ఆ నాయకుడి ప్రవర్తన పూర్తిగా మారిపోయింది. వచ్చే ఎన్నికల నాటికి తనకు రాజకీయ శత్రుత్వం ఉండకూడదని ఆయన భావించాడు. అందువల్లే తమ సమూహంలో ఉన్న పార్టీకి సంబంధించిన నాయకురాలికి అసలు రాజకీయ జీవితంలో లేకుండా చేయాలని అనుకున్నాడు. ఆమె దగ్గర పని చేస్తున్న ఒక వ్యక్తిని దగ్గరికి తీసుకున్నాడు. డబ్బు ఆశ చూపించాడు. అయితే ఆ నాయకురాలికి మరొక వ్యక్తితో సంబంధం ఉండేది. ఇదే అదునుగా భావించిన ఆ ఎమ్మెల్యే
ఆ నాయకురాలి వద్ద పనిచేస్తున్న వ్యక్తితో చేయకూడని కార్యక్రమాలు చేయించాడు. ఆ నాయకురాలు పడకగదిలో సీసీ కెమెరాలు పెట్టించాడు.. దీంతో ఆ నాయకురాలు తన ప్రియుడితో సాగించే సరసాలు అందులో రికార్డ్ అయ్యాయి. ఈ వీడియోలు మొత్తం కూడా ఆ వ్యక్తి సదరు ఎమ్మెల్యేకు పంపించాడు. ఆ వీడియోలను అడ్డం పెట్టుకొని సదరు నాయకురాలిని బెదిరించేందుకు
ఆ ఎమ్మెల్యే ప్రయత్నాలు మొదలు పెట్టాడు. కానీ ఇంతలోనే ఆ నాయకురాలు తన వద్ద పనిచేసే వ్యక్తి వీడియోలు పంపిస్తుండగా చూసింది.. ఆ తర్వాత ఈ విషయాన్ని తన భర్తకు వేరే విధంగా చెప్పింది. దీంతో ఆమె భర్త.. తన అనుచరులతో కలిసి ఓ ప్రణాళిక రూపొందించాడు. అంతేకాదు తమ వద్ద పనిచేస్తున్న ఆ వ్యక్తిని అంతం చేశాడు. ఈ వ్యవహారంలో అతడు ప్రస్తుతం జైల్లో ఉంటున్నాడు. ఆవుల మంద పోట్లాడుకుంటే దూడల కాళ్ళు విరిగినట్టు.. ఎమ్మెల్యే, ఓ నాయకురాలు మధ్య ఏర్పడిన వివాదం చివరికి ఒక మనిషి ప్రాణం పోవడానికి కారణమైంది. అతని కుటుంబాన్ని దిక్కులేని వాళ్ళను చేసింది. అందుకే సాధ్యమైనంతవరకు పెద్దల వ్యవహారాలలో వేలు పెట్టకపోవడమే మంచిది.

### కిషాన్ దారెటు: ఇషాన్ కోసం ముంబై ఎదురుచూపులు..

## ట్రేడింగ్‌లో ఆసక్తి చూపిస్తున్న మరో రెండు జట్లు



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026 సీజన్ ప్లేయర్ల వేలానికి ఇంకా చాలా సమయం ఉన్నా తమకు నచ్చిన ఆటగాళ్లను జట్టులోకి తీసుకునేందుకు ఫ్రాంచైజీలు తెరవెనుక ప్రయత్నాలు చేస్తున్నాయి. ప్లేయర్ల ట్రేడింగ్ విండో ఓపెన్ అవడంతో ఫ్రాంఛైజీలు ఆటగాళ్ల బదిలీ కోసం చర్చలు మొదలుపెట్టాయి. ఈ ట్రేడ్ మార్కెట్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ డ్యాషింగ్ వికెట్ కీపర్ - బ్యాటర్ ఇషాన్ కిషన్ అత్యంత డిమాండ్‌లో ఉన్న ఆటగాడిగా నిలిచాడు. ఇషాన్ కిషన్‌ను తిరిగి తమ జట్టులోకి తీసుకురావడానికి ఐదుసార్లు చాంపియన్ అయిన ముంబై ఇండియన్స్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు సమాచారం.

ముంబైతో పాటు పాటు కేకేఆర్, రాజస్తాన్ రాయల్స్ కూడా సన్ రైజర్స్‌ను సంప్రదించినట్టు తెలుస్తోంది. అయితే, ప్రస్తుతానికి ట్రేడ్ విషయంలో సన్‌రైజర్ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఈ మూడు జట్లూ తమ టాపార్డర్‌లో వికెట్ కీపర్-బ్యాటర్ కోసం చూస్తున్నాయి. ముంబై టీమ్‌కు నాణ్యమైన ఇండియా వికెట్ కీపర్-%-%బ్యాటర్ చాలా అవసరం. ఇషాన్ రాకతో ముంబై తుది జట్టులో మరో ఫారిన్ ప్లేయర్‌ను తీసుకునే అవకాశం దక్కుతుంది. అంతేకాక హార్దిక్ పాండ్యా తర్వాత జట్టు పగ్గాలు చేపట్టడానికి టాపార్డర్‌లో సుదీర్ఘకాలం ఉండే ఓ యంగ్ ఇండియన్‌గా ఇషాన్ సరిగ్గా సరిపోతాడని ముంబై భావిస్తోంది. కేకేఆర్ జట్టుకు ఫారిన్ కీపర్లు ఆశించిన ఫలితాలు ఇవ్వకపోవడం, రాయల్స్ టీమ్‌లో సంజు శాంసన్ భవిష్యత్తుపై ఉన్న సందిగ్ధత వంటి కారణాల వల్ల కిషన్ ఆ ఫ్రాంచైజీలకూ కీలక టార్గెట్‌గా మారాడు. ఈ ట్రేడ్ రేసులో ముంబై ముందంజలో ఉన్నప్పటికీ, మిగతా ఫ్రాంఛైజీల నుంచి కూడా గట్టి పోటీ ఎదురవుతోంది. అయితే, గత సీజన్ వేలంలో రూ.11.25 కోట్లకు కొనుగోలు చేసిన ఇషాన్ కిషన్‌ను వదులుకోవడానికి సన్‌రైజర్స్ సుముఖంగా లేదని ప్రాథమిక చర్చల ద్వారా తెలుస్తోంది. అయినప్పటికీ, ట్రేడ్ డీల్ అనేది పూర్తిగా ముంబై, హైదరాబాద్ మధ్య జరిగే చర్చలు, ఆటగాడి తుది నిర్ణయంపై ఆధారపడి ఉండనుంది. ఇక, ఐపీఎల్ మినీ-వేలానికి ముందు అన్ని ఫ్రాంచైజీలు తమ రిటెన్షన్ జాబితాలను నవంబర్ 15లోగా సమర్పించాల్సి ఉంటుంది. ఈ గడువులోగా ఇషాన్ కిషన్ ట్రేడ్ డీల్ కొలిక్కి వచ్చే అవకాశం ఉంది.

# సరిపోని పోరాటం: అడిలైడ్ వన్డేలోనూ ఓడిన టీమిండియా.. సిరీస్ ఆస్ట్రేలియా కైవసం





**హైదరాబాద్ పెన్ పవర్:** ఆస్ట్రేలియాతో ముగిసిన రెండో వన్డేలో టీమిండియా ఓడిపోయింది. ఒక మాదిరి ఛేజింగ్ లో ఆసీస్ థ్రిల్లింగ్ విక్టరీ కొట్టింది. గురువారం (అక్టోబర్ 23) అడిలైడ్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్ లో ఆస్ట్రేలియా 2 వికెట్ల తేడాతో భారత జట్టుపై విజయం సాధించింది. షార్ట్ (74) తో పాటు కొనొల్లి (61), మిచెల్ ఒవేన్ (36) బ్యాట్ ఝుళిపించడంతో ఆసీస్ ఉత్కంఠ విజయాన్ని అందుకుంది. ఈ విజయంతో ఆస్ట్రేలియా మూడు మ్యాచ్ ల వన్డే సిరీస్ ను ఒక మ్యాచ్ మిగిలి ఉండగానే 2-0 తేడాతో కైవసం చేసుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన ఇండియా నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 264 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో ఆస్ట్రేలియా 46.2 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 265 పరుగులు చేసి గెలిచింది.

265 పరుగుల టార్గెట్ తో బరిలోకి దిగిన ఆస్ట్రేలియాకు ఆరంభంలో పరుగులు చేయడానికి ఇబ్బంది పడింది. టీమిండియా బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో స్కోర్ నత్తనడకన సాగింది. క్రీజ్ లో ఉన్నంత వరకు ఇబ్బందిపడిన కెప్టెన్ మార్ష్ (11)ను అర్షదీప్ సింగ్ ఔట్ చేశాడు. కాసేపటికే ట్రావిస్ హెడ్ (28)ను హర్షిత్ రానా పెవిలియన్ కు పంపాడు. దీంతో 54 పరుగులకే ఆస్ట్రేలియా తమ ఓపెనర్లను కోల్పోయింది. ఈ దశలో ఆసీస్ ను రెన్ షా, షార్ట్ ఆదుకున్నారు. జాగ్రత్తగా ఆడుతూ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. మూడో వికెట్ కు 55 పరుగులు జోడించి పరిస్థితిని కాస్త చక్కదిద్దారు. ప్రమాదకరంగా మారుతున్న ఈ జోడీని అక్షర్ పటేల్ విడగొట్టాడు. ఒక అద్భుతమైన బంతికి రెన్ షా (30) ను బౌల్డ్ చేశాడు. వికెట్ కీపర్ క్యారీని సుందర్ బౌల్డ్ చేయడంతో ఆస్ట్రేలియా 134 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడినట్టు అనిపించింది. ఈ సమయంలో షార్ట్ కు జత కలిసిన కొనొల్లి జాగ్రత్తగా ఆడుతూ ఇన్నింగ్ ను ముందుకు తీసుకెళ్లారు. ఆరంభంలో ఇబ్బందిపడిన ఈ జోడీ ఆ తర్వాత స్వేచ్ఛగా బ్యాట్ ఝులిపించారు. ఐదో వికెట్ కు 55 పరుగులు జోడించి ఇండియాను కంగారు పెట్టారు. కరెక్ట్ టైమ్ లో హర్షిత్ రానా టీమిండియాకు వికెట్ అందించాడు. ఒక షార్ట్ బాల్ తో హాఫ్ సెంచరీ చేసి ఊపు మీదున్న షార్ట్ (74) ను ఔట్ చేశాడు. మ్యాచ్ ఆసక్తికరంగా మారిందన్న సమయంలో కొనొల్లి, ఓవెన్ భారీ షాట్లతో చెలరేగి ఆసీస్ కు విజయాన్ని అందించారు. ఇండియా బౌలర్లలో హర్షిత్ రానా, రెండు వికెట్లు పడగొట్టాడు. సుందర్, అక్షర్ పటేల్, అర్షదీప్ సింగ్ తలో వికెట్ తీసుకున్నారు. సుందర్, సిరాజ్ లకు తలో వికెట్ దక్కింది. ఇరు జట్ల మధ్య మూడో వన్డే శనివారం (అక్టోబర్ 25) సిడ్నీ వేదికగా జరుగుతుంది.

**రోహిత్, అయ్యర్ హాఫ్ సెంచరీలు:**

టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన ఇండియాకు మంచి ఆరంభం లభించలేదు. ఆరంభంలో ఆసీస్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో పరుగులు రాలేదు. ఇన్నింగ్స్ ఏడో ఓవర్లో బార్ట్ లెట్ టీమిండియాకు డబుల్ స్ట్రోక్ ఇచ్చాడు. ఇన్నింగ్స్ ఏడో ఓవర్ తొలి బంతికి 9 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద గిల్ లాంగాఫ్ లో బౌండరీ కొట్టడానికి ప్రయత్నించి మార్ష్ కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. అదే ఓవర్ ఏడో ఓవర్ ఐదో బంతికి బార్ట్ లెట్ వేసిన అద్భుతమైన ఇన్ స్వింగ్ ధాటికి ఎల్బీడబ్ల్యూ రూపంలో విరాట్ కోహ్లీ వెనుదిరిగాడు. దీంతో ఇండియా తొలి 10 ఓవర్లు ముగిసేసరికి 2 వికెట్ల నష్టానికి 29 పరుగులు మాత్రమే చేయగలిగింది.

వరుసగా రెండు వికెట్లు పడడంతో ఇండియా ఒత్తిడిలో పడింది. ఈ దశలో ఆసీస్ బౌలర్లు టీమిండియాపై మరింత ఒత్తిడి తీసుకొచ్చే ప్రయత్నం చేశారు. దీంతో రోహిత్, అయ్యర్ పరుగులు చేయడానికి తీవ్రంగా ఇబ్బందిపడ్డారు. తొలి ఓవర్లలో ఇండియా కేవలం 29 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఆ తర్వాత ఒక్కసారిగా మన బ్యాటర్లు బ్యాట్ కు పని చెప్పారు. వరుస బౌండరీలతో హోరెత్తించారు.

మిచ్లే ఓవెన్ బౌలింగ్ లో రోహిత్ శర్మ మూడు బంతుల వ్యవధిలో రెండు సిక్సర్లు బాది ఆధిపత్యం చూపించాడు. ఈ క్రమంలో ఇద్దరూ తమ హాఫ్ సెంచరీలు పూర్తి చేసుకున్నారు.

భారీ స్కోర్ ఖాయమనుకుంటే ఆస్ట్రేలియా మరోసారి పుంజుకుంది. స్వల్ప వ్యవధిలో రోహిత్ శర్మ (73), శ్రేయాస్ అయ్యర్ (61), కేఎల్ రాహుల్ (11) వికెట్లు పడగొట్టి మరోసారి ఇండియాను కష్టాల్లో పడేసింది. స్టార్క్ రోహిత్ ను ఔట్ చేస్తే.. ఆ తర్వాత జంపా తన స్పిన్ మ్యాజిక్ తో అయ్యర్, రాహుల్ ను బౌల్డ్ చేశాడు. ఈ దశలో అక్షర్ పటేల్, వాషింగ్ టన్ ఆరో వికెట్ కు 39 పరుగులు జోడించి పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేశారు. క్రీజ్ లో ఉన్నంతవరకు అద్భుతంగా ఆడిన అక్షర్ స్టార్క్ పట్టిన ఒక స్టన్నింగ్ క్యాచ్ కు పెవిలియన్ కు చేరాడు. చివర్లో హర్షిత్ రానా, అర్షదీప్ సింగ్ వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడుతూ జట్టు స్కోర్ ను 250 పరుగులు దాటించారు. ఆస్ట్రేలియా బౌలర్లలో జంపా నాలుగు వికెట్లు పడగొట్టాడు. బార్ట్ లెట్ మూడు.. స్టార్క్ రెండు వికెట్లు పడగొట్టారు.

# 2026 మిడ్ లో తారక్-త్రివిక్రమ్ !





అన్ని అనుకున్నట్లు జరిగితే యంగ్ టైగర్ ఎన్టీఆర్ కథానాయకుడిగా త్రివిక్రమ్ ప్రాజెక్ట్ పట్టాలెక్కాలి. కానీ ఇండస్ట్రీలో లెక్కలు మారుతాయి గా. అదే లెక్క ఈ కాంబినేషన్ లోనూ మారింది. అనూహ్యంగా తారక్ తో ప్రశాంత్ నీల్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ పట్టాలెక్కించడంతో? సీన్ మొత్తం మారింది. త్రివిక్రమ్ తెరకెక్కించాల్సిన మైథలాజికల్ చిత్రం వాయిదా పడింది. దీంతో గురూజీ ఈ గ్యాప్ లో విక్టరీ వెంకటేష్ తో సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా ఇప్పటికే ప్రారంభమైన సంగతి తెలిసిందే. రెగ్యులర్ షూటింగ్ కూడా మొదలైంది.

-డ్రాగన్ -

**ఓ కొలిక్కి వచ్చిన తర్వాత:**

ఈ సినిమా అన్ని పనులు పూర్తి చేసుకుని వచ్చే ఏడాది మిడ్ కల్లా రిలీజ్ కానుందని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో తారక్-గురూజీ ప్రాజెక్ట్ ఎప్పుడు మొదలవుతుంది? అన్నది లీక్ అయింది. వెంకీ ప్రాజెక్ట్ పూర్తయిన వెంటనే గురూజీ తో తారక్ సినిమా కూడా మొదలవుతుందన్నది తాజా సమాచారం. %-%డ్రాగన్ - అప్పటికీ షూటింగ్ సహా పోస్ట్ ప్రొడక్షన్ కూడా ముగింపు దశకే చేరుకుంటుంది. రిలీజ్ అయినా అవ్వకపోయినా? ఆ సినిమా రిలీజ్ తో సంబంధం లేకుండా గురూజీ సినిమాకు తారక్ డేట్లు కేటాయించాలని డిసైడ్ అయ్యాడని ఆయన సన్నిహిత వర్గాల నుంచి తెలిసింది.

**ఇప్పటికే మొదలైన ప్రిపరేషన్:**

మైథలాజికల్ కాన్సెప్ట్ కావడంతో? ఈ సినిమా కు కూడా తారక్ ఎక్కువగా డేట్లు కేటాయించాల్సి వస్తోందిట. ఈ సిని మా షూటింగ్ ఓ కొలిక్కి వచ్చే వరకూ మరో సినిమా మొదలు పెట్ట కూడాదని తారక్ కూడా స్ట్రాంగ్ గా ఉన్నాడుట. గురూజీ సినిమాకు సంబంధించి తారక్ ఇప్పటికే సన్నద్ధం అవ్వడం మొదలు పెట్టాడు. %-%డ్రాగన్%-% షూటింగ్ తో సంబంధం లేకుండా పాత్ర పరంగా సిద్దమవ్వడం కోసం గురూజీ ఇచ్చిన పుస్తకాలు చదువుతోన్న సంగతి తెలిసిందే. పాత్రలో ఆత్మను పట్టుకునే ప్రక్రియలో భాగంగా తారక్ ముందొస్తు ప్రిపరేషన్ కనిపిస్తోంది.

**గురూజీ నుంచి మినహాయింపు ఉంటుందా:**

పాత్ర లుక్ పరంగా ఎలాంటి ట్రాన్సపర్మేషన్ అవసరం అవుతుంది? అన్నది జనవరి ముగింపు కల్లా గురూజీ సూచిస్తాడని వినిపిస్తోంది. మరి త్రివిక్రమ్ సిద్దం చేస్తున్న ప్రణాళిక పక్కాగా అమలవుతుందా? మధ్యలో ఏవైనా డిస్టబెన్సెస్ ఎదురవుతాయా? అన్నది అప్పటి సందర్భాన్ని బట్టి కనిపిస్తుంది. %-%డ్రాగన్%-% కోసం తారక్ లుక్ ఇప్పటికే మారిన సంగతి తెలిసిందే. బాగా సన్నమయ్యాడు. భారీ యాక్షన్ చిత్రం కావడంతో? అదనంగా శ్రమించాల్సి వస్తోంది. మరి ఇలాంటి కసరత్తుల నుంచి గురూజీ మినహాయింపు ఇస్తాడా? ఆయనా సానబెడతాడా? అన్నది చూడాలి.



Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at H.NO: 38-4-216, MAHARANI STREET, MARRIPALEM, Visakhapatnam,Andhrapradesh-530018, Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, editorpenpower@gmail.com